# బాప్‌దాదా ఆశ - ఇప్పుడు బ్రహ్మాబాబా సమానంగా సంపన్నంగా మరియు సంపూర్ణంగా అయ్యే అడుగుని ఉత్సాహ ఉల్లాసాలతో తీవ్రం చేయండి, దీని కోసం విశేషమైన ప్లాన్ తయారుచేయండి ......18-01-13

ఈరోజు బాప్‌దాదా తన మధురమైన, ప్రియాతి ప్రియమైన పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. అందరి హృదయాల నుండి ఓహో బాబా! ఓహో!! అని వెలువడుతుంది. అలాగే బాబా నోటి నుండి కూడా ఓహో పిల్లలూ! ఓహో!! అనే మాటలే వస్తున్నాయి. ఈరోజు నలువైపుల ఉన్న పిల్లలను కూడా బాప్‌దాదా చూస్తున్నారు. అందరి మనస్సులలో బ్రహ్మాబాబా పట్ల స్నేహము యొక్క మెరుపు కనిపిస్తుంది. అందరి హృదయాలలో ప్రేమ అలలు కనిపిస్తున్నాయి. బాబా హృదయంలో కూడా పిల్లలందరి పట్ల ప్రేమ అలలు వస్తున్నాయి. ఈ ప్రేమ అలౌకిక ప్రేమ, బాప్‌దాదా చూశారు - ఎక్కువమంది పిల్లలు ప్రేమ యొక్క శక్తితోనే నడుస్తున్నారు. బాబాకి కూడా పిల్లలందరి పట్ల ప్రేమ కలుగుతుంది మరియు హృదయపూర్వకంగా పిల్లలందరి కోసం మధురమైన పిల్లలూ! ప్రియమైన పిల్లలూ! అనే మాట వస్తుంది. పిల్లలందరినీ బాబా మూడు సింహాసనాలకు అధికారులుగా చేశారు. తెలుసు కదా! కల్పం మొత్తంలో ఏ ఆత్మ కూడా మూడు సింహాసనాలకు యజమానిగా అవ్వలేదు కానీ శ్రేష్ఠాత్మలైన మీరు మూడు సింహాసనాలకు యజమానులై ఎంతటి ఆత్మిక ప్రేమలో, నషాలో ఉంటున్నారు! ప్రతీ ఒక్కరు స్వయాన్ని ప్రశ్నించుకోండి - ఇంత సంతోషం, ఇంత ఆత్మిక నషా సదా స్మృతిలో ఉంటుందా? సదా అనే మాట సదా గుర్తుంటుందా? బాప్‌దాదాకి అప్పుడప్పుడు అనే మాట ఇష్టం ఉండదు.

మరి ఈరోజు అందరూ సన్ముఖంలో ఉన్నవారైనా, తమ తమ స్థానాలలో కూర్చున్న వారైనా కానీ అందరినీ బాబా అయితే చూస్తూనే ఉన్నారు. దూరంగా ఉన్నా కానీ బాబా ఎదురుగా ఉన్నట్లే. పిల్లలందరూ ఈరోజు విశేషంగా బ్రహ్మాబాబా స్నేహంలో లీనమై ఉండడాన్ని బాబా చూశారు. కష్టాన్ని కూడా సహజంగా చేసేది స్నేహము. కనుక బాప్‌దాదా పిల్లలందరితో ఎంతో స్నేహము చేస్తారు. పురుషార్థీలే అయినా కానీ బాబా పిల్లలే కదా! మరి పిల్లల నోటి నుండి సదా అనే మాట రావాలని ఈరోజు బాప్‌దాదా ఆశిస్తున్నారు. వీలవుతుందా? ఇప్పటి నుండి సదా అనే మాట సహజం అని భావించేవారు, లక్ష్యం పెట్టుకుంటే లక్షణాలు వచ్చేస్తాయి ఎందుకంటే బాప్‌దాదా సహయోగిగా ఉంటారు. అలా భావించేవారు చేతులెత్తండి. ఓహో! ఓహో!! ఓహో పిల్లలూ! ఓహో!! చప్పట్లు కొట్టండి.

బాప్‌దాదా కేవలం ఎదురుగా ఉన్నవారికే కాదు, నలువైపుల ఉన్న పిల్లలను చూసి ప్రేమతో ఓహో పిల్లలూ! ఓహో!! అని అంటున్నారు. ఎలాఅయితే ఎక్కువమంది పిల్లలు బాప్‌దాదాపై హృదయపూర్వక ప్రేమలో నెంబర్‌వన్‌గా ఉన్నారో అలాగే సదా విజయీ, దీనిలో కూడా అప్పుడప్పుడు అనే మాట తొలగిపోవాలి. ఇది వీలవుతుందా? వీలవుతుందా? దీనిలో చేతులెత్తండి. చేతులు పొడవుగా ఎత్తండి, ఊపండి. చేతులైతే చాలా బాగా ఊపుతున్నారు. బాప్‌దాదా పిల్లల ధైర్యాన్ని చూసి సంతోషిస్తున్నారు. పిల్లలు ఒకొక్కరిపై బాబాకి, ఇద్దరు బాబాలకు అనగా బాప్‌దాదా ఇరువురికీ హృదయపూర్వక ప్రేమ సదా ఉంది మరియు సదా ఉంటుంది. ఒకవేళ నడుస్తూ, నడుస్తూ కొంచెం మాయ యుద్ధం చేసినా కానీ ప్రేమ Created by Universal Document Converter మాత్రం సమాప్తి అవ్వదు. ఇలా అనుభవు

సహయోగము, ప్రేమని ఇచ్చి ఎగిరేటట్లు చేయమని తోటి పిల్లలకు బాప్‌దాదా చెప్తారు. ఇప్పుడు బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారంటే, సమయం గురించి అయితే అందరికీ తెలిసిందే, సమయం ఎక్కడికి వెళ్తుంది అనేది అందరికీ తెలుసు. కనుక సమయాన్ని చూస్తూ బాప్‌దాదా చెప్పిన అకస్మాత్తు విషయాన్ని గుర్తు చేసుకోండి. పిల్లలు ఒక్కరు కూడా వెనుక ఉండిపోకూడదు అనేది బాప్‌దాదా మనసులోని ఆశ. కలిసి ఉండాలి, కలిసి వెళ్ళాలి. స్థూలంగా కలిసి ఉండటం కాదు, మనస్సుతో సదా శ్రీమతంపై నడవడమే సదా తోడుగా ఉండటం. ఇప్పుడు సమయప్రమాణముగా, ప్రేమ ఉన్నప్పుడు కలిసి ఉండాలి అని అనుకుంటారు కదా, కలిసి ఉండటం స్థూలంగా అయితే వీలు కాదు కానీ బాబా ఏదైతే కోరుకుంటున్నారో, పరివారం ఏదైతే కోరుకుంటుందో దానిలో సమానంగా మరియు తోడుగా నడుచుకోండి, ఇదే కలిసి ఉండటం.

ఎలా అయితే బాప్‌దాదా దగ్గరకి నలువైపుల నుండి పిల్లలందరి ప్రేమ అలలు చేరుకున్నాయో అలాగే బాప్‌దాదా యొక్క ఆశ ఏమిటంటే ప్రతిరోజూ అమృతవేళ నుండి రాత్రి వరకు మనసా, వాచా, కర్మణా ద్వారా ఏ కార్యాలైతే చేస్తారో వాటిలో బాబా చెప్పింది నేను చేసింది సమానంగా ఉందా అని పరిశీలించుకోండి. ఇది వీలవుతుందా? సహజమేనా? రోజూ మురళి బాబా చెప్పింది. మరి ప్రతీ ఒక్కరు బాబా చెప్పింది నేను చేసింది ఒకటిగా ఉందా? అని పరిశీలించుకోండి. ఇది కష్టమైతే కాదు. ఎందుకంటే ప్రతీ ఒక్కరు రాత్రి పడుకునే ముందు తమ రోజువారీ ఫలితాన్ని పరిశీలించుకుంటూనే ఉండి ఉండవచ్చు కదా! పిల్లలైన మీరు సంపన్నంగా అయ్యి సమయాన్ని సమీపంగా తీసుకురావాలని ఇప్పుడు బాబా కోరుకుంటున్నారు. రండి పిల్లలూ! కలిసి రాజ్యంలోకి వెళ్దాము అని బ్రహ్మాబాబా కూడా ఆహ్వానిస్తున్నారు. ముక్తి ద్వారాలను తెరిపించి ఆత్మలను కూడా ముక్తి పాత్రను అభినయించనివ్వండి. కొందరికి రాజ్యం, కొందరికి ముక్తి.

ఈరోజు అమృతవేళ నుండి స్నేహ మాలలు అన్ని వైపుల నుండి చాలా చేరుకున్నాయి. బాప్‌దాదా అందరికీ, పంపినవారికి అభినందనలు తెలుపుతున్నారు. ఇప్పుడు ఏమి చేయాలి? సంపన్నంగా మరియు సంపూర్ణంగా పిల్లల కోరిక. ఈ అడుగుని ఇప్పుడు మరింత తీవ్రం చేయండి. మీకు కూడా ఇష్టమే కదా! సోదరీ సోదరుల దు:ఖం అశాంతులను వింటే మంచిగా అనిపించటం లేదు కదా! ఇప్పుడు పరస్పరం కలుసుకుని ఇతర విషయాలకు సమయం ఇవ్వకుండా ఈ ప్లాన్ తయారుచేయండి. నలువైపుల సంపన్నంగా మరియు సంపూర్ణంగా అవ్వాలనే ఉత్సాహ ఉల్లాసాలు ఉండాలి. నా పిల్లలు ప్రతీ ఒక్కరు నా సమానంగా సంపన్నంగా అవ్వాలని బ్రహ్మాబాబా కోరుకుంటున్నారు. బ్రహ్మాబాబా యొక్క ఈ ఆశను పూర్తి చేస్తారు కదా! ఈరోజు బ్రహ్మాబాబా నలువైపుల ఉన్న పిల్లలపై స్నేహం మరియు శక్తుల అలలను లేదా శుభ సంకల్పాల అలలను వ్యాపింపచేసారు. బాబా కూడా పిల్లలకు బ్రహ్మాబాబాపై ఉన్న ప్రేమను చూసి ఈరోజు పూలను జల్లే రోజు కదా, కనుక బాబా కూడా శుభ ఆశల పూలను, చెప్పటం మరియు చేయటం అనే ఆశల పుష్పాలనే కాక, తీవ్ర పురుషార్థం అనే పుష్పాలను నలువైపుల ఉన్న పిల్లలపై జల్లుతున్నారు. మంచిది.

బాప్‌దాదా పిల్లలు ప్రతీ ఒక్కరికీ క్రొత్తగా వచ్చిన వారైనా కానీ, మొదటిసారి వచ్చినవారు లేవండి. ఎక్కువమంది, సగం మంది కొత్తవారే వచ్చారు. వచ్చినవారికి బాప్‌దాదా యొక్క చాలా చాలా ప్రియస్మృతులను స్వీకరించండి. బాప్‌దాదా సంతోషిస్తున్నారు కానీ అద్భుతం చేసి

Created by Universal Document Converter

చూపించండి. మంచిది. చూస్తున్నాము, పిల్లలందరు ఎదురుగా కనిపిస్తున్నారు. అక్కడున్నా, చివరిలో ఉన్నా కానీ దీనిలో ఎదురుగా ఉన్నట్లుగానే కనిపిస్తున్నారు. పిల్లలు ఒకొక్కరు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులను స్వీకరించండి. ఇప్పుడు పరివర్తన త్వరత్వరగా చేయవలసి ఉంటుంది. వచ్చేశారు, దీనికి అభినందనలు. ఇప్పుడు పురుషార్థం చేసే ముందు నెంబరు తీయండి, అభినందనలు పొందండి. మంచిది. కూర్చోండి. మంచిది. వస్తూ ఉండండి.

సేవా అవకాశం పంజాబ్ జోన్ వారిది – మంచిది. వచ్చారు. పంజాబ్‌పై బ్రహ్మాబాబాకు చాలా ప్రేమ ఉండేది. ప్రత్యేకంగా పంజాబ్‌లో తిరుగుతూ ఉండేవారు. బ్రహ్మాబాబా అన్ని స్థానాలకు వెళ్ళలేదు కానీ కొన్ని స్థానాలకు వెళ్ళారు, అందులో కూడా పంజాబ్ వెళ్ళినప్పుడు బాబా స్వయంగా వరదానాన్ని ఇచ్చారు. పంజాబ్ విశేషత ఏమిటంటే కుమారీలు, టీచర్లు చాలామంది తయారయ్యారు. ధైర్యవంతులు, భయపడేవారు కాదు. అంతే కదా! టీచర్లు ధైర్యవంతులే కదా, భయపడేవారు కాదు కదా! చివరికి అందరు ఎంతపెద్దవారైనా చివరకు జై శివశక్తులూ అని అనవలసిందే. సేవలో అయితే బాప్‌దాదా ప్రతీ ఒక్కరినీ చూస్తున్నారు. అందరు చేస్తున్నారు, చేస్తూ ఉంటారు. కానీ ఒక్క విషయం, అన్ని జోన్‌ల కోసం ఏదైతే బాప్‌దాదా చెప్పారో, సర్టిఫికెట్ తీసుకోవటం గురించి, అది ఇప్పటి వరకు ఏ జోన్ కూడా తీసుకోలేదు. ఇప్పుడు పంజాబ్ మొదటినెంబర్‌లోకి వెళ్ళాలి. ఒకరు చెప్పారు, అందరూ ప్రేమతో చేయాలి. ఎలా అయితే స్థూలంగా ఒకరికొకరు సహకరించుకుంటారో అలాగే సంస్కారాల మిలనంలో కూడా ప్రత్యక్షఫలాన్ని చూపించండి. సరేనా! ఇప్పుడు ఈ నెంబరు ఇంకా రాలేదు. ఇప్పటి వరకు ఏ జోన్ నుండి ఈ ఫలితం రాలేదు. పంజాబ్ చేస్తుంది. చేస్తారు కదా! టీచర్లు చాలామంది ఉన్నారు. చాలామంచిది. బాప్‌దాదా సంతోషిస్తున్నారు.

డబల్ విదేశీయులు – విదేశీయులు, కానీ బాప్‌దాదా విదేశీ పిల్లల ఉత్సాహ ఉల్లాసాలను చూసి సంతోషిస్తున్నారు. అంతే కాక మధువనానికి వచ్చిన ప్రతీ ఒక్కరు తమ పురుషార్థంలో ఉన్నతి చేసుకోవడాన్ని చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. వచ్చిన మీరందరు విశేషంగా ఏదో ఒక విషయంపై ధ్యాస పెట్టారు కదా! ఇక నుండి ఇది చేయాలి, ఇది చేయకూడదు అని రెండింటి స్పష్టీకరణ తీసుకునివెళ్తారు. ధ్యాస పెడతారు కూడా మరియు నిమిత్తంగా అయ్యి ఉన్నవారు ధ్యాస ఇప్పిస్తారు కూడా. దీనికి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ధ్యాస ఉంచి కొందరు పరివర్తన కూడా అవుతున్నారు. ఈ ఫలితాన్ని బాప్‌దాదా చూశారు. ఇక ముందు ధ్యాస పెట్టండి – మధువనానికి రావటం అంటే ఏదొక విషయంలో ఉన్నతి చెందటం. చేతులెత్తండి. ఏదొకటి పరివర్తన చేసుకునే వెళ్ళాలి. సరేనా! అంగీకారమేనా? బాప్‌దాదాకి కూడా ప్రేమ ఉంది ఎందుకంటే డబల్ సేవ చేస్తూ కూడా కొంతమంది పిల్లలు చాలామంచి తీవ్రపురుషార్థులుగా ఉన్నారు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు, సదా మొదటినెంబరే తీసుకుంటూ ఉండండి. నడుస్తున్నాము అని కాదు, నెంబరు ఏమిటి? వస్తున్నాము, క్లాసు వింటున్నాము అని కాదు, ప్రతీరోజూ ఏమి ఉన్నతి పొందాను? మురళీ వినడము, ధారణ చేయడము దానికి రుజువు ఏమిటంటే పరివర్తన. మంచిది.బాప్‌దాదా సంతోషిస్తున్నారు. చేస్తున్నారు మరియు ఇక ముందు కూడా చేస్తూ ఉంటారు. మంచిది. చేతులు ఊపండి. బాప్‌దాదా అందరినీ చూస్తున్నారు ఎందుకంటే దీనిలో (టి.వి.) ప్రత్యేకంగా వస్తుంది కదా! చూడండి. డ్రామానుసారంగా పిల్లలు రావడానికి 100 సంవత్సరాల ముందే సైన్స్ వృద్ధి చెందింది. ఇప్పుడు కూడా చూడండి. ఈ సైన్స్ మీకు ఉపయోగపడుతుంది. మంచిది కదా!

Created by Universal Document Converter

మంచిది. పిల్లలందరూ వెనుక ఉన్నవారు కూడా మేము బాప్‌దాదా ఎదురుగా ఉన్నాము మరియు బాప్‌దాదా మాకు ప్రియస్మృతులు తెలుపుతున్నారు అని భావించండి.

కలకత్తా వారు అన్నిచోట్ల పూలతో అలంకరించారు - బాగా చేస్తారు, మనస్ఫూర్తిగా చేస్తారు. కష్టపడతారు కూడా. కనుక ప్రత్యేకంగా బాప్‌దాదా తరపున వీరికి డబల్ టోలీ మరియు 6 పండ్లు ఇవ్వండి. ఎవరైతే శ్రమించారో వారికి ఫలితం లభించవలసిందే కదా! ఇకపోతే అంతా బాగుంది. మనస్సుతో చేస్తారు కనుక అది మనసుకి మంచిగా అనిపిస్తుంది. అభినందనలు. సేవ చేశారు మంచిది. 1. వచ్చినందుకు, 2. సేవ చేసినందుకు అభినందనలు. మంచిది.

ఇప్పుడు నలువైపుల ఉన్న పిల్లలను బాప్‌దాదా చూస్తున్నారు. వారు కూడా బాప్‌దాదాని చూస్తున్నారు. మరియు అందరికీ చాలా చాలా తీవ్ర పురుషార్థి; ఆలోచించారు మరియు చేశారు, దీనినే తీవ్రపురుషార్థం అని అంటారు. కావున ఎవరైతే తీవ్రపురుషార్థి పిల్లలు ఉన్నారో వారందరికీ బాప్‌దాదా తీవ్రపురుషార్థం యొక్క అభినందనలు తెలుపుతున్నారు. దానితో పాటు ఇంకా ముందుకి వెళ్ళేటందుకు శుభాకాంక్షలు ఇస్తున్నారు. మంచిది.

ఈరోజు అందరినీ కలిశాము. చూడండి, ఒకొక్కరితో ప్రత్యేకంగా ఎదురుగా కలవటం కుదరదు కదా కానీ ఒకొక్కరినీ దూరంగా కూర్చున్నా, ప్రక్కన అనుభవం చేస్తూ ప్రియస్మృతులు ఇస్తున్నారు. మంచిది. ఇప్పుడు ఏమి చేయాలి?

బాప్‌దాదా జానకీ దాదీజీకి పూలమాల వేశారు - ఏమి చేయను, మీరు చెయ్యడం లేదు. అందరు మంచిగా చేస్తున్నారు. ఎవరైతే నిమిత్తంగా అయ్యారో వారు మంచిగా చేస్తున్నారు. విన్నారా? (జానకీ దాదీజీ కొంతమంది సోదరీ సోదరుల స్మృతిని బాబాకు అందించారు) బాప్‌దాదా అమృతవేళ పర్యటనకు బయలుదేరినప్పుడు వారి దగ్గరకి వస్తారని వారికి చెప్పండి. (నారాయణ దాదా హాస్పిటల్‌లో ఉన్నారు) సేవ జాగ్రత్తగా చేయండి మరియు ప్రియస్మృతులను కూడా ఇవ్వండి.

మోహిని అక్కయ్య అహ్మదాబాద్ హాస్పిటల్ నుండి స్మృతిని పంపారు - ఎంతటి అనారోగ్యం అయినా కానీ బాప్‌దాదా గుర్తు ఉంటే అనారోగ్యం తగ్గిపోతుంది. ఎంతగా ప్రయత్నించి స్మృతిలో ఉంటారో అంతగా రోగం సగం తగ్గిపోతుంది. ఆ మందుల్లాగ మొదటి మందు ఈ స్మృతి. చేస్తున్నారు, చేస్తూ ఉంటారు. మంచిది. అయినా కూడా ఇంత సహించే ధైర్యం ఉంది. బావుంది. బాగైపోతారు.

నిర్మల్‌శాంత దాదీ గదిలో ఉన్నారు - ఇప్పుడు కూడా గదిలో వింటారు. వారు గుర్తు చేస్తారు మరియు బాబా కూడా ప్రియస్మృతులను అందిస్తున్నారు. నారాయణకు బాబా తరపు నుండి టోలీ పంపండి.

అందరికీ బాబా స్మృతిని ఇస్తూ ఉండండి. మంచిది. ఢిల్లీ వారు కూడా మంచి పురుషార్థం చేస్తున్నారు. (బృజ్‌మోహన్ అన్నయ్య శివజయంతి కార్యక్రమం గురించి తెలియజేశారు) బాగా కలిసి చేయటం వలన సందేశం వ్యాపిస్తుంది. మూలమూలలా చేయవలసి ఉంటుంది కానీ కలిసి చేస్తే నలువైపులకు వ్యాపిస్తుంది. మంచిది. అందరికీ ఢిల్లీ వారందరూ మాకు ప్రియస్మృతులు లభించాయి అని భావించండి. (రమేష్ అన్నయ్యతో) ఆరోగ్యం బావుందా? చాలా మంచిది. (స్టూడియో సేవను ఎలా వృద్ధి చేయాలి) దీనికోసం ఒక గ్రూపుని తయారుచేయండి. కొంతమందితో కూడిన సేవా కమిటీని తయారుచేయండి. వారికి పైన ఎవరిని కావాలంటే వారిని ఉంచండి.

Created by Universal Document Converter

తర్వాత రిజల్ట్‌ని అడుగుతూ ఉండండి. అనుకున్నది జరిగిందా, లేదా అని రిజల్ట్‌ని చూడండి. ఏదైనా సమస్య ఉంటే వారు కూడా దాని పరిష్కారం చేయవచ్చు. రాత్రి అయిదు నిమిషాలైనా కూర్చుని అభినందనలు తెలపండి. సంతోషపడతారు. కృషి చేయవలసి ఉంటుంది కదా. మంచిది. అందరికీ స్మృతినివ్వండి.

యజ్ఞనివాసి బాప్‌దాదా పిల్లలంటే అందరికీ ప్రేమ ఉంటుంది. బాప్‌దాదాకు నిమిత్తంగా అయిన పిల్లలు ఎవరైనా కావచ్చు. దాదీలు నిమిత్తమయ్యారు, వారికి కూడా బాబా విశేషంగా ఆశీర్వాదాలు ఇస్తారు. ఆశీర్వాదాలతోటూ వారు నడుస్తున్నారు మరియు నడిపిస్తున్నారు. విశేషంగా ఆశీర్వాదాలు స్పెషల్‌గా నిమత్తంగా ఉన్నవారికి, సోదరి కావచ్చు, సోదరుడు కావచ్చు కానీ ఏ కార్యం కోసం నిమిత్తంగా అయినా కానీ వారికి స్పెషల్ ఆశీర్వాదాలు లభిస్తాయి, లభిస్తూ ఉంటాయి.

## తండ్రి స్నేహంలో లీనమైపోతూ, శక్తులతో మనస్సుని నియంత్రిస్తూ సదా మనోజీత్‌లుగా, జగజ్జీత్‌లుగా అవ్వండి ....02-02-13

ఈరోజు బాప్‌దాదా పిల్లలు ప్రతీ ఒక్కరినీ చూసి హర్షిస్తున్నారు. పిల్లలందరు సమ్ముఖంలో ఉన్నా, దూరంగా ఉన్నా కానీ బాప్‌దాదా స్నేహంలో లవలీనమై ఉన్నారు. బాప్‌దాదా కూడా పిల్లలందరి స్నేహాన్ని చూసి హర్షిస్తున్నారు. పిల్లల ప్రతి ఒక్కరి ముఖం స్నేహంలో లీనమై ఉన్నట్లుగా ఉంది. మరియు బాప్‌దాదా కూడా పిల్లలందరినీ చూస్తు లవలీన పిల్లలను చూసి స్నేహంలో లీనమై ఉన్న పిల్లలను చూస్తూ సంతోషిస్తున్నారు. పిల్లలందరిలో మూడు వరదానాలను చూస్తున్నారు. 1. తండ్రి స్వరూపంలో వారసత్వం యొక్క వరదానం 2. శిక్షకుని రూపంలో శ్రేష్ఠ శిక్షణ యొక్క వరదానం 3. గురువు రూపంలో వరదానాల యొక్క వరదానం. మూడు వరదానాల స్వరూపాన్ని చూసి హర్షిస్తున్నారు. ఇక్కడ కూర్చున్నా, దూరంగా ఉన్నా కానీ పిల్లలందరు స్నేహంలో లవలీనమై ఉన్నారు. తండ్రి కూడా పిల్లల స్నేహంలో లవలీనమై ఉన్నారు. ఈ స్నేహం పిల్లలందరినీ ప్రేమలో లీనమైన అనుభవాన్ని చేయిస్తుంది. ఈ స్నేహం అశరీరిగా తయారుచేసే సాధనం.

బాప్‌దాదా పిల్లలందరినీ చూసి హర్షిస్తున్నారు. ఏ పాట పాడతారు? ఓహో పిల్లలూ! ఓహో!! ఈ స్నేహం అశరీరిగా తయారుచేసేది. పిల్లలను చూసి బాబా ఏమంటారు? ఓహో పిల్లలూ! ఓహో!! సదా ఈ స్నేహంలో లీనమై ఉండండి. పరమాత్మ యొక్క ఈ స్నేహం ప్రతీ ఒక్కరినీ పరమాత్మ ప్రేమలో లీనం చేసేది. పిల్లలు ప్రతి ఒక్కరి నయనాలలో బాప్‌దాదా పిల్లల భాగ్యాన్ని చూస్తున్నారు. ఈ ఒక్క జన్మలో 21 జన్మల భాగ్యాన్ని తయారుచేసుకుంటున్నారు. ప్రతి ఒక్కరి మనస్సులలో పరమాత్మ ప్రేమ అనుభవమౌతుంది. పరమాత్మ యొక్క ఈ ప్రేమ ఒక్క జన్మలోనే ఎంత శ్రేష్ఠంగా చేస్తుందంటే ఆత్మ లవలీనమై, అశరీరి అయ్యి తన ఇల్లు అయిన పరంధామానికి వెళ్ళటంతో పాటు తన రాజ్యానికి కూడా అధికారిగా అవుతుంది.

ఈరోజు బాప్‌దాదా పిల్లలకు విశేషమైన వరదానం ఇస్తున్నారు. సదా బాబా స్నేహంలో లీనమై ఉంటూ మనోజీత్ జగజ్జీత్‌లుగా అవ్వండి. సదా మనస్సుకి యజమాని అయ్యి మనోజీత్‌గా అవ్వండి. మనస్సుకి యజమానిగా అవ్వటం కష్టమని కొందరు భావిస్తారు కానీ బాప్‌దాదా అంటారు

Created by Universal Document Converter

మనస్సుని మీరు నా మనస్సు అంటారు కదా! ఎలాఅయితే ఇతర కర్మేంద్రియాలను నావి అన్నప్పుడు అవి కంట్రోల్‌గా ప్రతి కార్యాన్ని చేస్తాయో అలాగే మనోజీత్‌లుగా జగజ్జీత్‌లుగా అవ్వటం కష్టం కాదు. ఈరోజు బాప్‌దాదా పిల్లలు ప్రతి ఒక్కరినీ మనోజీత్ జగజ్జీత్‌లుగా చేయాలనుకుంటున్నారు. మనస్సుని శక్తుల ద్వారా నియంత్రించి మనోజీత్‌లుగా అవ్వవలసిందే. బాప్‌దాదా పిల్లలందరినీ ఈరోజు సదా మనస్సుకి యజమానులుగా మనోజీత్ జగజ్జీత్‌లుగా చేయాలనుకుంటున్నారు. నాది, నా అనే వాటికి నేను యజమానిని. యజమానిగా అయ్యి ఎలా కావాలంటే అలా మనస్సుని నడిపించండి. అప్పుడు సంతోషంగా ఉంటారు. ఎలా అయితే ఈ చేతులు, కాళ్ళను ఆర్డర్ అనుసారంగా నడిపిస్తారు కదా, ఎందుకంటే నావి కదా, అలాగే మనస్సుని కూడా శక్తి స్వరూపమై నడిపించగలరు. కనుక యజమానిగా అయ్యి నడిపించాలి. అప్పుడు మనోజీత్ జగజ్జీత్‌లుగా అయిపోతారు. ఈ సంగమయుగంలో పరమాత్మ తండ్రి ద్వారా వరదానాలు లభిస్తూ ఉంటాయి. వరదాత అయిన తండ్రి పిల్లలందరి జోలెను వరదానాలతో నింపుతారు. ఒక్క జన్మలో అనేక జన్మల భవిష్యత్తుని తయారు చేసుకోగలరు.

అనేకాత్మలు ఈరోజు తమ ఇంటికి చేరుకోవడాన్ని బాప్‌దాదా చూశారు. బాప్‌దాదా అందరికీ ఎంతో స్నేహం మరియు శక్తి రూపంలో అభినందనలు తెలుపుతున్నారు. దానితో పాటు వరదానాలు కూడా ఇస్తున్నారు. వరదానం ఏమిటి? సదా శక్తి స్వరూప ఆత్మగా అయ్యి ఈ కర్మేంద్రియాలను నడిపించే మాస్టర్‌గా అయ్యి మనోజీత్ జగజ్జీత్‌గా అయ్యి సదా సంతోషంగా ఉండండి మరియు సదా సంతోషాన్ని పంచండి. ఎందుకంటే ఈరోజు విశ్వంలోని ఆత్మలు తమ తమ కార్యాలను చేస్తూ సంతోషానికి బదులుగా అనేక పరిస్థితులలో స్వయాన్ని బలహీనంగా భావిస్తున్నారు. బలహీనులను శక్తిశాలిగా చేయండి, సంతోషాన్ని పంచండి. ప్రపంచ పరిస్థితినైతే చూస్తూనే ఉన్నారు కానీ స్వయాన్ని అతీతంగా మరియు తండ్రికి ప్రియంగా చేసుకుని ఆ ప్రేమలో లవలీనమై ఉండండి. మంచిది.

ఈరోజు వచ్చినవారు లేవండి. ఈరోజు ప్రత్యేక ఆహ్వానంపై వచ్చినవారిని లేవండి.(వి.ఐ.పిల పుష్పగుచ్ఛం వచ్చింది) మీ ఇంటికి వచ్చినందుకు బాప్‌దాదా పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. మీ ఇల్లుగా అనిపిస్తుందా! అనిపిస్తుంటే చేతులెత్తండి. పిలల్లను చూసి బాప్‌దాదా కూడా హర్షిస్తున్నారు మరియు ఓహో పిల్లలు ఓహో ! అనే పాట పాడుతున్నారు ఎందుకంటే ఈరోజు మీ సంతోషకర జీవితము ప్రపంచానికి అవసరము.మరి ఒకొక్కరూ అనేక ఆత్మలకు పరిచయాన్ని ఇచ్చి ఒకప్పుడు భారతదేశము ఎలా అయితే ఉన్నతంగా ఉండేదో అలా తయారు చేయండి. బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు.మీరందరూ మీ పరివారాన్ని చూసి సంతోషిస్తున్నారు కదా! చూడండి, రెండు చేతులూ ఎత్తుతున్నారు. చాలా మంచిది. మీ తండ్రిని, మీ పరివారాన్ని కలుసుకోవడానికి మీ ఇంటికి వచ్చారు. సంతోషాన్ని ఎప్పుడూ పోగొట్టుకోవద్దు, సంతోషంగా ఉండండి మరియు సంతోషాన్ని పంచండి - ఈ వరదానమునే బాప్‌దాదా ఇస్తున్నారు.

సేవా అవకాశం కర్ణాటక జోన్ వారిది, 11 వేలమంది వచ్చారు - బాప్‌దాదా ఇంతమంది పిల్లలను చూసి ఓహో పిల్లలూ, ఓహో అనే పాట పాడుతున్నారు. బాప్‌దాదా చూశారు - ప్రతి ఒక్క జోన్ తమ జోన్‌ని ముందుకి తీసుకువెళ్ళే ప్రయత్నంలో ఉన్నారు. ఇలా జోన్‌ల వారీగా వచ్చే పద్ధతి కూడా పిల్లలందరికీ అనేకమంది తీసుకువచ్చే అవకాశాన్ని ఇస్తుంది. బాప్‌దాదా కూడా

Created by Universal Document Converter

పిల్లలందరినీ చూసి సంతోషిస్తున్నారు. చూడండి, క్లాసులో సగంమంది ఒక జోన్ నుండి వచ్చిన వారే. బాప్‌దాదా కర్ణాటక జోన్ వారికి విశేష వరదానం ఇస్తున్నారు - సదా ఒకరినొకరు కలుపుకుంటూ అద్భుతం చేసి చూపిస్తారు. ఏ కార్యక్రమం చేసినా అద్భుతంగా చేయండి. బాప్‌దాదాకి కర్ణాటక జోన్ అంటే ఎందుకు ఇష్టం? ఎందుకంటే కర్ణాటక నుండి సేవ ఎంతో విస్తారంగా పెరుగుతుంది, పెరుగుతూనే ఉంటుంది. కర్ణాటక వారికి బాప్‌దాదా సదా ఇదే వరదానం ఇస్తున్నారు - సదా సంతోషంగా కర్ణాటకలోని సోదరసోదరీలందరికీ పరమాత్మ సందేశాన్ని తప్పక అందించండి. ఎవరూ మిగిలిపోకూడదు. సేవ చేస్తున్నారు చేస్తూనే ఉంటారు దానికోసం బాప్‌దాదా సంతోషిస్తున్నారు. మంచిది. కర్ణాటక నుండి మొదటిసారి వచ్చిన వారు నిల్చుని ఉండండి, మిగిలినవారు కూర్చోండి. క్లాసులో సగంమంది మొదటిసారిగా వచ్చినవారే. మంచిది. మీ ఇంటికి వచ్చారు కానీ బాప్‌దాదా నుండి పూర్తి వారసత్వాన్ని తీసుకుని వారసులుగా అయ్యే వెళ్ళండి. బాప్‌దాదా సంతోషిస్తున్నారు మనోజీత్ జగజ్జీత్‌లుగా, మనస్సుకి యజమానిగా అవ్వండి అని బాప్‌దాదా ఏదైతే చెప్పారో ఆ టైటిల్‌ను ఇప్పుడు టీచర్లు తప్పకుండా తీస్కోండి. మనోజీత్ జగజ్జీత్.

డబల్ విదేశీయులు - డబల్ విదేశీయులు. బాప్‌దాదా ఇప్పుడు డబల్ విదేశీయులు అని అనరు. డబల్ పురుషార్థీలు అని బాప్‌దాదా అంటారు. విదేశం వారు పురుషార్థంపై ధ్యాస విశేషంగా పెట్టడం కూడా బాప్‌దాదా చూశారు. వచ్చిన డబల్ విదేశీయులకు బాప్‌దాదా చాలా చాలా వరదానాలు ఇస్తున్నారు. సదా ముందుకి వెళ్తూ ఉంటారు, అనేకులకు బాప్‌దాదా వరదానాన్ని ఇప్పిస్తూ ఉంటారు. సదా సేవ పట్ల ఆసక్తి చాలా బాగా ఉంది దాంతో పాటు స్వయాన్ని ముందుకి తీసుకువెళ్ళే పురుషార్థం కూడా బాగా జరుగుతూ ఉండడాన్ని బాప్‌దాదా చూశారు. కనుక బాప్‌దాదా విశేషంగా డబల్ ప్రేమను ఇస్తున్నారు. ఎక్కడ ఎవరు ఉన్నా కానీ వారు అటెంక్షన్ పెట్టి టెంక్షన్ నుండి ముక్తులుగా ఉంటారు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు, ముందుకి వెళ్తున్నారు, వెళ్తూ ఉంటారు. ఒక్క బాబా తప్ప మరెవ్వరు లేరు, ఈ పురుషార్థంపై ధ్యాస ఉంది. ఈ అటెంక్షన్ టెంక్షన్‌ను సమాప్తి చేస్తుంది. కనుక బాప్‌దాదా డబల్ విదేశీయులకు డబల్ ప్రేమను ఇస్తున్నారు.

మరి అందరూ ఇక ముందు ఏ లక్ష్యం పెట్టుకుంటారు? "స్వయం శక్తిశాలిగా అయ్యి ఇతరులకు కూడా బాప్‌దాదా పరిచయాన్ని ఇచ్చి వారసులుగా చేసే సేవను చేస్తాము" అనే లక్ష్యాన్ని అందరు పెట్టుకోవాలి. ఇప్పుడు ప్రతీ సెంటరు వారు మీ దగ్గరకు వచ్చే సోదరసోదరీలను వారస క్వాలిటీ వారిగా తయారుచేయండి. వారస క్వాలిటీ అనగా స్వయం సదా బాబాతో పాటు నడుస్తారు మరియు అనేకులను కూడా బాబా సహచరులుగా చేస్తారు. నలువైపుల సేవను మంచిగా వృద్ధి చేస్తున్నందుకు బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ప్రతీ ఒక్కరికీ ఉల్లాసం ఉంది. ఢిల్లీలో కార్యక్రమం తయారుచేశారని బాప్‌దాదా విన్నారు. అలాగే శివరాత్రికి ప్రతీ జోన్ వారు కనీసం మీ పట్టణంలో శివబాబాకు కొంతమందైనా పిల్లలు తయారయ్యేలా కార్యక్రమం తయారుచేయండి. కార్యక్రమం అయితే చేస్తున్నారు కానీ ప్రతీ కార్యక్రమం నుండి ఎంతమంది వారసులు తయారయ్యారు, సమీపంగా ఎంతమంది వచ్చారు ఈ రిజల్ట్ కూడా తీయండి. ఇకపోతే ఈరోజు బాప్‌దాదా చెప్పినట్లుగా అందరూ మనోజీత్ జగజ్జీత్‌లుగా తప్పకుండా అవ్వాలి. మనస్సులో వ్యర్థ సంకల్పాలను సమాప్తి చేసి వ్యర్థానికి వీడ్కోలు ఇవ్వండి. లేకపోతే వ్యర్థ సంకల్పాలు కూడా సమయాన్ని పోగొడతాయి. మరియు ఈరోజు పాఠం మనోజీత్ జగజ్జీత్‌లుగా అవ్వడమేనండి. నా మనస్సు,

Created by Universal Document Converter

మరి నాది అనే దానిపై రాజ్యం ఉంటుంది కదా. కనుక ప్రతీ ఒక్కరు మీ స్వరూపాన్ని ఈవిధంగా తయారుచేస్కోండి మరియు ఇతరులకు కూడా సహయోగం ఇవ్వండి. వచ్చిన అతిథులు, మీ ఇంటిని చూశారు కదా, బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ఇప్పుడు ఏమి చేస్తారు? మరోసారి వచ్చినప్పుడు మీరు సందర్శకులుగా కాదు, ఈ ఇంటి వారిగా అయ్యి మరింత మందిని ఇంటివారిగా చేయాలి. అంగీకారమేనా? ఇష్టమేనా? చేతులెత్తండి. బాప్‌దాదా చూస్తున్నారు, మంచిది. ఇప్పుడు మీరు సందర్శకులు కాదు, ఇంటి యజమానులు. పిల్లలు మరియు యజమానులు. సందర్శకులు స్వయాన్ని సందర్శకులుగానే భావిస్తున్నారా లేక ఇంటి పిల్లలం, యజమానులం అని భావిస్తున్నారా? మేము పిల్లలం, యజమానులం అని భావించేవారు చేతులెత్తండి. బాప్‌దాదా మీకు వేయిరెట్లు అభినందనలు తెలుపుతున్నారు. మంచిగా అనిపిస్తుంది. చూడండి. వెరైటీ గ్రూపు ఇది. ఇతరుల సేవకు నిమిత్తమైన ఇద్దరూ లేవండి. (సభలో ఇద్దరు మహాత్ములు, సన్యాసులు ఉన్నారు) బాప్‌దాదాకి చాలా ప్రియమైనవారు కనుక ఇతరులను కూడా బాప్‌దాదాకి ప్రియంగా చేసేవారు. మంచిది. మీరు కూడా మీ అనుభవంతో అనేకులను అనుభవీగా తయారుచేసేశారు.

కుంభమేళాలో కూడా చాలా బాగా సేవలు జరుగుతున్నాయి - బాప్‌దాదా కూడా విన్నారు. నిమిత్తమైన బిడ్డకు (మనోరమ అక్కయ్య) బాప్‌దాదా కోటానుకోట్ల ప్రేమను ఇస్తున్నారు. అందరూ బాగా శ్రమిస్తున్నారు. బాప్‌దాదా బిడ్డను రోజూ అమృతవేళ గుర్తు చేసుకుంటున్నారు ఎందుకంటే గుర్తు చేసుకోవటం ద్వారా ఆమెలో ఉత్సాహ ఉల్లాసాలు వస్తున్నాయి మరియు ఆ ఉత్సాహ ఉల్లాసాలతోనే చేస్తున్నారు. బాప్‌దాదాకి సమాచారం అందుతూ ఉంటుంది. బిడ్డకు చాలా చాలా ప్రియస్మృతులు. మంచిది.

మంచిది. అందరూ ఇక్కడ నుండి వెళ్ళగానే ఏమి చేస్తారు? మీ సమానంగా తయారుచేస్తారు కదా! ఎవరికైతే తెలియదో వారికి పరిచయాన్ని ఇచ్చి సందేశాన్నివ్వండి, మాకు చెప్పనే లేదు అనే ఫిర్యాదు రాకూడదు అని ప్రతీ ఒక్కరు సంకల్పం చేయండి. మీపై ఉన్న ఫిర్యాదుని తప్పకుండా తొలగించుకోండి. మీ సంబంధంలో ఉన్న ప్రతీ ఒక్కరికీ సందేశం ఇవ్వటం మీ భాద్యత. మాకు కొంచెం కూడా తెలియదు అని చుట్టుప్రక్కల వారు, సంప్రదింపుల్లోని వారు ఫిర్యాదు చేయకూడదు. కార్యక్రమం చేస్తున్నారు, మంచిది. శివరాత్రికి మీ పరిచయస్థులకు శివపరమాత్మ కార్యం జరుగుతుంది అని కనీసం ఇదైనా తెలియాలి. మాకు మీరు చెప్పనే లేదు అనే నింద వేయకూడదు. ఎందుకంటే సమయంపై ఎలాంటి నమ్మకం లేదు, ఏది జరిగినా అకస్మాత్తుగా జరుగుతుంది. అకస్మాత్తు అనే విషయాన్ని అందరూ మనస్సులో పెట్టుకోవాలి. మీ భవిష్యత్తుని మరియు ఇతరుల భవిష్యత్తుని ఎంతగా తయారుచేసుకోవాలంటే దానికి ఇదే అవకాశం. బాప్‌దాదా పిల్లలు ఒకొక్కరికీ అభినందనలు తెలుపుతున్నారు. ముందుకి వెళ్తున్నారు కానీ వేగాన్ని మరింత తీవ్రం చేయండి. నలువైపుల ఉన్న పిల్లలు ఎంతగానో స్మృతిలో కూర్చోవటం బాప్‌దాదా చూశారు. బాప్‌దాదా అందరి దగ్గరకి వెళ్ళి పిల్లలందరికీ ప్రేమను కూడా ఇస్తున్నారు మరియు ప్రేమతో పాటు అభినందనలు కూడా ఇస్తున్నారు. నలువైపుల ఉల్లాసం బావుంది. ఇప్పుడు దు:ఖం నుండి విడిపించండి. ఇప్పుడిక మీ రాజ్యం రానివ్వండి. పిల్లలందరికీ విదేశాల వారైనా, దేశంవారైనా, గ్రామం వారైనా, పిల్లలు ప్రతి ఒక్కరికీ బాప్‌దాదా చాలా-చాలా-చాలా స్మృతి మరియు ప్రేమను ఇస్తున్నారు.

Created by Universal Document Converter

జానకీ దాదీజీతో – (బాబా! మీరు కరిగించేస్తున్నారు) ఇప్పుడు చాలా సేవ చేస్తారు. చేస్తున్నారు, ఇంకా చేస్తారు కూడా. సేవకు నిమిత్తమై ఉన్నారు. నడుస్తుంది, శరీరం నడుస్తుంది, బాగా నడుస్తుంది.

మోహినీ అక్కయ్య ఇప్పుడు లోటస్ హౌస్‌లో ఉన్నారు – మంచిది, కర్మలఖాతా సమాప్తి చేసుకున్నారు. ఇప్పుడిక డబల్ పురుషార్థం చేసి ముందుకి వెళ్తారు. ప్రతీ ఒక్కరు ముందుకి వెళ్ళవలసిందే. బాప్‌దాదా చాలా–చాలా–చాలా ప్రియస్మృతులను ఇస్తున్నారు. (మోహినీ అక్కయ్యతో పాటు ఉన్న తోటి సేవాధారులు కూడా స్మృతి ఇచ్చారు) సేవాధారులు ప్రేమతో సేవ చేశారు దానికి అభినందనలు. కానీ ఇక ముందు కూడా ఇలా నిర్విఘ్నంగా తయారుచేసి అసలు ఏమి జరగలేదు అన్నట్లుగా తయారుచేయండి.

పర్‌దాదీతో – బాగున్నారు. మీ ముఖం బాబా స్మృతిని ఇప్పిస్తుంది. మీరు మాట్లాడినా, మాట్లాడకపోయినా కానీ మీ ముఖం సేవ చేస్తుంది.

నిర్వైర్ అన్నయ్యతో – ఇప్పుడు సేవ చేయాలి. అలా సెలవు ఇవ్వము. వీరందరు నిమిత్తం. సేవకు ఇప్పుడు ఇంకా ఎంతో అవకాశం ఉంది. చేయండి, బాగా చేయండి. (మీరు తోడుంటే తప్పకుండా చేస్తాము) చేయవలసిందే.

కుంజ్‌దాదీ అహ్మదాబాద్ హాస్పిటల్ నుండి స్మృతిని పంపారు – వారికి స్మృతి ఇవ్వండి. మొదటి నుండి వారు బాబాకి గారాభ బిడ్డ. ఇప్పటికీ ప్రేమ మరియు గారాభమే శరీరాన్ని నడిపిస్తున్నాయి. బాప్‌దాదా దృష్టి ఉంది, సేవ మంచిగా చేశారు. (దేశ విదేశాలలోని అనేకమంది సోదరసోదరీలు స్మృతిని పంపారు) ఎవరైతే స్మృతిని పంపారో వారికి పదమా పదమా రెట్లు బదులు ఇస్తున్నారు. మంచిది.

బృజ్‌మోహన్ అన్నయ్యతో – ప్లాన్ మంచిగా తయారుచేశారు. సహజం కదా, అందరు సంతోషిస్తున్నారు. అహింస అనే మంచి అంశము ఎంచుకున్నారు. ఎందుకంటే ఇప్పటికీ అహింసను సగం మంది ఒప్పుకుంటారు. అహింస అని విని మరింత ధ్యాస పెడతారు.

రమేష్ అన్నయ్యతో – (నారి సురక్షయాత్రను శివరాత్రి నాడు ప్రారంభిస్తాం) మంచిది. సంఘటన రూపంలో సందేశాన్ని పంచండి. ఈసారి అన్ని సెంటర్లు కలిసి ఉత్సాహ ఉల్లాసాలతో సేవ చేయండి. వర్తమానసమయంలో ఏ టాపిక్ అయితే ఉందో దానిని తీసోకండి. మీరు ఏదైతే ఆలోచిస్తున్నారో అది బావుంది, నలువైపుల ఎలాంటి అంశం పెట్టాలంటే ప్రపంచ వాతావరణాన్ని వీరు బాగుచేయాలనుకుంటున్నారు అని అనిపించాలి. ఈరోజుల్లో బ్రహ్మాకుమారీలపై అందరికీ ప్రేమ ఉంది. ఇంతక్రితం ఏదో అనేవారు, ఇప్పుడు సేవను చూసి, వృద్ధిని చూసి సంతోషిస్తున్నారు. (రమేష్ అన్నయ్య 80వ జన్మదినాన్ని జరపుకుంటున్నారు) శుభాకాం లు.

డా.బనారసి అన్నయ్యతో–మీవంటి సహచరుడిని తయారు చెయ్యలేదు. ఇపుడు కూడా సహచరుడిని తయారు చెయ్యలేదు. వీరు తమవంటి సహచరుడిని తయారు చెయ్యలి ఎందుకంటే ఎక్కడికి వెళ్ళినా కానీ వెనుక ఎవ్వరు ఉండరు. అపుడు రోగులకు సౌకర్యంగా ఉండదు. (ప్రతాప్ అన్నయ్య ఉన్నారు) ప్రతాప్ అన్నయ్య అయితే తమ పనిలో ఉన్నారు కదా, వీరలా ఫ్రీగా లేరు. సరే.

Created by Universal Document Converter

# కర్మయోగీ జీవితం తీవ్ర పురుషార్థం ద్వారా ప్రతీ సబ్జెక్టులో సదా సంతుష్టంగా మరియు సంతోషంగా ఉండండి. మీ సంతోషవంతమైన, దివ్యగుణ సంపన్న ముఖం ద్వారా సంతోషాన్ని అనుభవం చేయించండి.....20-2-2013

ఈ రోజు బాప్ దాదా ఖజానాలతో సంపన్నమైన తన పిల్లలను చూసి హర్షిస్తున్నారు. ఆది నుంచి ఎన్ని ఖజానాలు లభించాయి? మొదట జ్ఞాన ఖజానా లభించింది. దీంతో పిల్లలంతా తాము నిండుగా అయి ఇతరులను కూడా ఈ ఖజానాలతో నింపుతున్నారు. జ్ఞాన ఖజానా- అందరినీ బంధించే బంధనాల నుంచి ముక్తి చేసి బంధన ముక్తిగా, దు:ఖము, అశాంతి నుంచి ముక్తినిచ్చేది. రెండవ ఖజానా యోగము దీంతో అనేక శక్తులు ప్రాప్తించాయి. మూడవది ధారణ ఖజాన దనితో చాలా చాలా గుణాల ప్రాప్తి లభించింది. కానీ అన్నింటికంటే అతి పెద్ద ఖజానా ఈ సంగమయుగం యొక్క ఖజానా. దీని మహాత్మ్యం చాలా గొప్పది. ఎందుకంటే సంగమ సమయంలోనే తండ్రి శివబాబా తండ్రి రూపంలోనూ లభిస్తారు. శిక్షకుని రూపంలోనూ లభిస్తారు. మరియు సద్గురువు రూపంలోనూ లభిస్తారు. ఈ సంగమయుగంలో ఒక్క జన్మలో 21 జన్మల వారసత్వం లభిస్తుంది. ఆ వారసత్వంలో జన్మ జన్మలకు ఎటువంటి దు:ఖం, అశాంతి ఉండదు. సంబంధాల విషయంలో ఏ పరివారం అయితే లభిస్తుందో, ఆ పరివారం అతీతంగా మరియు ప్రియంగా ఉంటుంది. పరస్పరంలో లభించే ఈశ్వరీయ స్నేహం మొత్తం కల్పంలో మరెప్పుడు లభించదు. మరి సర్వఖజానాలతో నిండుగా అయ్యారు కదా? చేతులెత్తండి.

కావున బాప్‌దాదా ఈ రోజు ఖజానాలకు యజమానులు, ఖజానాలతో సంపన్నంగా ఉన్న పిల్లలను చూస్తున్నారు. హృదయం నుంచి ఏది వెలువడుతుంది? ఓహో పిల్లలు.. ఓహో.. పిల్లలు ప్రతీ ఒక్కరు తండ్రికి ప్రియంగా అయ్యారు. పిల్లలైతే చాలా మంది ఉన్నారు, వేర్వేరు స్థానాల్లో కూర్చుని కూడా మిలనం చేస్తున్నారు, చూస్తున్నారు. కానీ బాప్‌దాదా ఈ రోజు నలువైపులా దూర దూరాల వరకు, ఖజానాలతో సంపన్నంగా ఉన్న తన పిల్లలను చూసి సంతోషిస్తున్నారు. పిల్లలు కూడా ఖజానాలను చూసి సంతోషంగా ఉంటారు. సదా ప్రాప్తుల నషాలో సంతోషంగా ఉంటారు. బాబా కూడా పిల్లలను చూసి పిల్లల సౌభాగ్యాన్ని చూసి సంతోషిస్తున్నారు.

చూడండి ఈ రోజు కూడా పిల్లలు ఎంతో సంతోషంగా ఇక్కడకు పరుగుపరుగున చేరుకున్నారని బాప్‌దాదా విన్నారు (26వేల మంది కన్నా ఎక్కువ మంది సోదర సోదరీలు చేరుకున్నారు.) ఎక్కువ మంద వచ్చిన కారణంగా కొంత మంది పిల్లలు టెంట్‌లో పడుకోవాల్సి వచ్చిందనే విషయం బాప్‌దాదా విన్నారు. బాప్‌దాదా అన్నివైపులా ఉన్న టెంట్‌లను కూడా చూసారు. ఈ గ్రూప్ యొక్క విశేషత ఏమిటంటే చిన్నవారైనా, పెద్దవారైనా విశేష మైన వారైనా, సాధారణమైన వారైనా కానీ, ఎవ్వరూ టెంట్‌లో పడుకోలేదు. అందరూ సంతోషమనే పరుపుపై పడుకుంటున్నారు. అందరి మనుసుల్లో ఓహో బాబా, ఓహో అనే పాట వినిపిస్తుంది. కొంత మందికి కష్టంగా కూడా ఉంది. కానీ ఎక్కడ ప్రేమ ఉంటుందో అక్కడ నేలపై పడుకున్నా కానీ, సంతోషాల ఆకాశంలో ఉన్నట్లు అనిపిస్తుంది. కావున బాప్‌దాదా ఈ గ్రూప్‌కు ప్రత్యేకమైన అభినందనలు తెలియచేస్తున్నారు. అందరి ముఖాలు సంతోషంగా కనిపిస్తున్నాయి. అందరూ ఎతో ఉత్సాహ ఉల్లాసాలతో క్లాసులు వినడం కూడా బాప్‌దాదా చూసారు. బాప్‌దాదా అన్నీ వింటారు, ఇక్కడకు జోన్ వారు ఎవరైతే

Created by Universal Document Converter

వచ్చారు వారు లేవండి. జోన్ ప్రతినిధులు మీరు తీసుకువచ్చిన సోదర, సోదరీలు సంతోషంగా ఉన్నారా? సంతోషంగా ఉన్నట్లయితే చేతులెత్తండి. మంచిది. బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు. మరియు మీ అందరికీ విశేషమైన అభినందనలు ఇస్తున్నారు. బాప్‌దాదా ఎవరికైనా భవిష్యత్ కోసం ఎటెన్షన్ ఇప్పిస్తారు కానీ, వచ్చిన పిల్లల సహన శక్తిని చూసి బాప్‌దాదా పిల్లలు ఒక్కొక్కరికి పదమాపదం రెట్లు ప్రేమను ఇస్తున్నారు. ఇప్పుడు ఎవరైతే వచ్చారో వారంతా తమ సహనశక్తిని, సంతోషంగా ఉండే రికార్డును బాగా చూపించాలి. ఎవరికైనా అనారోగ్యం వచ్చిందా? వచ్చిందా? రావటం అనేది మామూలే కానీ, బాప్‌దాదా ప్రత్యేకంగా అటువంటి ప్లిలకు వారి సహనశక్తికి బహుమతిగా హృదయపూర్వక అతి ప్రేమను ఇస్తున్నారు. ఇప్పుడు ఏం చేయాలి? (సేవ కోసం బెంగాల్, బీహార్, అసోం, ఒడిషా, నేపాల్, తమిళనాడు నుంచి 18వేల మంది వచ్చారు)

ఇప్పుడు బాప్‌దాదా ప్రతీ ఒక్కరిని తీవ్ర పురుషార్థిగా చూడాలనుకుంటున్నారు. తీవ్ర పురుషార్థి అంటే అన్ని సబ్జెక్టులలో తమ పురుషార్థంతోసంతుష్టంగా ఉండాలి. ఇప్పుడు సమయానుసారంగా పిల్లలైన మీ ప్రతీ ఒక్కరి ముఖంలో శక్తులు, సంతోషం కనిపించాలని బాప్‌దాదా పిల్లలందరి నుంచి ఆశిస్తున్నారు. ఎందుకంటే రోజు రోజుకు ప్రపంచంలో దు:ఖం పెరగనుంది. కానీ ఇటువంటి దు:ఖ సమయంలో మీ సంతోషమయ, దివ్యగుణ సంపన్న ముఖాన్ని చూసి వారికి కొద్ది సమయం అయినా సంతోషం అనుభవం అవ్వాలి. పిల్లలు ప్రతీ ఒక్కరి ముఖంలో ఈ ఈశ్వరీయ స్నేహం, ఈశ్వరీయ ప్రేమ, ధైర్యాన్ని పెంచే ప్రేమ సంతోషం అనుభవం అవ్వాలి. కొంత మంది అంటారు మామూలుగా అయితే మేము సంతోషంగా ఉంటాము. కానీ కర్మయోగీ జీవితంలో కొంచెం కర్మలో తేడా వస్తుందని. కర్మలోతేడా రాకూడదు. కర్మ చేస్తూ కూడా నేను కర్మయోగి గోల్డ్ ఆత్మను, శరీరాన్ని నడిపించే శరీరానికి కూడా యజమానిని అనే అటెన్షన్ సదా ఉంటాలి. కావున ప్రతీ క్షణం కర్మ చేసినా, చేయకపోయినా కానీ నేను కర్మ చేయించే ఆత్మను, ఎటువంటి ఆత్మను? బాబాకు అతి ప్రియమైన సంతానాన్ని, పరమాత్మకు ప్రియమైన వాడిని, యజమానిగా అయి, ఈశరీరాన్ని నడిపించే వారిని. ఇలా సదా హృదయంలో బాబా స్మృతి నిండి ఉండాలి. కావున కర్మయోగీ అయి కర్మలు చేస్తున్నానని ప్రతీ ఒక్కరు స్వయాన్ని పరిశీలించుకోండి. కర్మయోగి అయితే యోగం బాబాతో ఉంటుంది. అప్పుడు బాబా ' సదా ఫాలో ఫాదర్' అని చెప్తారు. తండ్రి సదా తోడుగా ఉన్నప్పుడు మరి గ్రూపు ఏం చేస్తుంది? ఇప్పుడు మీమీ స్థానాలకు వెళ్లి మీ ముఖంతో ఎంతో సంతోషమయ ముఖాన్ని అనుభవం చేయించండి ఎందుకంటే ఈ నాడు ప్రపంచంలో సంతోషం తగ్గిపోతూ ఉంది. మీ ముఖం వారికి సంతోషం అనుభవం చేయించాలి. మున్ముందు దు:ఖం, అశాంతి పెరగవలసి ఉంటుంది. ఇంత వినడానికి, కోర్సు తీసుకోవడానికి సమయం లభించదు కానీ మీ ముఖం వారికి సంతోషాన్ని అనుభవం చేయించాలి. వీలవుతుంది కదా? వీలవుతుందా? చేతులెత్తండి. అనేక స్థానాల నుంచి వచ్చిన ప్రతీ ఒక్కరు సంతోషాన్ని పంచాలనే లక్ష్యాన్ని పెట్టుకోండి. సదా సంతోషం, అప్పుడప్పుడు కాదు, ఎందుకంటే సంతోషం యొక్క విశేషత ఏమిటంటే ఇతర ఏ వస్తువైనా ఇతరులకు ఇస్తే మీవద్ద అది తగ్గిపోతుంది. మీ వద్ద రెండు వస్తువులున్నాయి. ఒకటి ఇచ్చేస్తే ఒకటి తగ్గినట్లే కదా? కానీ పూర్తి ప్రపంచంలో ఒక వేళ సంతోషాన్ని ఇస్తే అది తగ్గుతుందా? లేక పెరుగుతుందా? ఇటువంటి సంతోషం మీ వద్ద ఉంది. కావున ఇప్పుడు అన్ని ఆత్మలకు సంతోషాన్ని పంచండి. [illegible] మీకు

Created by Universal Document Converter

పెరుగుతుంది. వారికి పెరుగుతుంది.

మరి ఈ రోజు విశేషంగా ఈ పనిని గుర్తుంచుకోండి –సంతోషాన్ని పంచాలి, ఒకవేళ మీవద్ద సంతోషం లేదు. ఏదో ఒక కారణంగా సంతోషం పోయింది అనుకుంటే అప్పుడు మీరు బాబా నుంచి సంతోషం తీసుకుని మీరు కూడా సంతోషంగా ఉండండి, ఇతరులకు కూడా సంతోషాన్ని ఇవ్వండి. మరి ఇప్పుడు అందరూ ఏం చేస్తారు? ఇంతకు ముందు కూడా చెప్పాను. తీవ్ర పురుషార్థిగా అవ్వండి నడుస్తున్నాము అనుకోకండి ఎగరండి. మరొక విషయం బాప్‌దాదా అటెన్షన్ ఇప్పించి ఉన్నారు అప్పుడప్పుడు అనే మాటను సమాప్తి చేయండి. సంతోషం ఉంది అటారు కానీ, అప్పుడప్పుడు సమాప్తి అయిపోతుంది. ఇప్పుడు అప్పుడప్పుడు అనే మాటను సదాకాలానికి ఇక్కడ వదిలి వెళ్లండి. వదిలిపెట్టగలరా? వదులుతారా? చేతులెత్తండి, వదులుతారా? బాప్‌దాదా పిల్లలందరికీ ఇప్పటి నుంచే సదా సంతోషంగా ఉండేందుకు అభినందనలు ఇస్తున్నారు. మళ్లీ అప్పుడుప్పుడు అనే మాట వద్దు, సదా సంతోషంగా ఉండండి, మరి అందరూ సంతోషంగా ఉన్నారా? సదా సంతోషంగా ఉంటాము అనే ధైర్యం ఉందా? అప్పుడప్పుడు వచ్చే కొంచెం దు:ఖం, అశాంతి తీసుకువెళ్లము అని ఎవరైనా అంటే, అంత ధైర్మం ఉంటే రెండు చేతులెత్తండి, బాప్‌దాదా చాలా చాలా సంతోషిస్తున్నారు. పిల్లల ధైర్యం,తండ్రి సహాయం తప్పక ఉంటుంది. మరి చాలా పెద్ద జోన్ వచ్చింది కదా, బాప్‌దాదా కూడా చూసి సంతోషిస్తున్నారు. కొంచెం కష్టమైంది కానీ వచ్చేసారు కదా? బాప్‌దాదాకు కూడా పిల్లలను కలసి చాలా సంతోషంగా ఉంది. బాప్‌దాదా సదా ఓహో పిల్లలు ఓహో పిల్లలు అనే పాట పాడుతుంటారు. ఇప్పుడు ఒక్కొక్క జోన్ వారు లేవండి.

తమిళనాడు జోన్– తమిళనాడుకు బాప్‌దాదా విశేష వరదానాన్ని ఇస్తున్నారు. సదా ఏ కార్యం చేస్తున్నా కానీ ఆ కార్యం చేసే ముందు బాబానుంచి కార్యసఫలత కోసం స్పెషల్ వరదానాన్ని తీసుకుని బాప్‌దాదా యొక్క వరదానీగా అయి ఆ కార్యాన్ని చేయండి. అప్పుడు సఫలత మీ జన్మసిద్ధి అధికారమవుతుంది. కార్యం చేసిన తరువాత చేయడం కాదు ముందు వరదానం తీసుకుని తరువాత కార్యం చేసినట్లయితే సఫలత మీవెంటే ఉంటుంది. బాగుంది మెజారిటీ జోన్‌లు సేవలో మంచి ఉత్సాహ, ఉల్లాసాలతో ముందుకు వెళ్లడాన్ని బాప్‌దాదా చూసారు. సేవలో ఎంత బిజీగా ఉంటారో, అంత సమయం శక్తి లభించడం వలన నిర్విఘ్నంగా ఉంటారు. ఒక వేళ ఏదైనా విఘ్నాలు వచ్చినా కానీ విజయులుగా అయి పక్కకునెట్టేస్తారు. అన్ని జోన్‌ల పురుషార్థం మంచిగా చేస్తున్నాయి. ప్రతీ జోన్ లక్ష్యం చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. మరియు సదా సంతోషపరుస్తూ ఉంటారు. సరేనా?

నేపాల్ – బాప్‌దాదా ఈ జోన్ రిజల్ట్‌ని చూసి కూడా సంతోషిస్తున్నారు. సేవా ఉల్లాసం బాగుంది. అందువలన బాప్‌దాదా సదాకాలికంగా సహయోగాన్ని ఇచ్చేటందుకు ముందుకు వెళ్ళేటందుకు వరదానిగా అయ్యేటందుకు అభినందనలు ఇస్తున్నారు. వృద్ధి చెందుతూ ఉండండి, వృద్ధి చేయండి. బాప్‌దాదా సదా తోడుగా ఉన్నారు. అందరూ సంతోషంగా ఉన్నారా? ఉన్నారా? మంచిది. వృద్ధి ఉంది, ఇంకా వృద్ధి జరుగుతుంది.

బెంగాల్, బీహార్, ఒరిస్సా, అస్సాం – ఈ జోన్ కూడా సేవ చేయటంలో మరియు విద్యార్థులను పెంచడంలో మంచిగా ముందుకి వెళ్తుంది. బాప్‌దాదా [illegible] – మీరికి విశేషంగా

Created by Universal Document Converter

ధైర్యం యొక్క వరదానం ఉంది. ధైర్యం ఉన్న కారణంగా తండ్రి సహాయం కూడా ఉంది మరియు ఇక ముందు కూడా ఉంటుంది. బాప్‌దాదా సంతోషిస్తున్నారు, అంతేకాక సదా అమృతవేళ అంతా చుట్టి వస్తారు సేవాకేంద్రాల స్థానాలు మంచి వృద్ధిని పొందే పద్ధతిని బాప్‌దాదా చూశారు.

స్పార్క్, బిజినెస్, స్పోర్ట్స్, ఎడ్యుకేషన్, మీడియా వింగ్స్ మీటింగ్ – హాలులో సగంమంది వీరే కనిపిస్తున్నారు. అందరు చేతులెత్తండి. చూడండి, ఎంతమంది ఉన్నారో! హాలులో సగం మంది మీరే ఉన్నారు. మంచిది. ప్రతీ వింగ్‌లో ఉత్సాహ ఉల్లాసాలు ఉన్నాయి. బాప్‌దాదా చూశారు – ఉత్సాహ ఉల్లాసాల కారణంగా మంచి మంచి సేవా అవకాశాలను కూడా తీసుకుంటున్నారు. కానీ బాప్‌దాదా చెప్పిన ఒక విషయం ఇంకా చేయాల్సి ఉంది. ప్రతి వింగ్ వారు ఇప్పటి వరకు తయారుచేసిన ముఖ్యులను, నిమిత్తులను, మంచి మంచి సహయోగులను, వారి జాబితాను ముందు పంపండి. ఇంగ్ స్థాపన అయినప్పటి నుండి ఇప్పటి వరకు ఎంతమంది మరియు ఎవరెవరు నిమిత్తమయ్యారు అనే జాబితాను ఇప్పుడు ముందుగా పంపండి. తర్వాత వారందరి సంఘటన చేస్తాం. ఎవరెవరు తయారయ్యారు, ఏ గ్రూపు పెద్దగా ఉంది, భిన్న భిన్న వృత్తుల వారి జాబితా తయారుచేయండి. తర్వాత వేరు చేస్తాం కానీ మొదట జాబితా పంపండి. ప్రతి ఒక్కరు ఎంతమంది రెగ్యులర్ స్టూడెంట్లను తయారుచేశారు, సంప్రదింపుల్లో ఉన్నవారిని ఎంతమంది తయారుచేశారు, ఎంతమంది సహయోగులను తయారుచేశారు ఈ జాబితా ప్రతి వింగ్ నుండి రావాలి. సహయోగులే తయారై ఉండి ఉండవచ్చు కానీ ఆ సహయోగుల జాబితా రావాలి. అప్పుడు జోన్ రిజల్ట్ అందరికీ తెలుస్తుంది. బాగుంది కదా! చేస్తారా? జాబితా వ్రాయవలసి ఉంటుంది. ఆ తర్వాత మీకు కార్యక్రమం లభిస్తుంది ఎందుకంటే శ్రమ చేస్తున్నారు కదా! వింగ్ వారు తమ తమ సబ్జెక్టుల సేవ బాగా చేస్తూ ఉండటాన్ని బాప్‌దాదా చూశారు. రిజల్టు కూడా బావుంది, బాప్‌దాదా సంతోషిస్తున్నారు. చాలా బాగుంది, మంచిగా ఉంటుంది మరియు మీ రిజల్ట్ చూసి ఇతరులు కూడా ముందుకి వస్తారు. అందరు చాలా–చాలా ప్రియస్మృతులను స్వీకరించగలరు.

డబల్ విదేశీయులు – ఇప్పుడు డబల్ విదేశీయుల చాలా మంచి సంఘటన కనిపిస్తుంది. విదేశీయులను చూసి బాప్‌దాదా తన టైటిల్‌ని రుజువు చేశారని విశేషంగా సంతోషిస్తారు. ఎందుకంటే భారతదేశ సేవయే చేసినంత వరకు విశ్వసేవాధారి అనే టైటిల్ అనలేము కదా కానీ విదేశీ సేవ కారణంగా విశ్వ సేవాధారి అనే బాబా పేరు రుజువు అయ్యింది. మెజారిటీ విదేశీయులలోని ఒక విశేషత బాప్‌దాదాకి నచ్చింది. అదేమిటంటే ఒకప్పుడు వారు తమ సంస్కృతిని మార్చుకోవటం చాలా కష్టంగా భావించేవారు కానీ ఇప్పటి రిజల్ట్ ప్రకారంగా అందరూ బ్రాహ్మణ సంస్కృతికి అలవాటుపడ్డారు. పరివర్తనాశక్తిని బాగా చూపించారు. అందువలన బాప్‌దాదా డబల్ విదేశీ స్థానాలలోని పిల్లలందరికీ శుభాకాంక్షలు ఇస్తున్నారు.

నలువైపుల ఉన్న విదేశీయులు తమ తమ స్థానాలలో సేవను కూడా పెంచుతున్నారు. చిన్న చిన్న స్థానాల వైపు కూడా ధ్యాస పెడుతున్నారు. స్వ ఉన్నతిపై కూడా ధ్యాస ఉంది. పరస్పరం కలుసుకుని కార్యక్రమం తయారుచేస్తారు, మధువనంలో మీటింగ్ పెట్టుకుంటారు, ఇది బాప్‌దాదాకి ఇష్టమనిపిస్తుంది. ఇప్పుడు కూడా ఇంతమంది వచ్చారు, ఒకొక్కరినీ చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. బాబాతో కలిసి ఇతర బ్రాహ్మణులందరూ కూడా ఓహో డబుల్ పురుషార్థులు

Created by Universal Document Converter

ఓహో అనే పాట పాడుతున్నారు. బాప్‌దాదా సంతుష్టంగా ఉన్నారు. సంతుష్టమణులైన మీరు కూడా ముందుకి వెళ్తున్నారు, వెళ్తూ ఉంటారు. ఓం శాంతి.

ఇప్పుడు వచ్చిన సంఘటన ప్లానింగ్ బాగా చేస్తున్నారు. తమ స్థితి మరియు సేవా వృద్ధి యొక్క రెండింటి ప్లాన్లు బాప్‌దాదా దగ్గర ఉన్నాయి. ధ్యాస ఉంది మరియు ముందుకి వెళ్ళాలనే ఉత్సాహము కూడా ఉంది. కనుక బాప్‌దాదాకి సంతోషం, సంతోషం, సంతోషం. మంచిది.

నలువైపుల ఉన్న పిల్లలు ఇండియా వారైనా, విదేశాలవారు అయినా నలువైపుల ఉన్న పిల్లలు ఎంతో ఉత్సాహ ఉల్లాసాలతో, సమయం యొక్క మార్పు ఉన్నప్పటికీ ప్రేమతో కలుసుకుంటూ ఉన్నారు. సమయం తేడా ఉన్నప్పటికీ ఉత్సాహంగా వస్తున్నారు అందువలన బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ఉన్నతి కూడా ఉంది మరియు ఉన్నతి జరుగుతూ ఉంటుంది – ఈ వరదానాన్ని బాప్‌దాదా ఇస్తున్నారు. మంచి సేవ చేస్తున్నారు. జానకీ బిడ్డ నిమిత్తంగా ఉన్నారు. మంచి ధ్యాస పెడ్తున్నారు. తోడుగా ఎవరైతే నిమిత్తమై ఉన్నారో వారు కూడా ఏమీ తక్కువగా లేరు. ఇది బాప్‌దాదా చూశారు. మరి ఎవరైతే నిమిత్తంగా ఉన్నారో వారందరికీ విశేష ప్రియస్మృతులను బాప్‌దాదా ఇస్తున్నారు, ఇంకా లభిస్తూ ఉంటాయి కూడా.

రతన్‌మోహినీ దాదీతో – మీరు భాద్యతగా చేస్తున్నారు, అందుకు ప్రతిఫలం త్వరగా లభిస్తుంది. బాప్‌దాదా సంతోషిస్తున్నారు.

జానకీ దాదీతో – అంతా చేస్తున్నారు. (గుల్జార్ దాదీ మంచివారు) మీరు పరస్పరం మంచి స్నేహితులు.

మోహినీ అక్కయ్య – శుభాకాంక్షలు (ఈసారి పరిగెత్తుకుంటూ వస్తాను) జరుగుతుంది. పెద్ద విషయం ఏమీ కాదు. (బాప్‌దాదాకు పుష్పగుచ్ఛాన్ని ఇచ్చారు). మేము మీకిస్తాము.

నిర్మలశాంత దాదీతో– చాలా బాగా నవ్వుతారు. సేవాబలాన్ని మరియు మీ పురుషార్థ ఫలాన్ని తింటున్నారు. బాగా చేస్తున్నారు. జోన్ చూశారా, జోన్‌ని కలిసారా! జోన్‌తో కలవండి.

డా॥గుప్తా గారితో – మంచిది, సేవ అంటే మేవా, సేవ కాదు మేవా.

నిర్వైర్ అన్నయ్యతో – అద్భుతం చేశారు, మీ ధైర్యం తండ్రి సహాయం. మంచిది.

బ్రిజ్‌మోహన్ అన్నయ్య – (ఢిల్లీలో చాలా పెద్ద ప్రోగ్రాము చేస్తున్నాము, ఇద్దరు దాదీలు రావాలని మేము కోరుకుంటున్నాము, ఆ సమయంలో తుఫాను వస్తుందని సమాచారం, మేము టెంట్లు వేస్తున్నాము) సాక్షి అయ్యి డ్రామాను చూడండి, అందరూ నిశ్చింతగా ఉండండి. ఏది జరిగేదుందో అది జరుగుతుంది. కానీ మీరు క్షేమంగా ఉండండి. ముందు నుండే తెలుసు కదా మరి దాని అనుసారంగా ఏర్పాట్లు చేసుకోండి. (శాంతి అక్కయ్య అనారోగ్యంతో ఉన్నారు, వారు తమ స్మృతిని పంపారు) వారికి విశేషంగా బాప్‌దాదా తరఫున ప్రియస్మృతులను ఇవ్వండి. (రుక్మిణి దాదీ కూడా స్మృతిని ఇచ్చారు) ఢిల్లీలో బాగా సేవ చేశారు, వారికి కూడా స్మృతిని ఇవ్వండి. (ఆశా సోదరి మరియు ఇతర తోటి సోదరీలు చాలా బాగా సేవ చేస్తున్నారు) సేవలో ఉత్సాహమైతే అందరిలో చాలా బాగా ఉంది. అందరూ కలిసి ఉన్నారు. దీనికి శుభాకాంక్షలు. (పెద్ద ప్రోగ్రాము కోసం ప్రేరణ) ఎవరు వచ్చినా వారు ఏదొకటి తీసుకునివెళ్ళాలి – ఇదే ప్రేరణ. ఏమి తీసుకువెళ్ళాలి? వాతావరణం నుండి శాంతి తరంగాలు, ముందుకి వెళ్ళాలన్న తరంగాలు తీసుకువెళ్ళాలి. వింటున్నారు,మంచిగా అనిపిస్తుంది కానీ మంచిగా అవ్వాలనే ప్రేరణను తీసుకునివెళ్ళాలి. ఈ

Created by Universal Document Converter

ప్రయత్నం చేయండి.
రమేష్ అన్నయ్యతో - మీ సేవ గురించి కూడా బాప్‌దాదా వింటారు, బాగా చేస్తున్నారు, చేస్తూ ఉంటారు. ఏ ప్లాన్ అయితే చేస్తున్నారో అది ప్రాక్టికల్‌లో చేస్తూ చేస్తూ వృద్ధి జరుగుతుంది.
బాప్‌దాదా అందరికీ ప్రియస్మృతులు ఇస్తున్నారు. అందరికీ అందించండి. మంచిది. బాప్‌దాదా చూశారు - సేవాఉల్లాసం నలువైపుల బాగా ఉంది. ఏ ప్రోగ్రాము జరిగినా దాని ద్వారా వారసులు తయారవ్వాలి, సహయోగులు తయారవ్వాలి మరియు వారిని కనెక్షన్‌లో పెట్టుకుని ముందుకి తీసుకువెళ్తూ ఉండండి. ముందుకి వెళ్తారు.
భూపాల్ అన్నయ్యతో - అంతా మంచిగా జరుగుతుంది.
మృత్యుంజయ అన్నయ్య బాప్‌దాదాకు భూపాల్ వైస్ చాన్సలర్ అక్కడ యూనివర్శిటీలో వాల్యూ ఎడ్యుకేషన్ ప్రారంభించడంలో మెమొరాండంపై సంతకం చేశారని వివరించారు - మంచి ఉత్సాహ ఉల్లాసాలు చూపించారు, బాప్‌దాదా కూడా విన్నారు, దీనికి ముందుగానే శుభాకాంక్షలు ఇస్తున్నారు. అనేక ఆత్మల కళ్యాణం జరుగుతుంది.
బాప్‌దాదా అకోలా సెంటర్‌ను బటన్ నొక్కి ప్రారంభించారు - అందరి ఉల్లాసం చాలా బాగుంది. ఎక్కడ ఉత్సాహ ఉల్లాసాలు ఉంటాయో అక్కడ వృద్ధి తప్పకుండా జరుగుతుంది.
వసతిసౌకర్యం సేవాధారి సోదరులతో - చాలా బాగా సంభాళించారు, అందరూ సంతుష్టంగా ఉన్నారు. ఎవరి నుండీ ఫిర్యాదు లేదు. ఈ శ్రద్ధ బాగా ఉంచారు. దీనికి శుభాకాంక్షలు.
కుంజ్‌దాదీ అనారోగ్యంతో ఉన్నారు, అహ్మదాబాద్‌లో ఉన్నారు - వారికి విశేషంగా బాప్‌దాదా తరపున టోలీ పంపండి. ధైర్యం గలవారు, తండ్రి సహాయం కూడా ఉంది. ముందు కొంచెం దూరదూరంగా ఉన్నకారణంగా పెరిగింది. సంభాళించేవారు అంత తెలివైనవారు కాదు, ఇప్పుడు ఇక్కడకు (అహ్మదాబాద్) వచ్చారు కదా, బాగైపోతారు.
నీహా అక్కయ్యతో - (అందరికీ చాలా ప్రేమతో సేవ చేస్తారు) మీ సేవతో బాప్‌దాదా కూడా సంతుష్టంగా ఉన్నారు. స్వయాన్ని సంతుష్టమణిగా భావించండి, మీ టైటిల్ సంతుష్టమణి.

బ్రహ్మాబాబా సమానంగా ఫరిస్తా స్థితిలో ఉండి మీ సంతోషవంతమైన ముఖంతో అందరికీ సంతోషాన్ని అనుభవం చేయించండి, మిగిలి ఉన్న వ్యర్థ సంకల్పాలను ఈ జన్మదిన కానుకగా బాబాకు ఇచ్చేయండి.....03-03-13

ఈరోజు బాప్‌దాదా పిల్లలకు తమ జన్మదిన శుభాకాంక్షలు ఇస్తున్నారు. తండ్రి మరియు పిల్లల జన్మదినం యొక్క సంతోషం పిల్లల ప్రతి ఒక్కరి నయనాలలో కనిపిస్తుంది. ఈనాటి ఈ జయంతి చాలా అతీతమైనది మరియు ప్రియమైనది. ఈ అద్భుతమైన జయంతి తండ్రి మరియు పిల్లలది. ఎందుకంటే బాబా వచ్చింది యజ్ఞాన్ని రచించడానికి ఆ యజ్ఞంలో బ్రాహ్మణులే కావాలి అందుకే తండ్రి మరియు పిల్లలు ఇద్దరి జయంతి ఇది. ఈ జయంతి విశ్వపరివర్తనా జయంతి. కనుక తండ్రి పిల్లలకు ప్రేమతో శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఎందుకంటే ఈ జయంతి విశ్వపరివర్తనా జయంతి. విశ్వంలో ఏదైతే అంధకారం ఉందో ఆ అంధకారాన్ని వెలుగులోకి మార్చవలసిందే అని మొట్టమొదట పిల్లలు తండ్రితో కలిసి ప్రతిజ్ఞ చేశారు.

బాప్‌దాదా పిల్లలు ప్రతి ఒక్కరి మస్తకంలో మెరుస్తున్న ప్రకాశాన్ని చూస్తున్నారు. ఈ
Created by Universal Document Converter

ప్రకాశాన్ని సర్వాత్మలకు కూడా ప్రకాశాన్నిచ్చి ఈ విశ్వాన్ని అంధకారం నుండి వెలుగులోకి తీసుకువస్తుంది. పిల్లలు ప్రతీ ఒక్కరు తమ ముఖంతో ఆత్మలను ప్రకాశవంతంగా చేసి ఈ జీవితంలో సదా సంతోషంగా ఉండే సందేశాన్ని ఇవ్వాలని బాప్‌దాదా ఈరోజు పిల్లలందరి నుండి ఆశిస్తున్నారు. ఈరోజు బాప్‌దాదా అందరి నుండి ఇదే కోరుకుంటున్నారు. ప్రతీ ఒక్క ఆత్మకు సుఖశాంతులు అనుభవం అవ్వాలి. పిల్లలు ప్రతీ ఒక్కరు ఫరిస్తా అయ్యి విశ్వంలో కూడా ఫరిస్తా స్థితిని అనుభవం చేయించాలి.

మరి ఈరోజు మీరందరు తండ్రి యొక్క జన్మదినాన్ని జరుపుకునేటందుకు వచ్చారా లేక మీ జన్మదినాన్ని జరుపుకునేటందుకు వచ్చారా? ఎందుకంటే కలిసి ఉన్నాము, కలిసి వెళ్తాము మరియు కలిసి రాజ్యంలోకి వస్తాము అని బాబా ప్రతిజ్ఞ చేశారు. ఈరోజు అమృతవేళ పిల్లలందరికీ ఒక డైమండ్ మాట చెప్పాను, వజ్రం లాంటి ఆ మాట – "నా బాబా". వజ్రంలాంటి ఈ మాటను అందరు నోట్ చేసుకున్నారు. ఏమి జరిగినా కానీ నా బాబా, మధురమైన బాబా, ప్రియమైన బాబా అని గుర్తు వస్తే దు:ఖాలన్నీ సుఖంలోకి మారిపోతాయి. ఈరోజు పిల్లలు ప్రతీ ఒక్కరూ బాబా సమానంగా ఫరిస్తా రూపంలో ఉండే శ్రేష్ఠ సంకల్పం చేయవలసిందే. మరియు ఈరోజు విశేషంగా బాబాకి శుభాకాంక్షలు చెప్పడానికి వచ్చారా లేక తీసుకోవడానికి వచ్చారా? బర్త్‌డేకి బహుమతి కూడా ఇవ్వటం జరుగుతుంది మరి అయితే బాప్‌దాదా ఈరోజు పిల్లలైన మీ అందరి నుండి ఏ బహుమతి తీసుకోవాలని అనుకుంటున్నారు. ఈరోజు మీలో మిగిలి ఉన్న వ్యర్ధ సంకల్పాలను బాబాకు బహుమతిగా ఇచ్చేయండి. ఎందుకంటే వ్యర్ధ సంకల్పాలు సమయాన్ని చాలా వృధా చేస్తాయి. ఈ బహుమతిని ఇవ్వగలరా? ఇవ్వగలరా! ఇవ్వగలం అని అనుకుంటే చేతులెత్తండి. ఎందుకంటే వ్యర్ధ సంకల్పాలు సమయాన్ని చాలా వృధా చేస్తాయి. సంతోషాన్ని అనుభవం చేయనివ్వవు. పిల్లలందరి ముఖం ఎంత సంతోషవంతంగా ఉండాలంటే ఎవరు మీ ముఖాన్ని చూసినా మీలా అవ్వాలనే ప్రేరణ వారికి కలగాలి. బాప్‌దాదా ఇదే కోరుకుంటున్నారు.

కనుక ఈరోజు ఈ సంకల్పం చేయండి, సదా మా ముఖం బ్రహ్మాబాబా ముఖం వలె ఫరిస్తా సమానంగా కనిపించాలి. ఎన్ని భాద్యతలు ఉన్నప్పటికీ సదా ముఖం ఫరిస్తా రూపంగానే కనిపించేది. పిల్లలు ప్రతీ ఒక్కరు ఫరిస్తా రూపంగా అవ్వడానికి బ్రహ్మాబాబాను అనుసరించాలి అని బాబా కోరుకుంటున్నారు. ఏ కర్మ చేసినా కానీ బ్రహ్మాబాబా ఈ కర్మ చేశారా అని పరిశీలించుకోండి. మరి ఈరోజు విశేషంగా బ్రహ్మాబాబా అందరికీ డైమండ్ బహుమతిని ఇస్తున్నారు – "నా బాబా, మధురమైన బాబా, ప్రియమైన బాబా". ఈరోజు నుండి ప్రతి అడుగు బ్రహ్మాబాబాని అనుసరించాలి. సదా ప్రకాశిస్తున్న ముఖం. ఇప్పుడు ఒక్క సెకనులో స్వయాన్ని బ్రహ్మాబాబా సమానంగా నిశ్చింతా చక్రవర్తిగా తయారుచేసుకోగలరా? చేసుకోగలరా! ఇప్పుడు అందరు స్వయాన్ని నిశ్చింతా చక్రవర్తి స్థితిలో స్థితులు చేసుకుని అనుభవం చేసి చూడండి. నిశ్చింతగా ఉన్నారా? లేక ఇప్పుడు ఏదైనా చింత ఉందా? ఎవరైతే నిశ్చింతా చక్రవర్తి స్థితిని అనుభవం చేశారో వారు చేతులెత్తండి. (అందరు చేతులెత్తారు) చాలా మంచిది. ఏ అడుగు వేసినా అది బ్రహ్మాబాబాను అనుసరించేలా ఉందా అనే లక్ష్యం పెట్టుకోండి. ఎన్ని కార్యవ్యవహారాలు ఉన్నా కానీ బ్రహ్మాబాబా సదా ఫరిస్తా రూపంలోనే ఉన్నారు. బ్రహ్మాబాబాకి ఉన్నంత భాద్యత, ఎలా అయితే బ్రహ్మాబాబా అతీతంగా మరియు ప్రియంగా అయ్యి చూపించారో అలా అవ్వండి. మరి ఈరోజు ఏ సూచన

Created by Universal Document Converter

ఇస్తున్నారు? సదా అతీతం మరియు సర్వులకు ప్రియం.

బాప్‌దాదా పిల్లలందరికీ ఈరోజు కోసం చాలా చాలా శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఏ కర్మ చేసినా ఆ అడుగు బ్రహ్మాబాబాను అనుసరించేలా ఉంటుంది. సంతోషంగా ఉంటాము మరియు సంతోషాన్ని పంచుతాము అని ఈరోజు అందరు శ్రేష్ఠ సంకల్పం చేయండి. ఈరోజు బాప్‌దాదా ఈ అతీతమైన మరియు ప్రియమైన జయంతి యొక్క బహుమతిని అందరికీ ఇస్తున్నారు. సదా బ్రహ్మాబాబా సమానంగా ఫరిస్తా భవ! మంచిది.

ఈరోజు ఏ జోన్ వచ్చింది. (సేవాఅవకాశం ఇండోర్ మరియు భోపాల్ జోన్ వారిది)

ఇండోర్ జోన్ – ప్రతీ జోన్ మంచి వృద్ధి పొందుతున్నారు మరియు అందరు పురుషార్థంలో ముమ్ముందుకి వెళ్తున్నారు. బాప్‌దాదా చూశారు. కనుక పురుషార్థంలో పొందుతున్న సఫలతకు బాప్‌దాదా అన్ని జోన్లకు శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఇలాగే ముందుకి వెళ్తూ ఉంటారు. బాప్‌దాదా ముందుగానే వరదానం ఇస్తున్నారు. బాగుంది. బాప్‌దాదా పిల్లల ధైర్యం చూసి సంతోషిస్తున్నారు. ఇప్పుడు కూడా బాప్‌దాదా యొక్క స్నేహంలో ముందుకి వెళ్తూ ఉంటారు. ఇది కూడా బాప్‌దాదా స్నేహం మరియు దాంతో పాటు వరదానం కూడా – ముందుకి వెళ్తూ ఉంటారు, ముందుకి తీసుకువెళ్తూ ఉంటారు. ఈరోజుల్లో ప్రతీ ఒక్కరికీ మనస్సులో ముమ్ముందుకి వెళ్ళాలనే సంకల్పం ఉండడాన్ని బాప్‌దాదా చూశారు. ముమ్ముందుకి వెళ్ళాలి మరియు వెళ్తున్నారు కూడా. దానికి శు భాకాంక్షలు. అంతే కదా! టీచర్లు. టీచర్లు చేతులెత్తండి. వాహ్. బావుంది. సదా మీ ధైర్యానికి బాప్‌దాదా సహాయం ఉంటుంది. మంచి ధైర్యం చేశారు కదా! మంచి మంచి బాబా పిల్లలను తయారుచేశారు. మరియు సదా ముందుకి తీసుకువెళ్తూ ఉంటారు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు, చూడండి క్లాసులో సగం ఒక్క జోన్‌వారే కనిపిస్తున్నారు.

భోపాల్ జోన్ – మంచిది, ధైర్యాన్ని బాగా ఉంచారు. అన్ని జోన్‌ల నుండి వచ్చిన పిల్లలకు బాప్‌దాదా ప్రత్యేక శుభాకాంక్షలు ఇస్తున్నారు. రెండు జోన్‌లు మంచి ధైర్యం పెట్టుకున్నారు. అది చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. మంచిది. ఇక్కడి హెడ్ చేయి ఎత్తండి. చాలా బాగా వృద్ధి చేస్తున్నారు ఇంకా వృద్ధి అవుతూ ఉంటారు. ధైర్యానికి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. సేవ కూడా పెరుగుతూ ఉంది. ఉత్సాహ ఉల్లాసాలు కూడా పెరుగుతున్నాయి. బాప్‌దాదా రెండు జోన్‌లతో సంతోషంగా ఉన్నారు. అద్భుతం చేసే చూపిస్తారు, చూపిస్తున్నారు. చూపిస్తారు కూడా. బాప్‌దాదా సంతోషిస్తున్నారు. మంచిది. టీచర్లు చేతులెత్తండి. మంచిది. జెండాలు ఊపుతున్నారు. ఊపండి. మంచిగా అనిపిస్తుంది. విభిన్నంగా చేస్తే మంచిగా అనిపిస్తుంది. అందరి జెండాలు బాగా ఎగురుతున్నాయి, ఎగురుతూ ఉంటాయి. మంచిది. పాండవులు కూడా తక్కువేమీ కాదు. పాండవులు చేతులెత్తండి. చాలా మంచిది. ధైర్యవంతులైన పిల్లలకు బాబా సహాయం ఇస్తూనే ఉ ంటారు.

70 దేశాల నుండి డబల్ విదేశీ అన్నయ్యలు, అక్కయ్యలు వచ్చారు – బాప్‌దాదా డబల్ విదేశీయులకు బదులుగా ఏ టైటిల్ ఇచ్చారు. డబల్ పురుషార్థి. రిజల్ట్‌లో కూడా ఇప్పుడు పురుషార్థం వైపు, సేవ వైపు ధ్యాస బాగా పెరుగుతూ ఉండడాన్ని బాప్‌దాదా చూశారు. డబల్ విదేశీ పిల్లలను చూసి డబల్ సంతోషం అవుతున్నారు. ఎందుకంటే మొదట్లో విదేశీయులు వచ్చినప్పుడు సంస్కృతి వైపు ధ్యాస వెళ్ళేది. ఇది ఇండియావాళ్ళది, ఇది విదేశీయులది అని ఉండేది. కానీ బాప్‌దాదా

Created by Universal Document Converter

చూశారు - ఇప్పుడు అందరూ ఒకే బ్రాహ్మణ సంస్కృతిలో నడుస్తున్నారు. ఎంత సహజంగా నడుస్తున్నారంటే, అందుకు బాప్‌దాదా అభినందనలు తెలుపుతున్నారు. ఓహో పిల్లలూ ఓహో!! పరివర్తనలో అద్భుతాన్ని చూపిస్తున్నారు. ఇక ముందు కూడా చూపిస్తూ ఉంటారు. ఈ భవిష్యత్తుని కూడా బాప్‌దాదా చూస్తున్నారు. ఇప్పుడైతే అద్భుతం. బాప్‌దాదా చూసిన సేవాప్లాన్, ఏదైతే కలిసి చేశారో అది చాలా బాగా చేస్తున్నారు. పురుషార్థం, ప్లాను మరియు రిజల్ట్ చూసి బాప్‌దాదా చాలా చాలా చాలా సంతోషిస్తున్నారు. స్వయం మరియు సేవ రెండింటిపై అటెంక్షన్ ఇచ్చే కార్యక్రమాలు మంచిగా చేస్తూ ఉండటాన్ని బాప్‌దాదా చూశారు. బాప్‌దాదాకి అంతా తెలుస్తుంది. అందువలనే విదేశీయులకు పురుషార్థపు ప్లాన్ మరియు దానిని ప్రాక్టికల్‌లోకి తీసుకువస్తున్నందుకు బాప్‌దాదా చాలా చాలా శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఎందుకంటే డబల్ విదేశీయులతో మధువనం కూడా చాలా కళకళలాడుతుంది. కనుక విశేషంగా పురుషార్థం మరియు సేవ రెండింటికీ బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు. ముందుకి వెళ్ళడాన్ని కూడా చూస్తున్నారు. ముందుకి వెళ్తూ ఉంటారు, ముందుకి తీసుకువెళ్తూ ఉంటారు.

ఈరోజు బాప్‌దాదా మధువన నివాసీయులు, క్రింద ఉండేవారు కావచ్చు, పైన ఉండేవారు కావచ్చు, అందరూ చాలా గుర్తు వస్తున్నారు. అందరూ మెజారిటీ మనస్ఫూర్తిగా శ్రమ చేయడాన్ని బాప్‌దాదా చూశారు. మనస్సుతో చేసేవారికి మనోభిరాముని చాలా చాలా శుభాకాంక్షలు. మంచిది. మధువనం వారు లేవండి. క్రింద ఉండేవారు అయినా కానీ, పైన ఉండేవారు అయినా కానీ అందరూ లేవండి. ఈరోజు బాప్‌దాదా ప్రతీ ఒక్కరికీ పేరుపేరున శుభాకాంక్షలు ఇస్తున్నారని ప్రతీ మధువన నివాసి అనుభవం చేయండి. ఇక ముందు కూడా శుభాకాంక్షలు తీసుకుంటూ ఉంటారు. ఇది కూడా బాప్‌దాదాకి చాలా నమ్మకం ఉంది. శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు.

(జానకీ దాదీతో) మధువనం వారే కదా! వీరైతే వెళ్ళి వస్తూ ఉంటారు కానీ మధువన నివాసియే కదా! బావుంది. బాప్‌దాదా చూశారు - ముగ్గురు దాదీలు ఎంతో మంచి ధ్యాసతో సేవలో నడుస్తున్నారు. నడవడమేమిటి పరిగెత్తుతున్నారు. ఒకొక్క పాండవుడు, ఒకొక్క సోదరి తమ కోసం ప్రత్యేక శుభాకాంక్షలు స్వీకరించండి. వీరితో పాటు ఎవరైతే సేవకు నిమిత్తంగా ఉన్నారో వారికి కూడా బాప్‌దాదా విశేష అభినందనలతో పాటు ప్రేమను కూడా ఇస్తున్నారు. మధువనం మధువనమే. చూడండి, ఎంత మంచి మంచి సేవాధారులు ఉన్నారో! బాప్‌దాదా సంతోషిస్తున్నారు, కొన్ని కొన్ని విషయాలు జరుగుతూ ఉంటాయి కానీ మొత్తమ్మీద ఫలితం బావుంది. చాలా బాగా ఉంది కూడా. సరేనా! బాప్‌దాదా మమ్మల్ని చూడరు అని మధువనం వారు అంటూంటారు. ఈరోజు చూశారు కదా! మనస్సుతో చూస్తూ ఉంటారు. మంచిది. ఈనాటి పుట్టినరోజుకు అందరికి శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. ఫారెన్‌వారికి కూడా శుభాకాంక్షలు. బాప్‌దాదా రోజూ చూస్తూ ఉంటారు కానీ చాలామంది ఉన్నారు కదా కనుక దృష్టితో చూస్తారు. మంచి సేవ చేస్తున్నారు. బాప్‌దాదా చూశారు - భండారా చాలా బావుంది, బాగా తయారుచేశారు. శుభాకాంక్షలు. నిర్వైర్‌కు శుభాకాంక్షలు. తోటివారికి కూడా అభినందనలు. ఎవరైతే నిమిత్తమయ్యారో వారందరికీ అభినందనలు. బాప్‌దాదా చూశారు - చాలా బాగా కృషి చేశారు. సమయం అనుసారంగా మంచి సౌకర్యం చేశారు. ఈరోజు బాప్‌దాదా ఎవరైతే సభలో కూర్చుని ఉన్నారో

Created by Universal Document Converter

వారు ఎక్కడి వారైనా అందరికీ ప్రతి ఒక్కరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతున్నారు. రెండు జోన్‌లు చిన్నవైనా కానీ శక్తిశాలి. మంచి అద్భుతాన్ని చేస్తున్నారు. బాప్‌దాదా రెండు జోన్‌లతో సంతోషంగా ఉన్నారు మరియు సదా సంతోషంగా ఉంటారు.

(పీస్ ఆఫ్ మైండ్ ఛానల్‌లో అందరు మిమ్మల్ని చూస్తున్నారు అని నిర్వైర్ అన్నయ్య చెప్పారు)

చాలా మంచిది. ఆరోగ్యం బావుందా? బాగా ముందుకి వెళ్తున్నారు, వెళ్తూ ఉంటారు.

చూడండి, బాప్‌దాదా ప్రతీ ఒక్కరికీ గుడ్‌మార్నింగ్ కూడా చెప్తారు, గుడ్‌నైట్ కూడా చెప్తారు. కేవలం బాహ్యంగా కాదు, మనస్సుతో చెప్పారు. బాబాపై ప్రేమలేని పిల్లలు ఎవరూ లేరు. అలాగే బాబాకి కూడా పిల్లలందరిపై ప్రేమ ఉంది. కొంచెం ఢీలా అయినా కానీ అటు ఇటు అయినా మళ్ళీ మంచిగా అయిపోతారు, ప్రేమ బాగా ఉంది. బాప్‌దాదా చూశారు – అందరికీ బాప్‌దాదాపై హృదయపూర్వక ప్రేమ ఉంది. ఒకొక్కరినీ బాప్‌దాదా గుర్తు చేస్తారు, పేరు చెప్పటం లేదు అని అనుకోకండి. ఒకొక్కరు, మధువనం వారు అయినా, తమ తమ జోన్‌ల వారైనా అందరికీ ప్రేమను అందించడంలో బాబాకి ఆలస్యమవ్వదు. అందువలన బాప్‌దాదా అందరికీ గుడ్‌నైట్ చెప్తున్నారు, అనుభవం చేస్కోండి. మీరు చెప్పినా చెప్పకపోయినా కానీ బాప్‌దాదా తప్పక చెప్తారు. బాబాకి ప్రేమ కదా! ఏమైనా కానీ బాప్‌దాదా రాత్రి పిల్లలందరి వైపుల చుట్టు తిరుగుతారు. ఇలా చుట్టు తిరగడానికి బాప్‌దాదాకి ఎంత సమయం పడుతుంది! చాలా త్వరగా తిరిగేస్తారు. ఫరిస్తా రూపంలో ఉన్నారు కదా! ఇలా బాప్‌దాదా గుడ్‌నైట్ చెప్తున్నారు, గుడ్‌మార్నింగ్ చెప్తున్నారు అని ప్రతీ ఒక్కరు భావించండి.మీరు చెప్పినా చెప్పకపోయినా బాప్‌దాదా తప్పకుండా చెప్తారు. మంచిది.

మధువనం వారు చేతులెత్తండి. మధువనం వారికిక ఫిర్యాదు లేదు కదా! బాప్‌దాదా తప్పక గుర్తు చేస్తారు. ఇంతమందిని, ఎంతమంది వచ్చినా కానీ సంభాళించారు కదా, ప్రతి ఒక్కరికీ, విదేశంవారు అయినా, భారతదేశం వారైనా, ఎవరైనా కానీ బాప్‌దాదా పిల్లలను గుర్తు చేసుకోకుండా ఉండలేరు. ఈనాటి జన్మదినం, శివజయంతి కొరకు చాలా చాలా చాలా శుభాకాంక్షలు, శుభాకాంక్షలు.

ఇప్పుడు అయిదు నిమిషాలు పిల్లలందరు శక్తిశాలి స్మృతిలో కూర్చోండి. ఏ సంకల్పము వద్దు. మంచిది. ఇలా మధ్యమధ్యలో అయిదు నిమిషాలు పూర్తిగా అశరీరి స్థితిని అనుభవం చేస్తూ ఉండండి. ఎందుకంటే రాబోయే సమయం చాలా సున్నితమైనది. అటువంటి సమయంలో ఒకవేళ ఈ అభ్యాసం లేకపోతే, కంట్రోలింగ్ పవర్ (నియంత్రణా శక్తి) లేకపోతే విజయీలు అవ్వలేరు. కనుక మధ్యమధ్యలో రెండు నిమిషాలు, ఒక్క నిమిషము, అయిదు నిమిషాలు అశరీరి అయ్యే అభ్యాసము మీ దినచర్య అనుసారంగా తప్పక చేయండి. కంట్రోలింగ్ పవర్. అందరూ దగ్గర ఉన్నవారు, దేశంలోని వారు, విదేశాల వారు కూడా బాప్‌దాదాను చూస్తున్నారు. ఈ సమయంలో ఎక్కువమంది పిల్లల ధ్యాస మధువనం వైపు ఉంది. మరి రోజూ ఈ అభ్యాసం చేస్తూ ఉండండి. ఈ అభ్యాసం చాలా చాలా అవసరం అయ్యే సమయం వస్తుంది కనుక నియమానుసారంగా అశరీరిగా అయ్యే అభ్యాసం తప్పక చేయండి.

నలువైపుల ఉన్న పిల్లలకు, ఎవరు ఎక్కడ ఉన్నా అక్కడ బాప్‌దాదా సన్ముఖంగా అందరికీ ప్రియస్మృతులు ఇస్తున్నారు. శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. మంచిది.

మోహినీ అక్కయ్యతో – శుభాకాంక్షలు. మిమ్మల్ని మీరు నడిపించుకునే అభ్యాసం వచ్చింది, ఇది మంచిది. మంచిది. వీరిని చూసుకునేవారు మంచివారు. సేవ బాగా చేస్తారు. బావుంది, చాలా

Created by Universal Document Converter

బావుంది. సేవ చేస్తున్నారు ఫలం తింటున్నారు. మంచిది.
(బ్రిజ్ మోహన్ అన్నయ్య ఢిల్లీ నుండి చాలా స్మృతులను పంపారు, అక్కడ పెట్టిన మేళా ఫోటోలను బాప్‌దాదాకు చూపించారు)
నిర్వైర్ అన్నయ్యతో – ముగ్గురు అన్నయ్యలు మంచివారు, మీ తోటివారు కూడా మంచివారు.
రమేష్ అన్నయ్యతో – ఆరోగ్యం బావుందా! బాంబే కార్యక్రమం మంచిగా ఉంది. ఆరోగ్యాన్ని చూసుకుంటూ మంచిగా నడిపిస్తున్నారు. బావుంది.
భూపాల్ అన్నయ్యతో – అడుగడుగులో బాబా తోడు ఉన్నారు. చాలా మంచిది.
విదేశీ పెద్దక్కయ్యలతో – మీ వల్ల కళ ఉంది కానీ ఇంతమంది వచ్చారంటే మీ ఆకర్షణ వారిని తీసుకువచ్చింది. అయినా నిమిత్తమైన వారిది ఉంటుంది. సేవ బాగా జరుగుతుంది. శుభాకాంక్షలు.
శాంతి అక్కయ్య అమెరికాకు క్షేమంగా చేరుకున్నారు – మంచిగా అయిపోతారు. (మురళి దాదా ఆసుపత్రిలో ఉన్నారు) వారికి పండు పంపండి. పర్‌దాదీ కూడా ఆసుపత్రిలో ఉన్నారు. ఎప్పటి వరకు నడుస్తుందో మంచిది. బాప్‌దాదా చూస్తూ ఉంటారు. (ఎవరెవరు అనారోగ్యంతో ఉన్నారో వారికి పండుని పంపించండి)
(గ్లోబల్ హాస్పిటల్‌లో డా॥ వినయలక్ష్మి ఈరోజు శరీరం విడిచారు) ఆ ఆత్మ స్మృతి కూడా చేరింది.
బాప్‌దాదా తమ జెండాను స్వహస్తాలతో ఎగురవేసి పిల్లలందరికీ అభినందనలు తెలియజేశారు – మీ అందరి హృదయాలలో బాప్‌దాదా కూర్చుని ఉన్నారు. సదా తోడుగా ఉంటారు. బాబా జెండాను చూసి ప్రతీ ఒక్కరు వీరు మా తండ్రి అని అనుభవం చేసే రోజు కూడా వస్తుంది. అందరి నోటి నుండి 'నా బాబా, మధురమైన బాబా, ప్రియమైన బాబా వచ్చేశారు' అని వస్తుంది. అందరు మీ హృదయంలో జెండా చాలా బాగా ఎగురవేశారు. బాప్‌దాదా ఒకొక్కరినీ చూస్తున్నారు, మేము వెనుక కూర్చున్నాం, మూలన కూర్చున్నాం అని అనుకోకండి. బాప్‌దాదా చూస్తున్నారు మరియు ప్రతీ ఒక్కరి చాలా హృదయపూర్వక ప్రేమను ఇస్తున్నారు. చివర్లో ఉన్నా కానీ ఇక్కడ ఉన్నా కానీ బాబాకి గారాభమైనవారు కదా! సరేనా! మధువనం వారు దగ్గరగా ఉన్నారు. ఈరోజు మధువనం వారు బాగా ఎగురుతున్నారు. వీరందరినీ చూడండి. మంచిది.

భగవంతుడు మరియు భాగ్యం యొక్క స్మృతితో సదా హర్షితంగా ఉండండి, హర్షితంగా తయారుచేయండి. వ్యర్థ విషయాలను జరిగిపోయినవిగా (హో లీ) భావించి, పవిత్రంగా (హోలీ) అవ్వండి ......22-03-13

ఈరోజు బాప్‌దాదా పిల్లలందరి భాగ్యాన్ని చూసి హర్షిస్తున్నారు. అన్నింటికంటే గొప్ప భాగ్యం అందరి మస్తకంలో మెరుస్తున్న సితార ప్రకాశిస్తూ కనిపిస్తుంది. అందరి మస్తకము మెరుస్తూ ఉంది. దానితో పాటు అందరి నోటిపై జ్ఞానవాణి యొక్క మెరుపు కనిపిస్తుంది. అందరి పెదవులపై చిరునవ్వు ఎంతో సుందరంగా మెరుస్తుంది. ప్రతి ఒక్కరి హృదయంలో మనోభిరాముడైన తండ్రి లవలీనమూర్తిగా ఉన్న దృశ్యం కనిపిస్తుంది. అందరి హస్తాలలో జ్ఞాన ఖజానాల ప్రకాశము కనిపిస్తుంది. ప్రతి ఒక్కరి పాదాలలో, అడుగులో కోటానుకోట్ల సంపాదన యొక్క మెరుపు కనిపిస్తుంది. చెప్పండి, ఎంత గొప్ప భాగ్యము! ఎంత మెరుపుతో ప్రకాశిస్తున్నారో! ఆలోచించండి, ఇంత గొప్ప భాగ్యం ఎలా తయారయ్యింది? స్వయంగా భాగ్యవిధాత అయిన తండ్రి భాగ్యాన్ని తయారుచేశారు.
Created by Universal Document Converter

భాగ్యవిధాతయే స్వయంగా మీ భాగ్యాన్ని తయారుచేశారు. మరి మీ భాగ్యాన్ని చూసుకుని హర్షిస్తూ ఉన్నారు కదా! ఓహో భాగ్యం! రోజూ అమృతవేళ మీ భాగ్యాన్ని చూసుకుంటూ ఉన్నారు కదా! సంగమయుగమే భాగ్యాన్ని తయారుచేసేది.

బాప్‌దాదా చూస్తున్నారు, పిల్లలు ప్రతి ఒక్కరి భాగ్యాన్ని చూసి హర్షిస్తూ ఉంటారు. అందుకే భాగ్యము చూడాలంటే పరమాత్మ పిల్లల భాగ్యాన్ని చూడాలి అనే మహిమ కూడా ఉంది. మీ అందరికీ కూడా మీ భాగ్యాన్ని చూసి సంతోషం కలుగుతుంది కదా! హృదయం నుండి ఏమని వస్తుంది? ఓహో నా భాగ్యము! మీ భాగ్యాన్ని చూసి ఇతర ఆత్మల గురించి ఉల్లాసము కలుగుతుంది. దయ కూడా కలుగుతుంది కానీ ఈ ఆత్మలందరి భాగ్యము ఉజ్వలంగా అవ్వాలి అనే ఉల్లాసం కూడా కలుగుతుంది. బాప్‌దాదా ఏమి చూశారంటే, భాగ్యమైతే అందరికీ ప్రాప్తించింది కానీ భాగ్యం యొక్క సుఖం, ఆనందం నెంబరువారీగా అనుభవం చేసుకుంటున్నారు. కొంతమంది పిల్లల ముఖము భాగ్యముతో సంపన్నముగా ఉన్న ముఖముగా కనిపిస్తుంది. అటువంటి పిల్లలకు బాబా కూడా స్నేహ స్వరూపంతో ఓహో భాగ్యశాలి ఆత్మలు ఓహో! అని అంటారు. సంతోషం కలుగుతుందా, తల ఊపండి. కలుగుతుంది. మంచిది. చేతులు ఊపండి. ఓహో! పిల్లలు సదా భాగ్య స్వరూపులుగా ఉంటున్నారా లేక అప్పుడప్పుడు ఉంటున్నారా అని పిల్లలందరినీ బాబా పరిశీలిస్తూ ఉంటారని బాప్‌దాదా చాలాసార్లు చెప్పారు. మేము సదా భాగ్యశాలులం మరియు భాగ్యశాలిగా తయారుచేస్తున్నాం అని భావించేవారు చేతులెత్తండి. వెనుక ఉన్నవారు కూడా చేతులెత్తుతున్నారు. శుభాకంక్షలు, భాగ్యశాలులు ముఖము సదా అదృష్టవంతంగా, సంతోషవంతంగా ఉంటుంది. మరి నేను అమృతవేళ నుండి రాత్రి వరకు సంతోషవంతంగా మరియు అదృష్టవంతంగా ఉన్నానా అని ప్రతి ఒక్కరు పరిశీలించుకోండి. సంతోషం ఎప్పుడూ తగ్గకూడదు. బాప్‌దాదా చూశారు, కొంతమంది పిల్లలు ఎంత సంతోషంగా ఉంటారంటే వారి ముఖము చూసి ఇతరులు కూడా మారిపోతారు.

ఈరోజు బాప్‌దాదా ఒక మాటను పిల్లల నుండి తీసుకోవాలనుకుంటున్నారు. తయారుగా ఉన్నారా? తయారేనా? చేతులెత్తండి. ఇస్తారా? మళ్ళీ తిరిగి తీసుకోకూడదు. చేతులెత్తండి, బాగా ఆలోచించి చేతులెత్తండి. మేము శక్తిస్వరూపులుగా లేదా సంతోషంగా ఉంటున్నాం కానీ అప్పుడప్పుడు అని బాప్‌దాదాకి కొంతమంది పిల్లలు చెప్తుంటారు. ఈ అప్పుడప్పుడు అనే మాట బాప్‌దాదాకి నచ్చదు ఎందుకంటే పిల్లలు ప్రతీ ఒక్కరిపై బాబాకి అతి ప్రేమ ఉంది. అప్పుడప్పుడు అనే మాట బాబాకి ఇష్టం ఉండదు. సదా బాబా సమానంగా కనిపించాలి. ఇటువంటి పిల్లలు కూడా ఉన్నారు కానీ పిల్లలందరు సదా సంతోషంతో ఎగురుతూ ఉండాలని సదా ఆత్మీయతతో నవ్వుతూ ఇతరులను కూడా నవ్వించాలని బాబా ఆశిస్తున్నారు. మీకు ఇష్టమేనా? సదా ఇష్టమా లేక అప్పుడప్పుడు ఇష్టమా? ఎవరికైతే సదా అనే మాట ఇష్టమో మరియు ప్రత్యక్షంగా అది ఉందో వారు చేతులెత్తండి. వెనుకవారు చేతులు ఊపండి ఎందుకంటే ఈరోజు హోలీ జరుపుకోవడానికి వచ్చారు కదా! హోలీ అంటే అర్థం జరిగిపోయిందేదో జరిగిపోయింది. భవిష్యత్తు సదా శ్రేష్టమైనది మరియు అలా ఉంటుంది కూడా. మేము బాబాతో ఉన్నాము, బాబాతోనే ఉంటాము అని పిల్లలందరు సంకల్పం చేశారు. బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు, బాప్‌దాదాకి కూడా ఒంటరిగా ఉండటం ఇష్టం ఉండదు. పిల్లలందరితోటే మంచిగా అనిపిస్తుంది. సంతోషాన్ని ఎప్పుడూ పోగొట్టుకోవద్దు అని

Created by Universal Document Converter

బాప్‌దాదా చాలాసార్లు చెప్పారు. అంతేకాక సంతోషం చేసే అద్భుతం మరేదీ చేయలేదు కూడా, తెలుసు కదా! ఏ వస్తువైనా ఇస్తుంటే తరిగిపోతుంది కానీ సంతోషాన్ని ఎవరికైనా ఇస్తే తరుగుతుందా లేక పెరుగుతుందా? ఇలా సదా పెరుగుతూ ఉండే సంతోషాన్ని ఎప్పుడూ వదిలిపెట్టకూడదు. మీ ముఖం ఎవరు చూసినా కానీ సదా సంతోషంగా ఉండాలి. విషయాలైతే వస్తూ ఉంటాయి. కలియుగం అంటే అర్థం ఏమిటి? కలియుగం అని ఎందుకు అంటారు? కలహ క్లేశాలు ఉంటాయి అందుకే కలియుగం అని అంటున్నారు కదా! కానీ మనం అప్పుడు ఏమి చేయాలి? పరివర్తన. పరిస్థితుల్లోకి వెళ్ళద్దు కానీ పరిస్థితులను మార్చి సేవ కోసం సదా ఎవరెడీగా ఉండాలి మరియు సదా మీ భాగ్యం గుర్తుంటుందా? భగవంతుడు మరియు భాగ్యం, దీనితోనే సదా హర్షితముఖం, ఆ ముఖాన్ని చూసి ఇతరులు కూడా హర్షితమవ్వాలి. బాప్‌దాదా ఈరోజు అందరికీ ఇదే గుర్తు చేస్తున్నారు, సదా హర్షితంగా ఉండండి మరియు హర్షితంగా తయారుచేయండి. పిల్లలందరు మధువనానికి చేరుకున్నారు. బాప్‌దాదా చూశారు, టెంట్‌లో కూడా పడుకోవలసి వచ్చింది. టెంట్‌లో పడుకున్నవారు చేతులెత్తండి. చాలా కొద్దిమంది ఉన్నారు. వెనుక ఉన్నవారిలో ఉన్నారు. మంచిది. మరి టెంట్‌లో ఉంటూ సంతోషం పోయిందా లేక ఉందా? టెంట్‌లో ఉన్నవారు చేతులెత్తండి. సంతోషంగా ఉన్నారా? బయట కూడా కూర్చుని ఉన్నారు. ఎక్కడెక్కడ ఉన్నారని బచ్చీ అంతటా తిరిగి వచ్చారు. వారికి బాబా చెప్తున్నారు – మీరు బాబా హృదయంలో ఉంటున్నారు. మనోభిరాముడు మరియు మీ మనస్సు. మనోభిరాముడు మీతోపాటు పడుకున్నారు. చూడండి, వచ్చేవారు ఎవరినైనా రావద్దు అని చెప్పలేం, స్వాగతించవలసే ఉంటుంది. కానీ టెంట్‌లో ఉన్నవారికి ఏమైనా కష్టం కలిగిందా? ఎవరికైనా కష్టం కలిగితే చేతులెత్తండి. ఎవరూ చేతులెత్తటం లేదు. అయితే అందరి తరపు నుండి టెంట్‌లో ఉన్నవారికి పదమా రెట్లు సుఖశాంతుల ప్రపంచంలో హక్కు లభిస్తుంది. మంచి ధైర్యవంతులు. బాబాపై ప్రేమ ఉంది, ఆ ప్రేమలో కష్టం అనిపించలేదు. కాకపోతే కొంచెం కష్టమై ఉంటుంది. బాప్‌దాదా సంతోషిస్తున్నారు వచ్చారు, రండి, మీ ఇంటికి రండి.

ఇప్పుడు ఈ అద్భుతం చేయండి. ఇది కూడా సహనశక్తి యొక్క అద్భుతం చేసారు, ధన్యవాధాలు. కానీ ఇక ముందు,ప్రతి ఒక్కరికీ బాబా పై ప్రేమ ఉంది మరి పిల్లలందరూ కనీసం బ్రహ్మాబాబా సమానంగా త్యాగము, తపస్య, సేవ...చేయాలని ఆశిస్తున్నారు, అంగీకారమేనా! బ్రహ్మాబాబాను ఫాలో చేయాలి, తయారేనా?ఉన్నారా, ఇందులో రెండు చేతులూ ఎత్తండి. చాలామంచిది. శుభాకాంక్షలు.

ఇప్పుడు అందరు కలిసి ఈ ధృడ సంకల్పం చేయండి. తయారుగా ఉన్నారు కదా! పదే పదే చేతులు ఎత్తమని చెప్పటం లేదు. పిల్లలు మంచివారని బాప్‌దాదాకి నిశ్చయం ఉంది. పురుషార్థంలో అప్పుడప్పుడు విఘ్నాలు వస్తూ ఉండవచ్చు కానీ బాబా మరియు నేను కలిసి ఉన్నాము, కలిసే ఉంటాము అని పక్కా నిశ్చయబుద్ధి కలవారు. నిజమే కదా! తల ఇలా అనండి. ఎవరెవరైతే తమ తమ స్థానాల నుండి వచ్చారో, ఆ పిల్లలు ఒకొక్కరికీ పేరుపేరున, వారి ముఖాన్ని ఎదురుగా తెచ్చుకుని బాప్‌దాదా వరదానమిస్తున్నారు – సదా ఏ విషయము వచ్చినా కానీ నియమానుసారంగా అయితే అలా జరగకూడదు, కానీ జరిగితే అటువంటి పరిస్థితుల్లో దానిని ఆ సమయంలోనే మీ మనస్సు నుండి తీసేసి బాబాకి ఇచ్చేయండి, బాబాయే దానిని చూసుకుంటారు. ఇవ్వడం అయితే వచ్చు కదా! ఇవ్వటం వచ్చా? దానికి తల ఊపండి. ఇవ్వడం వచ్చు. ఇవ్వడం

Created by Universal Document Converter

వచ్చు, తీసుకోవడం కూడా వచ్చా?

ఈరోజు హోలీ, హోలీ జరుపుకోవడానికి వచ్చారు కదా! హోలీ అంటే అర్థం ఏమిటి? హో లీ (జరిగిపోయింది) ఇలాంటి విషయాలు ఏమైనా జరిగితే హో లీ. మనస్సులో పెట్టుకోకండి. హోలీ బహుమతి ఇదే. వ్యర్థవిషయాలు ఏమైనా వస్తే హో లీ చేయండి. సదా హోలీ చేయండి మరియు హోలీగా (పవిత్రంగా) అవ్వండి. ఒకటి హిందీ పదం, మరొకటి ఇంగ్లీషు పదం. రెండు పదాలు. హో లీ (జరిగిపోయిందేదో జరిగిపోయింది) చేయండి మరియు హోలీ (పవిత్రంగా) అవ్వండి. “మేము ఎప్పుడూ సంతోషాన్ని పోగొట్టుకోము” అని మీ మనస్సులో ప్రతిజ్ఞ చేయండి. చేయగలరా? సంతోషాన్ని పోగొట్టుకోము ఎవరైతే ఇది చేయగలరో వారు చేతులెత్తండి. ఎవరైతే ప్రతిజ్ఞ చేశారో వారికి బాప్‌దాదా తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. మంచిది. హోలీకి ఏమి తయారుచేశారు? ఏమైనా చేశారా?

సేవా అవకాశం ఉత్తరప్రదేశ్, బెనారస్, పశ్చిమ బెంగాల్ వారిది - మీ ఇంటికి విచ్చేయండి. నేను బ్రహ్మాబాబా సమానంగా అవ్వవలసిందే అని ప్రతి ఒక్కరు సంకల్పం చేయండి. బ్రహ్మాబాబాను అనుసరించండి. ఏ కార్యమైనా దానిని బ్రహ్మాబాబా చేశారా అని పరిశీలించుకోండి. మీ దగ్గర 10 పాయింట్లు ఉన్నాయి కదా! ఆ 10 పాయింట్లలో బ్రహ్మాబాబా ఏమేమి చేశారో చూడండి. బ్రహ్మాబాబాను అనుసరించాలి. ఏ గ్రూపులు అయితే వచ్చాయో బాప్‌దాదా ప్రతీ గ్రూపు వారికి శుభాకాంక్షలు ఇస్తున్నారు. ప్రతీ గ్రూపుకి ఉత్సాహ ఉల్లాసాలు ఉండడాన్ని బాప్‌దాదా చూశారు. మేము చేసి చూపిస్తాము అంటున్నారు, చేసి చూపించే శక్తి కూడా ప్రతీ గ్రూపులో ఉంది. బాప్‌దాదా ప్రతీ గ్రూప్ వారికి చాలా చాలా చాలా చాలా శుభాకాంక్షలు ఇస్తున్నారు. మరియు ఈ వరదానం కూడా ఇస్తున్నారు - ప్రతీ గ్రూప్ ప్రతీ సబ్జెక్టులో ముమ్ముందుకి వెళ్తూ ఉంటుంది. ఇలా ముందుకి వెళ్ళే వరదానం బాప్‌దాదా అన్ని గ్రూపులకి ఇస్తున్నారు. లాస్ట్‌లో వచ్చినా కానీ ఫాస్ట్‌గా వెళ్తారు. ధైర్యం ఉంది కదా! మంచిగా ఉన్నారు. అందరు ఉత్సాహ ఉల్లాసాలతో ఉండడాన్ని బాప్‌దాదా చూశారు. బాప్‌దాదా చూశారు, ప్రతీ గ్రూప్ ఇక్కడి నుండి ఉత్సాహ ఉల్లాసాలను నింపుకుని వెళుతున్నారు. ఈ ఉత్సాహ ఉల్లాసాలు స్థిరంగా ఉంటే అద్భుతం చేసి చూపిస్తారు. బాప్‌దాదా అన్ని గ్రూపులను ఆశావాదిగా, విజయీ రూపంలో చూస్తున్నారు. ఒకొక్కరికీ బాప్‌దాదా శుభ భావన మరియు శుభ కామనల వరదానాన్ని ఇస్తున్నారు.

అయిదు వింగ్స్, గ్రామ వికాస్, మెడికల్, ట్రాన్స్‌పోర్ట్, ఎడ్మినిస్ట్రేటర్, యూత్ వింగ్స్ వచ్చాయి - ప్రతీ వింగ్ ఎంతో ఉత్సాహ ఉల్లాసాలతో సేవలో ముందుకి వెళ్ళడాన్ని బాప్‌దాదా చూశారు. సేవలో సఫలత కూడా లభిస్తుంది. కనుక ఆశావాదిగా అయ్యి ఎంత సేవ చేశారో అది మంచిగా చేశారు. ఇక ముందు కూడా ఎంతో మంచి ఉత్సాహ ఉల్లాసాలతో ఇప్పుడు వారసులను తయారుచేయండి. ఇప్పుడు ఈ జాబితా రాలేదు. వింగ్స్ ప్రారంభం అయినప్పటి నుండి మంచిమంచి వారు సంబంధ సంప్రదింపుల్లోకి వచ్చారు దానికి బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు. కానీ వారస క్వాలిటీ వారెవరైనా తయారై ఉంటే వారిని బాబా ముందుకి తీసుకురండి. బాప్‌దాదా చూశారు, సేవ బావుంది, సేవలో ఎవరూ వెనుకంజ వేయటం లేదు, ముమ్ముందుకి వెళ్తున్నారు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు. బిజీ అయిపోయారు. ప్రతీ ఒక్కరు తమ కార్యక్రమం ఏదొకటి తయారుచేస్తున్నారు. ఇప్పుడు కూడా శివరాత్రికి ఎక్కడెక్కడ కార్యక్రమాలు చేశారో అవి బాగా

Created by Universal Document Converter

జరిగాయి. రిజల్ట్ బావుంది. పెద్దవారు చేశారు, చిన్నవారు చేశారు. ఢిల్లీ మరియు ముంబయి వారు పెద్ద కార్యక్రమాలను పెద్ద మనస్సుతో చేశారు. బాప్‌దాదా వారికి అభినందనలు ఇస్తున్నారు. నిజార్ అన్నయ్య - బాగా చేస్తున్నారు. రిజల్ట్ బాప్‌దాదాకి నచ్చుతుంది. ఇక ముందు కోసం మీరు ఆలోచిస్తున్న ప్లాన్ బావుంది. రిజల్ట్ బావుంది. ఉత్సాహ ఉల్లాసాలతో చేస్తున్నారు చేస్తూ ఉండండి. నిమిత్తమయ్యారు కదా! చేయించేవారు బాబాయే అయినా కానీ నిమిత్తమై చేసేవారికి కూడా బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు లభిస్తాయి.

డబల్ విదేశీయులు 65 దేశాల నుండి 800 అక్కయ్యలు అన్నయ్యలు వచ్చారు - డబల్ విదేశీయులకు డబల్ అభినందనలు. డబల్ విదేశీయుల ఒక విషయం గురించి బాప్‌దాదా చాలా సంతోషిస్తారు. విదేశీయులు మధువనం నుండి లాభాన్ని చక్కగా పొందుతారు. దూరమైనా కానీ మధువనం యొక్క లాభాన్ని పొందేటందుకు మంచిగా ప్లాన్ చేస్తారు. అందరూ రిఫ్రెష్ కూడా అయిపోతారు, సేవా ప్లాన్స్ కూడా వేస్తారు మరియు సేవలో మంచి ఉత్సాహ ఉల్లాసాలు కూడా చూపిస్తారు. బాప్‌దాదా రిజల్ట్ విన్నారు. బాప్‌దాదాకి మంచిగా అనిపించింది. గ్రూపుకి అటెన్షన్ ఇచ్చి బాగా రిఫ్రెష్ (తాజా) చేశారు. ఇలాగే చేస్తూ ముందుకి వెళ్తూ ఉండండి. భిన్న భిన్న దేశాల వారు మధువనానికి వచ్చి సేవాప్లానులు మరియు స్థితిలో ఉత్సాహ ఉల్లాసాలు, మిలనానికి మిలనం మరియు స్వ ఉన్నతి యొక్క అల కూడా బాగా కనిపిస్తుంది. కనుక బాప్‌దాదాకి డబల్ పురుషార్థీలు, డబల్ విదేశీయులు కాదు. డబల్ పురుషార్థీలు మంచిగా అనిపిస్తారు. ఇటువంటి ప్లానులు తయారుచేస్తూ విదేశంలో ఉన్నప్పటికీ మధువనానికి సమీపంగా అయ్యేటందుకు ఏ ప్లాన్ అయితే చేశారో అది చాలా బావుంది. శుభాకాంక్షలు. శుభాకాంక్షలు. శుభాకాంక్షలు. విదేశాలు సేవలో ఏమీ తక్కువగా లేకపోవడాన్ని బాప్‌దాదా చూశారు. ఇండియా ఎలా అయితే భిన్న భిన్న కార్యక్రమాలతో ముందుకి వెళ్తుందో అలాగే విదేశాలు కూడా ప్రతి సంవత్సరం చేస్తున్న కార్యక్రమాలు చాలా బావున్నాయి మరియు తాయరుచేసిన ప్లానులను అమలులోకి కూడా తీసుకువస్తారు అందుకే బాప్‌దాదా భారతీయ సోదర సోదరీల తరపున మీకు విశేష శుభాకాంక్షలు ఇస్తున్నారు.

ఈ గ్రూపులో 2500 మంది టీచర్ అక్కయ్యలు వచ్చారు - అందరూ వెనక్కి తిరిగి సభకు చేయి ఊపండి. బావుంది. సేవను బాగా ముందుకి తీసుకువెళ్ళడానికి టీచర్లు నిమిత్తమయ్యారు. మెజారిటీ సేవా ప్లానులు తయారుచేస్తారు కూడా. ఇది బాప్‌దాదా కూడా చూశారు కానీ ప్రతీ జోన్ కలిసి ఒకటి రెండు కార్యక్రమాలు చేయాలి. దీని వలన ఏమవుతుంది? ఒకరితో ఒకరు కలుసుకునే అవకాశం లభిస్తుంది మరియు ఒకరికొకరు సహయోగి అయ్యే అవకాశం కూడా లభిస్తుంది. సేవ చేస్తున్నారు, చేయటం లేదని కాదు, చేస్తున్నారు మరియు చేస్తూ ఉంటారు. ప్రతి జోన్ కలిసి ఇప్పుడు పెద్ద కార్యక్రమం చేయాలని బాప్‌దాదా కోరుకుంటున్నారు. చిన్నచిన్నవి అయితే చేస్తూనే ఉంటారు కానీ ఇటువైపు కూడా సేవ జరుగుతుంది అని అందరికీ తెలియాలి. ఏదొక కార్యక్రమాన్ని తయారుచేయండి, ముందుకి వెళ్తూ ఉండండి. టీచర్లను బాప్‌దాదా తన తోటివారు అని అంటారు. ఎలా అయితే తండ్రి ఉన్నారో అలా టీచర్లు కూడా బాబాసమానంగా ముమ్మందుకు వెళ్తూ ఉండాలి, ముందుకి తీసుకువెళ్తూ ఉండాలి.

సభలో కొంతమంది వి.ఐ.పిలు కూర్చుని ఉన్నారు, వారిలో విశేషంగా అన్నా హజారే కూడా ఉన్నారు - మీ ఇంటికి చేరుకున్నారు మంచిది. సమ్ముఖంగా వచ్చినందుకు చూశారు, విన్నారు,

Created by Universal Document Converter

దానితో సమీపంగా వచ్చారు, ఇక ముందు కూడా సమీపంగా వస్తూ ఉంటారు. బాగా చేశారు. అందరిదీ విన్నారు, వినిపించారు కూడా. బాప్‌దాదా అందరికీ విశేషంగా స్మృతిని ఇస్తున్నారు. మంచిది.

నలువైపుల ఉన్న పిల్లలు చూస్తున్నారు కూడా, వింటున్నారు కూడా. ఈ విజ్ఞాన సాధనాలు పిల్లలకు సుఖాన్ని అనుభవం చేయిస్తున్నందుకు బాప్‌దాదా సంతోషిస్తున్నారు. కనుకనే బాప్‌దాదా పిల్లలకు ముందుగానే చెప్పారు - ఈ విజ్ఞానం మీకు ఎంతో సహయోగాన్ని ఇస్తుందని. అలాగే ఇస్తుంది మరియు ఇక ముందు కూడా ఇస్తూ ఉంటుంది. అందరూ సమ్ముఖంగా చూడడానికి ఎలా ప్రయత్నాలు చేస్తున్నారో బాబా చూస్తున్నారు. వారికి అనుభవం కూడా అవుతుంది. అందువలన విజ్ఞానం వారికి శుభాకాంక్షలు. పిల్లలకు సౌకర్యం లభించింది. అందరు చూస్తున్నారు కూడా, వింటున్నారు కూడా. ఎక్కువమంది దీని లాభాన్ని పొందుతున్నారు. అందువలన బాప్‌దాదా పిల్లల ఉత్సాహ ఉల్లాసాలను చూసి సంతోషిస్తున్నారు. పిల్లలు ఎక్కడెక్కడ ఉన్నారో వారందరికీ ఈనాటి హోలీ శుభాకాంక్షలు. హోలీగా ఉన్నారు, హోలీగా ఉంటారు మరియు హోలీ (పవిత్ర) ప్రపంచాన్ని స్థాపన చేస్తున్నారు. దాంట్లో అందరు సంతోషంగా ఉంటారు. అందరికీ, పిల్లలు ఒకొక్కరికీ, దూరంగా కూర్చున్నా కానీ సమీపతను అనుభవం చేసుకునేవారికి చాలా చాలా ప్రియస్మృతులు మరియు ఎవరైతే సైన్సు సాధనాలతో ముక్తులై కూర్చున్నారో, ఏదో ఒక పద్ధతిలో మిలనం జరుపుకుంటున్నారో వారికి కూడా చాలా చాలా ప్రియస్మృతులు. పిల్లలందరు దూరంగా కూర్చున్నా కానీ బాబాకి సమీపంగా ఉన్నారు. చూస్తున్నారు మరియు బాప్‌దాదా కూడా చూస్తున్నారు. కనుక హోలీ శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు.

దాదీలతో - ప్రతీ ఒక్కరు గారాభమైనవారే. ప్రతీ ఒక్కరు హృదయానికి అధికారులు, అధికారం తీసుకుంటున్నారు. (జానకీ దాదీ బాబాను ఆలింగనం చేసుకున్నారు) అందరికీ ప్రేమ.

మోహినీ అక్కయ్య - బాగా చేస్తున్నారు. ధైర్యం బావుంది. ఎక్కడ ధైర్యం ఉంటుందో అక్కడ సహాయం ఉంటుంది.

రుక్మిణి అక్కయ్యతో - చాలా ధైర్యవంతులు. బాగా చేశారు. వారి పాలన యొక్క ఫలితం బావుంది. ఏది జరిగిందో అది డ్రామా. వయస్సు కూడా ఎక్కువ కదా!

విద్య అక్కయ్యతో (కాన్పూర్) - చాలా ధైర్యం చేసి వచ్చారు. మంచి పని చేశారు. కర్మలఖాతా పూర్తయ్యింది. సేవకు నిమిత్తమై ఉన్నారు. బాగుంది. డ్రామా జరిగింది, డ్రామాతో ఏ చింత ఉండదు, నిశ్చింత.

సుందర్‌లాల్‌అన్నయ్యతో (ఢిల్లీ హరినగర్) - ఆది నుండి నిమిత్తమై ఉన్నారు. నిశ్చింతగా ఉండండి. కొంచెం చింత వస్తుంది. ఇక్కడకు వచ్చారు, చెక్ చేయించుకోండి. ఆపరేషన్ అవసరం లేకపోవచ్చు.

(ముగ్గురు అన్నయ్యలు బాప్‌దాదాకి పుష్పగుచ్ఛాలు ఇచ్చారు)

బాంబే మరియు ఢిల్లీ రెండు చోట్ల సేవ బాగా జరగడాన్ని బాప్‌దాదా చూశారు. ఏ లక్ష్యము పెట్టుకున్నారో అది బావుంది. (హైదరాబాద్‌లో కూడా సేవ బాగా జరిగింది) హైదరాబాద్ వారికి అభినందనలు పంపండి. టోలీ పంపండి. సేవాధారి బిడ్డ (జస్టిస్ ఈశ్వరయ్య అన్నయ్య) మంచివారు. వారు పేరు బాగుంది.

Created by Universal Document Converter

(సైన్సు సాధనాలు బాగున్నాయి కానీ విఘ్నాలు కూడా వస్తున్నాయి) మన రాజ్యం కాదు కదా, ఈ కొంచెం కష్టమయితే ఉంటుంది. కలిసి ఏదైనా సాధన తయారుచేయండి. తయారయ్యాయి కనుక తప్పకుండా ముందుకి వెళ్తాయి. అందరికీ ఉత్సాహ ఉల్లాసాలు ఉన్నాయి, సేవను పెంచండి. చిన్నచిన్న సెంటర్లు ఉన్నాయి. పెద్దవి కూడా ఉన్నాయి. స(సేవలో ఏ నవీనత ఉండాలి)
వచ్చిన వారిని సమీపంగా తీసుకువచ్చే క్రొత్తదనాన్ని తీసుకురండి. కనీసం విధ్యార్థిగా అయితే అవ్వాలి, అప్పుడప్పుడూ వచ్చేవారు స్వయంగా సంప్రదింపులు పెంచుకోవాలి, మేము వెళ్ళాలి అని వారికి అనిపించాలి. రాబోయే వారి ఫలితం ఇలా ఉండాలి. ఇప్పుడు వచ్చారు, మంచిది, బావుంది అని వెళ్ళిపోతారు. ఇప్పుడు సమీపంగా తీసుకురండి. కనీసం విధ్యార్థిగా కాకపోయినా కానీ వచ్చేవారిగా, కలిసేవారిగా, వినేవారిగా అవ్వాలి. కనీసం మురళీ అయితే వినాలి.
(పరమాత్మ వచ్చేశారు అనే టాపిక్ పెట్టవచ్చా) పెట్టవచ్చు కానీ ఏదైనా మాట చెప్పి తర్వాత ఇది చెప్పండి. అంతేకానీ బాబా వచ్చేశారు, వచ్చేశారు అని కాదు. ఏ కారణంతో అంటున్నారు.
(ఇన్నర్‌పీస్, గ్లోబల్‌హార్మనీ టాపిక్ పెట్టవచ్చా) అలువంటి ఏ టాపిక్ అయినా పెట్టవచ్చు. అయినా కానీ పరస్పరంలో కూర్చోండి. చాలా టాపిక్స్ పరస్పరంలో కూర్చుని తయారుచేయవచ్చు.
కొత్త వెబ్‌సైట్ తయారుచేశారు, దీని ద్వారా ఇంటర్‌నెట్‌లోనే ఎవరైనా కోర్సు చేయవచ్చు – అందరు పాస్ చేశారు కనుక నడిపించండి. మంచిగా చేశారు, బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ఏది చేసినా లాభమే.
(11వేల మురమురాలపై ఓంశాంతి అని వ్రాసి వాటితో చేసిన మాలను బాప్‌దాదాకు ఇచ్చారు)

శుభ భావనతో ఒకరికొకరు సహయోగియై నిర్విఘ్నంగా ఉండాలి మరియు సర్వులను నిర్విఘ్నంగా తయారుచేయాలి, సదా సంతోషంగా ఉండాలి మరియు సర్వులకు సంతోషపరచాలి.....05-04-13

ఈరోజు సర్వ ఖజానాల యజమాని ఖజానాలతో సంపన్నమైన తన పిల్లలను చూసి సంతోషిస్తున్నారు మరియు ఓహో పిల్లలు ఓహో అని మనస్సు నుండి వస్తుంది. ప్రతి ఒక్క బిడ్డ యొక్క ముఖంలో ఖజానాల ప్రాప్తి యొక్క మెరుపు మెరుస్తుంది. ఎక్కువమంది పిల్లలలో ఖజానాల సంపన్నత యొక్క మెరుపు కనిపిస్తుంది. బాప్‌దాదా ఒకొక్క బిడ్డ యొక్క గుణగానం చేస్తున్నారు – ఓహో పిల్లలు ఓహో!! చెప్పండి ఓహో ఓహో పిల్లలే కదా! బాబా చెప్పారు, పిల్లలు చేశారు. బాబా చెప్తున్నారు ప్రతి బిడ్డ యొక్క ముఖంలో, మస్తకంలో ఖజానాల యజమానత్వం యొక్క మెరుపు కనిపించాలి. దానిని ఈరోజు బాప్‌దాదా ప్రతి ఖజానాకి అధికారులైన పిల్లలలో చూసి సంతోషిస్తున్నారు మరియు ఏ పాట పాడుతున్నారు? ఓహో పిల్లలు ఓహో!! ఎలాగైతే ఈరోజు ప్రతి ఒక్కరి ముఖంలో ఖజానాలతో
ంపన్నత యొక్క మెరుపు కనిపిస్తుందో సదా ఇలాగే ఉండండి. ఎవరు చూసినా కానీ మీ ముఖం మాట్లాడాలి, మీరు మాట్లాడవలసిన అవసరం లేదు. కనుక పరిశీలించుకోండి – ఇప్పుడు మీ ముఖం ఎలా మెరుస్తుందో ఇలాగే సదా ఉంటుందా? ఎవరు చూసినా కానీ ముఖమే చెప్పాలి, నోటితో మాట్లాడవలసిన అవసరం లేదు, ముఖం మాట్లాడాలి. కర్మ చేస్తున్నా, యోగం చేస్తున్నా, బాబా స్మృతిలో ఉన్నా ఖజానాలతో సంపన్నమై ఉన్నట్లుగానే కనిపించాలి. ప్రతి ఒక్కరు ఇలా

Created by Universal Document Converter

మెరుస్తున్న ముఖం వలె ఉండగలరు కదా! ఎందుకంటే ఈరోజుల్లో సమయం ముందుకి వెళ్ళే కొలదీ పరిస్థితులను బట్టి ఆందోళన (టెంక్షన్) పెరగనున్నది. అప్పుడు మీ ముఖం వారిని సంతోషపరుస్తుంది. ఇలాంటి సేవ చేయడానికి ప్రతీ ఒక్క బిడ్డ తయారుగా ఉండాలి. ఖజానాలు ఏవి? తెలుసు కదా! విశేష ఖజానాలు జ్ఞానం, యోగం, ధారణలను స్వయంలో పరిశీలించుకోండి.

బాప్‌దాదా ఈనాటి సభలో విశేషంగా ఖజానాలతో సంపన్నమైన పిల్లలను చూస్తున్నారు. అన్నింటికంటే శ్రేష్ఠ ఖజానా - ప్రస్తుత సంగమ సమయం, ఎందుకంటే ప్రస్తుత సమయంలో స్వయంగా తండ్రి పిల్లలను ఖజానాలతో సంపన్నంగా తయారుచేస్తున్నారు. మరి చెప్పండి, సమయముపై ప్రేమ ఉంది కదా! మాలో సర్వఖజానాలు జమ అయ్యి ఉన్నాయా అని అందరు పరిశీలించుకోండి. బాబా సమానంగా సర్వ ఖజానాలను పంచుతున్నారా? బాబా సమానంగా మేము కూడా ఖజానాలకు అధికారులము అని భావించేవారు చేతులెత్తండి. బాప్‌దాదా సంతోషిస్తున్నారు,, చేతులైతే ఎక్కువమంది ఎత్తుతున్నారు. బాప్‌దాదా ప్రతీ ఒక్కరికీ ఖజానాలతో సంపన్నతకు శుభాకాంక్షలు ఇస్తున్నారు. బావుంది. బాప్‌దాదా ఖజానాలతో నిండుగా ఉన్న తన పిల్లలను చూసి సంతోషిస్తున్నారు.

అన్ని వైపుల నుండి వచ్చిన పిల్లలను చూసి బాప్‌దాదా పిల్లలు ప్రతీ ఒక్కరికీ స్వాగతం పలుకుతున్నారు. ఎలీ అయితే ఇప్పుడు అందరూ సంతోషంతో నిండుగా కనిపిస్తున్నారో అలాగే సదా ఉంటారా? ఏ పరిస్థితి వచ్చినా కానీ పరిస్థితులు మన ఖజానాల సంతోషాన్ని తీసుకుపోకూడదు. ఇప్పుడు ఎలా అయితే సంతోషవంతమైన ముఖం ఉందో, స్నేహం ప్రేమతో నిండిన ముఖం ఉందో అలాగే సదా ఉండండి. చెప్పండి, ఉండగలరా? సదా ఉంటాము, గడిచిపోయిందేదో గడిచిపోయింది, ఇప్పుడు సదా ఉంటాము అనేవారు చేతులెత్తండి. చూడండి, చేతులైతే అందరు ఎత్తుతున్నారు. మరి ఎప్పుడైనా ఏ పరిస్థితి వచ్చినా కానీ ఇటువంటి ముఖమే ఉండాలి. తలలు కూడా ఊపండి. ఉంటుందా? ఉంటుందా? ఎవరు వచ్చారు అని అప్పుడు అందరు చూస్తారు. మిమ్మల్ని చూసి వారు కూడా సగం సంతోషం అయిపోవాలి. మంచిది. ఈరోజు ఏ జోన్ వచ్చింది?

సేవాఅవకాశం ఇండోర్‌వారిది - మంచిది, హాలులో సగంమంది ఇండోర్ జోన్‌వారు నిల్చున్నారు. ఓహో పిల్లలు ఓహో!! బాగుంది. బాప్‌దాదా పిల్లలందరినీ చూసి సంతోషం యొక్క చప్పట్లు కొడుతున్నారు. కానీ అక్కడకు వెళ్ళినా కానీ ఇక్కడ ఎలా అయితే సంతోషమయముఖంతో ఉన్నారో అలాగే సదా ఉండాలి. మీతో మీరు ఈ ప్రతిజ్ఞ చేయండి. చూడండి, ఇది మంచిగా అనిపిస్తుంది కదా! వాడిపోయిన ముఖాన్ని పెట్టుకోండి మరియు నవ్వుతున్న ముఖాన్ని పెట్టుకోండి, ఏది మంచిగా అనిపిస్తుంది? నవ్వుతున్న ముఖము మంచిగా అనిపిస్తుంది కదా! మరి ఈరోజు నుండి పిల్లలందరు కేవలం జోన్ కాదు, పిల్లలందరు మీ హృదయంతో ప్రతిజ్ఞ చేయండి - సదా సంతోషంగా ఉంటాము మరియు అందరినీ సంతోషపరుస్తాము. ఎందుకంటే సంతోషంవంటి ఔషధం లేదు. బాప్‌దాదా అనేకసార్లు సంతోషం చేసే అద్భుతం గురించి చెప్పారు. సంతోషంలోని ఒక అద్భుతం ఏమిటంటే చూడండి, ఏదైనా వస్తువు పంచితే అది మన దగ్గర తగ్గిపోతుంది కానీ సంతోషాన్ని ఒకవేళ పంచితే అది తగ్గుతుందా? పెరుగుతుంది కదా! కావున బాప్‌దాదా యొక్క ఈ స్లోగన్‌ను గుర్తుంచుకోండి. ఇక్కడ (మస్తకంపై) వ్రాసుకోండి - సంతోషంగా ఉండాలి మరియు సంతోషపరచాలి. ఇష్టమేనా? ఎవరికి ఇష్టమో వారు చేతులెత్తండి. మరి ఇంతమంది

Created by Universal Document Converter

సంతోషవంతమైన పిల్లలను చూసి బాబా ఇంకెంత సంతోషం అయిపోతారు! మరి పక్కా ప్రతిజ్ఞచేయండి, ఏమి చేయాలి? సంతోషంగా ఉంటాము మరియు సంతోషాన్ని పంచుతాము. పక్కాయేనా? లేక ఇక్కడే ఏదైనా జరిగితే సంతోషం మాయం అయిపోతుందా? లేదు. సంతోషం మాయమయ్యే విషయమే లేదు. ఈరోజు నుండి అందరూ పరిశీలించుకోండి. సంతోషాన్ని పోనివ్వకండి. శక్తి ఉందా? ఉంటే చేతులెత్తండి. మంచిది. మీ జోన్‌వారు, మీ సెంటరువారు మీ చేతులను చూస్తున్నారు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ధైర్యమైతే పెట్టుకున్నారు. మీ ధైర్యము తండ్రి సహాయం కలిసి ఉంటాయి. అందరి ఫోటో తీస్తున్నారు కదా! ఈ ఫోటోను ఈ జోన్ వారికి కూడా ఇవ్వండి. ఒకవేళ వచ్చేవారికి కావాలంటే ఈ ఫోటోను ఇవ్వండి. ఈరోజు ఉన్న ముఖము సదా ఉండాలి. మరి అందరికీ అంగీకారమేనా? సదా సంతోషంగా ఉంటారా మరియు సంతోషాన్ని పంచుతారా? అంగీకారమేనా? రెండు చేతులూ ఎత్తండి. మంచిది. మీ ఈ ఫోటోను గుర్తుంచుకోండి.

ఇప్పుడు బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారంటే మిమ్మల్ని ఒకొక్కరినీ దూరం నుండి ఎవరు చూసినా, మీరు నవ్వుతూ కనిపించాలి. మీ సంతోషవంతమైన ముఖం చూసి వారు కూడా సంతోషించాలి. ఈ సేవ చేస్తారా? చేస్తారా? మంచిది. చేతులెత్తండి. ఓహో పిల్లలూ ఓహో!! అని బాబా అంటున్నారు. ఈరోజు నుండి అన్ని స్థానాలలో అకస్మాత్తుగా ఎవరు వచ్చినా, బాప్‌దాదా కూడా పంపిస్తారు ఎందుకంటే పిల్లలు ఇలాంటి అలాంటి ముఖాన్ని బాప్‌దాదా చూడాలనుకోవటం లేదు. మరి బాప్‌దాదాను సంతోషపెట్టాలి కదా? చేస్తారా? అందరూ మనస్ఫూర్తిగా అలాగే అని అంటున్నారు. ఇప్పుడు ప్రతీ సెంటరు వారు తోటివారిని పరిశీలించండి. ఏమీ అనవద్దు. ఎందుకు, ఏమిటి అనవద్దు కానీ మీ ముఖము ఎంత ప్రేమగా పెట్టాలంటే వారు మౌనంగా ఉండిపోవాలి. ఈ సేవ చేస్తారు కదా! స్వయం ఉండండి మరియు ఇతరులను కూడా మీ సమానంగా తయారుచేయండి. ఎవరైనా అకస్మాత్తుగా ఎప్పుడైనా ఏ సెంటరుకైనా వెళ్తే మేము సంతోషస్థానానికి వచ్చాము అని వారికి అనుభవం అవ్వాలి. ఎక్కడ సంతోషం ఉంటుందో అక్కడ అన్నీ ఉంటాయి. ఎప్పుడైనా చూడండి, ఎవరైనా వీడ్కోలు తీసుకునేటప్పుడు ఏమంటారు? సంతోషంగా ఉండండి, వర్ధిల్లండి అని అంటారు కదా! మరి ఇప్పుడు బాప్‌దాదా అకస్మాత్తుగా ఎవరినైనా పంపిస్తారు, గుప్తంగా, చూస్తారు. ఎందుకంటే పిల్లలైన మీరందరు ఉన్నతోన్నతమైన తండ్రి యొక్క పిల్లలు కదా! బాప్‌దాదా కూడా పిల్లలను చూసి సంతోషిస్తున్నారు మరియు హృదయపూర్వక శుభాకాంక్షలు ఇస్తున్నారు. సదా సంతోషంగా వర్ధిల్లండి!! బాప్‌దాదా చూశారు, ఈరోజు కొత్తవారు చాలామంది వచ్చారు.

ఈరోజు మొదటిసారి వచ్చినవారు చేతులెత్తండి. ఎంతమంది ఉన్నారో చూడండి. వచ్చిన వారికి బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు. బాగా ఆలశ్యం అవ్వకుండా ముందే వచ్చారు. కానీ అద్భుతం చేసి చూపించండి. ధైర్యం ఉందా? మొదటిసారి వచ్చినవారు లేవండి. ఎంతమంది వచ్చారో అందరు చూశారా? మంచిది.

ఇండోర్ హాస్టల్ కుమారీలు 150 మంది వచ్చారు – మంచిది. బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ప్రతి ఒక్క కుమారి సేవాధారి రత్నమై వెలువడుతుంది. అందరిలో ధైర్యం ఉందా? ధైర్యం ఉంటే చేతులెత్తండి. అయితే పిల్లల ధైర్యానికి తండ్రి సహాయం తప్పక ఉంటుంది. బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు, ధైర్యవంతులకు అదనపు సహాయం ఇచ్చే సంకల్పం బాప్‌దాదాకి ఉంటుంది.

Created by Universal Document Converter

మరి ఈరోజు ఎవరైతే వచ్చారో వారికి ఒకొక్కరికీ బాప్‌దాదా విశేషమైన ధైర్యాన్ని ఇస్తున్నారు. ఎప్పుడూ భయపడవద్దు. నా బాబా అనండి, బాబా హాజరైపోతారు. కేవలం మనస్సుతో అనండి, ఊరికే నా బాబా అనటం కాదు. బాబాకి కూడా పిల్లలపై ప్రేమ ఉంది. ధైర్యం మీది సహాయం బాబాది ఉండనే ఉంది.

ఈ సంవత్సరానికి ఇది చివరి కలయిక. కానీ వచ్చే సీజన్ కోసం ప్రతీ ఒక్కరు రెండు కార్యాలు చేయాలి - 1. మీ సేవాస్థానాన్ని శుభ భావన, శుభ కామనలతో సదా నిర్విఘ్నంగా తయారుచేయాలి. స్వయం నిర్విఘ్నంగా ఉండాలి, సర్వులను నిర్విఘ్నంగా చేయాలి. అంగీకారమేనా? చేతులెత్తండి. చేతులైతే మంచిగా ఎత్తుతారు. బాప్‌దాదా చేతులను చూసి సంతోషిస్తారు కానీ బాబాని సదా సంతోషపెట్టండి. ఆలోచించవద్దు, ఆలోచనకు అవకాశం ఇవ్వవద్దు. అయినప్పటికీ బాబా అయితే సదా సంతోషంగా ఉంటారు మరియు సదా పిల్లలు ప్రతీ ఒక్కరికీ 'అమరభవ' అని ఆశీర్వాదం ఇస్తూ ఉంటారు. కానీ రాబోయే సీజన్‌కి ఏమి చేస్తారు? బాప్‌దాదా సంకల్పం ఏమిటంటే పిల్లలు ప్రతీ ఒక్కరికీ తమ బలహీనతలు ఏమిటో తెలుసు, విశేష బలహీనతను, మీ బలహీనత మీకు తెలుసు కదా, ఆ బలహీనతలను సమాప్తి చేసుకుని రండి. వ్యర్థ సంకల్పాలు కావచ్చు, క్రోధం కావచ్చు, చిన్న చిన్న క్రోధం కూడా స్వయాన్ని మరియు స్థానాన్ని విసిగిస్తాయి. కనుక ఏ బలహీనత అయితే ఉందో దానిని సమాప్తి చేసుకుని రండి. ఇష్టమేనా? ఇష్టమైతే రెండు చేతులూ ఎత్తండి. ఓహో సోదరా ఓహో!! చేతులెత్తడంలో ఎలా అయితే ఎవరెడీగా ఉన్నారో అలాగే త్యాగం చేయడంలో కూడా ఎవరెడీగా ఉండాలి. మరి వచ్చే సీజన్ ఎటువంటి సభ ఉంటుంది? నిర్విఘ్న మరియు తండ్రి మనస్సుకి నచ్చిన వారి సభ ఉంటుంది. దాదీలు, ఇష్టమేనా? చేతులెత్తండి. ఇప్పుడు చూస్తాను. సెంటరు వారు రోజూ రాత్రి వారికి గుర్తు చేయండి, ప్రతిజ్ఞ ఏమి చేశారు? ప్రతిజ్ఞ అనుసారంగా నడుచుకుంటున్నారా? అని. శుభ భావనతో అడగండి, దెప్పిపొడిచినట్లుగా అడగకండి. శుభ భావనతో ఒకరికొకరు సహయోగులై, ఒకరినొకరు ముందుకి తీసుకువెళ్ళే శు భ భావనతో సూచన ఇవ్వండి.

మరి ఇప్పుడు ఈనాటి స్లోగన్ ఏమిటి? సంతోషంగా ఉంటాము, సంతోషపరుస్తాము. ఇష్టమే కదా! ఇష్టమేనా? ఫోటోగ్రాఫర్లు ఈ ఫోటో తీయండి. ఏ బలహీనత ఉన్నా ఈరోజు దాన్ని ఈ హాలులోనే వదిలేసి వెళ్ళండి. మీతో తీసుకువెళ్ళద్దు. చేయగలరా? ఇందులో చేతులెత్తండి. శు భాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. మంచిది.

డబల్ విదేశీయులు - బాప్‌దాదా డబల్ విదేశీయులు అని అనరు. డబల్ పురుషార్థీలు అని అంటారు. ఇష్టమే కదా! డబల్ విదేశీయులు లో లోపలే పరివర్తనా విధి బాగా చేయడాన్ని బాప్‌దాదా చూశారు. డబల్ విదేశీయులు ముందుకి వెళ్ళడాన్ని చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. పురుషార్థంలో ఉత్సాహ ఉల్లాసాలను పెంచుకుంటూ ఉంటారు. ఈ ప్రతిజ్ఞ చేసి వెళ్తున్నారు కదా! అంతే కదా! ప్రతిజ్ఞ చేస్తారు కదా! ఈసారి ఈ డబల్ పురుషార్థీలది మంచి రిజల్ట్, పరస్పరం కలుసుకున్నారు మరియు శ్రేష్ఠ సంకల్పం చేశారు కానీ ఈ సంకల్పాన్ని అక్కడకి వెళ్ళిన తర్వాత కూడా రోజూ గుర్తు తెచ్చుకోండి. రాత్రి సమయంలో పడుకునే ముందు, చేసిన సంకల్పం జరుగుతుందా అని పరిశీలించుకోండి. ఒకవేళ జరగకపోతే రాత్రి పడుకునే ముందు మరుసటి రోజు కోసం ఉత్సాహ ఉల్లాసాలు తెచ్చుకుని పడుకోండి. చేసిన సంకల్పం ప్రత్యక్షంగా ఉందా లేక

Created by Universal Document Converter

కొంచెం గుప్తం అయిపోయిందా అని ఉదయాన్నే లేచి చూసుకోండి. ఒకవేళ గుప్తం అయిపోతే మళ్ళీ ఉత్సాహాన్ని తెచ్చుకోవాలి. విదేశీయులలో చాలా మార్పు వచ్చింది. బాప్‌దాదా చూశారు మరియు బాప్‌దాదా మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఓహో పిల్లలూ ఓహో!! (ఓహో బాబా ఓహో!!) ఏ ఒక్క బిడ్డ కూడా తక్కువ కాదు అని బాప్‌దాదా భావన. ఒకరికన్నా మరొకరు ముందున్నారు. విదేశాల వారు కావచ్చు, దేశంవారు కావచ్చు. విదేశాలవారు మధువనంలో ఉన్నతికి సాధనాలేవైతే పెట్టుకున్నారో అవి చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. మధువనం నుండి లాభాన్ని కూడా పొందుతున్నారు. అది చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు ఎందుకంటే విదేశాలలో అయితే ఇంతమంది ఏకం అవ్వరు కానీ మధువనానికి వచ్చి విదేశీయులందరు మధువన లాభాన్ని పొందడంలో మంచిగా ఉన్నారు. ఇది చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. భారతదేశంవారైన మీరు కూడా విదేశీయుల పురుషార్థం చూసి సంతోషిస్తున్నారు కదా! చూడండి, మిమ్మల్ని చూసి అందరు సంతోషిస్తున్నారు. బావుంది. బాప్‌దాదా యొక్క విశేష శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు.

2000 మంది టీచర్లు వచ్చారు - టీచర్లు చేతులెత్తండి. టీచర్లు చాలామంది ఉన్నారు. టీచర్ అంటే తమ ఫీచర్‌లతో (ముఖకవళికలు) ఫ్యూచర్‌ని (భవిష్యత్తుని) చూపించేవారు. బాప్‌దాదా టీచర్లకు చాలా చాలా చాలా హృదయపూర్వకంగా ప్రేమను ఇస్తున్నారు. ఎందుకంటే టీచర్లు బాబా సమానమైన డ్యూటీలో ఉన్నారు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు, కానీ...కానీ అనేది ఉంది. కానీ ఇప్పుడు అది చెప్పటం లేదు. కానీ ప్రతీ ఒక్క టీచరు ఫీచర్స్ ద్వారా బాబాని ప్రత్యక్షం చేసేవారు. మంచిది. శ్రమిస్తున్నారు. అది కూడా బాప్‌దాదా చూస్తున్నారు కానీ సెంటరును నిర్విఘ్నంగా చేయాలి. ఇప్పుడింకా బాప్‌దాదా యొక్క ఈ కోరిక పూర్తి చేయలేదు. ఇప్పుడు ఈ సంవత్సరం దీనిని పూర్తి చేయండి. ప్రతి ఒక్కరి నుండి - మా జోన్ నిర్విఘ్నం అని ఉత్తరం రావాలి. వీలవుతుందా? వీలవుతుందా? ధైర్యము తక్కువ పెట్టుకుంటున్నారు. ఇప్పుడు ఈ సంవత్సరం అద్భుతం చేసి చూపించాలి. ధైర్యముంది కదా! ధైర్యముంటే అయిపోతుంది. బాప్‌దాదా మీ తోడుగా ఉన్నారు. అయినప్పటికీ బాప్‌దాదా మీ భాగ్యాన్ని చూసి సంతోషిస్తారు. ఇప్పుడింకా సంతోషపరచండి. అర్థమై ఉంటుంది. మంచిది. వచ్చే సీజన్‌కల్లా ఏమి చేస్తారు? దృఢ సంకల్ప మాలను ధరించండి. బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారో అది చెప్పాల్సిన అవసరం లేదు. బాప్‌దాదా కోరుకునేది, మీరు కోరుకునేది, దానిని ప్రత్యక్షంలోకి తీసుకురండి. సరేనా టీచర్లు. చేతులెత్తండి. చాలామంది టీచర్లు ఉన్నారు. ఓహో టీచర్లు ఓహో!! మంచిది. వచ్చే సీజన్‌కల్లా ఏమి చేయాలో చెప్పాను కదా, చేయాల్సిందే. అందరూ గట్టిగా చెప్పండి. చేయాల్సిందే. బాప్‌దాదా ఎంత సంతోషిస్తారు, ఓహో పిల్లలూ ఓహో!!

ఏ బలహీనతలైతే ఉన్నాయో వాటిని వదలాల్సిందే. వదలాల్సిందే, ఇది పక్కాయేనా? చేయాల్సిందే అని పక్కా సంకల్పం ఉన్నవారు చేతులెత్తండి. మంచిది. చేతులైతే చాలా బాగా ఎత్తారు. బాప్‌దాదా చేతుల్ని చూసి సంతోషిస్తారు. ఇప్పుడు చేయడంలో నెంబర్ తీసుకోవాలి. మరి ఈ సీజన్‌లో ఏ సంకల్పమైతే చేస్తున్నారో అది సంకల్పం కాదు, చేయాల్సిందే. ఏమైనా కానీ మారాల్సిందే. ఈ దృఢ సంకల్పం చేయండి. చివరకు సమయాన్ని సమీపంగా తీసుకురావాలి. మీ రాజ్యంలోకి వెళ్ళాలి కదా. చేతులెత్తండి, వెళ్ళాలా? మరి చూస్తాను, వెళ్ళటానికి తయారేనా

Created by Universal Document Converter

చేయవలసిందే. మంచిది.

అందరికీ చాలా చాలా చాలా బాప్‌దాదా ప్రియస్మృతులు. ఈరోజుల్లో అందరూ సైన్సు సాధనాలతో సమీపంగానే చూస్తున్నారు. మరి, చూసేవారందరికీ మరియు సమ్ముఖంలో వారికి అందరికీ బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు హృదయ హారమును బాప్‌దాదా వేస్తున్నారు. మంచిది. ఓం శాంతి.

దాదీలతో – బాప్‌దాదా అయితే తోడుగానే ఉన్నారు (తోడుగా ఉన్నారు, తోడుగా ఉంటారు, తోడుగా వస్తారు) పక్కా ప్రతిజ్ఞ. ఎప్పటి వరకు ఉంటారో అప్పటి వరకు మంచిగా ఉంటారు.

మోహినీ అక్కయ్య – చూడండి, వీరు మరజీవ అయ్యారు. మంచిది. (ఆశీర్వాదం ఉంది) ఆశీర్వాదాలు అందరికీ ఉన్నాయి. (గుల్జార్‌దాదీకి కూడా) అందుకే నడుస్తున్నారు కదా.

(నిర్వైర్ అన్నయ్య బాబాకు ధన్యవాదాలు తెలిపారు) పిల్లలకు ధన్యవాదాలు.

(ఢిల్లీ సేవాసమాచారాన్ని చూపించారు) మంచి ఫలితం ఇది.

గోలక్ అన్నయ్యతో – స్వయాన్ని సంతోషంగా ఉంచుకోండి. ఏ పరిస్థితి వచ్చినా కానీ, పరిస్థితిని బాబాకి ఇచ్చేయండి.

రుక్మిణీ దాదీతో – మంచిగా అయిపోతారు. అందరి ప్రేమ ఉంది కదా! అందరి ప్రేమ ఉంది. ప్రేమ అంతా మంచిగా చేసేస్తుంది. (రుణం తీర్చుకోవడానికి వచ్చాను అని నిన్న అంటున్నారు) రుణం ఏమీ లేదు, విషయాన్ని చిన్నది చేయండి, పెద్దగా చేయకండి, అంతా మంచిగా అయిపోతుంది. మంచిది. అందరికీ ప్రియస్మృతులు.

వి.ఐ.పిలతో – ఇప్పుడిక అతిథులు కాదు, ఇంటి వారు. చెప్పండి. ఇంటివారు కదా! చేతులెత్తండి. బాబా హృదయంలో ఉన్నారు. బాబాని మీ హృదయంలో కూర్చోబెట్టుకున్నారు. మనోభిరాముడు కదా! హృదయంలో కూర్చోబెట్టుకోండి. ఏమి జరిగినా కానీ మనోభిరాముడు సహాయం చేస్తారు. అందరూ వచ్చారు. అందరూ మనోభిరాముని స్థానానికి వచ్చారు. మనస్సులోని ఆశలన్నీ ఇక్కడకి రాగానే సమాప్తం చేసేయండి. పిల్లలను కలిసి, ఇచ్చి పుచ్చుకోవడాలు చేసి మనస్సులో ఉన్నదంతా సమాప్తం చేసేయండి. మనసులో సంతోషాలను నింపుకుని వెళ్ళండి. ఆనందమే ఆనందం. బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు. వచ్చేశారు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు. మీ ఇంటికి చేరుకున్నారు, దారి అయితే చూశారు కదా ఇప్పుడిక వస్తూ ఉండండి. సంబంధ సంప్రదింపు పెట్టుకుంటూ ఉండండి. మంచిది. వస్తూ ఉండండి. మంచిది. బాప్‌దాదా ప్రియస్మృతులు ఇస్తున్నారు.

దుబాయ్‌లో కొత్త భవనం తయారైంది, దాని ప్రారంభోత్సవం బాప్‌దాదా రిమోట్ కంట్రోల్‌తో చేశారు – (జ్యోతి అక్కయ్య, దుబాయ్) సేవాసహయోగులు మంచిగా ఉన్నారు. పెంచండి. సమీపంగా ఉన్నారు కదా. సమీపంగా ఉండటంలో ఉండే శక్తి మీకు లభిస్తుంది. ఆనందంగా ఉండండి. ఏ కార్యమైనా, బాబా మీ కార్యము మీరే చేయండి అనండి. బాప్‌దాదా సహాయకారిగా ఉన్నారు.

(జైపూర్‌లో కూడా క్రొత్త ఆడిటోరియం తయారైంది, దాని ప్రారంభోత్సవం కూడా బాప్‌దాదా రిమోట్ కంట్రోల్‌తో చేశారు) శుభాకాంక్షలు. మంచిది.

అందరు సంలగ్నతలో నిమగ్నమై ఉన్నారు. తోడుగా ఉన్నారు, తోడుగా ఉంటారు మరియు తోడుగా రాజ్యంలోకి వస్తారు. మంచిది.

Created by Universal Document Converter

**వర్తమాన వాయుమండలం అనుసారంగా మనసా**

## శక్తి ద్వారా శక్తినిచ్చే సేవ చేయండి, వృత్తి ద్వారా వృత్తులను పరివర్తన చేయండి ..... 24-10-13

ప్రతీ బిడ్డ యొక్క ప్రేమ బాబాకి లభిస్తూ ఉంది. ఆ ప్రేమకి బదులుగా బాప్‌దాదా కూడా ప్రతీ బిడ్డకి కోటానుకోట్ల రెట్లు ప్రేమనిస్తున్నారు. ప్రతీ బిడ్డ స్నేహంలో లీనమై ఉన్నారు. బాప్‌దాదా కూడా స్నేహి పిల్లలను చూసి మాటిమాటికీ మనస్సులో అనుకుంటారు – ఓహో పిల్లలూ! ఓహో!! పిల్లలు లేకపోతే బాబాకి వెలితిగా అనిపిస్తుంది మరియు పిల్లలకు కూడా బాబా లేకుండా వెలితిగా అనిపిస్తుంది.

ఈరోజు ప్రతీ బిడ్డ మస్తకంలో తండ్రి యొక్క స్నేహం నిండి ఉంది. బాబా హృదయం అంటుంది నా యొక్క ఒకొక్క బిడ్డ ఓహో ఓహో అని. ఈరోజు విశేషంగా డబల్ విదేశీ పిల్లలు మిలనం చేసుకునే రోజు. బాప్‌దాదా విదేశ సేవతో సంతుష్టంగా ఉన్నారు. భారతదేశం యొక్క సేవ కూడా తక్కువ కాదు కానీ ఈరోజులను బట్టి బాప్‌దాదా చూశారు, విదేశ సేవ కూడా బాగా విస్తారాన్ని పొందుతూ ఉంది. తప్పిపోయిన మంచి మంచి పిల్లలు తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకునేటందుకు వచ్చారు. సమయం తన దృశ్యాలను చూపిస్తుంది కానీ పిల్లలు తమ సేవలో ముందుకి వెళ్తున్నారు, దేశం వారైనా, విదేశం వారైనా. పిల్లల సేవతో బాప్‌దాదా సంతోషిస్తున్నారు మరియు ప్రతీ శ్రేష్ట కార్యం యొక్క ఫలితాన్ని చూసి ఓహో పిల్లలూ ఓహో అని మనస్సుతో అంటున్నారు. నలువైపుల సందేశం ఇవ్వటంలో, పరిచయం ఇవ్వటంలో డబల్ విదేశీయులు కూడా తక్కువైన వారు కాదు మరియు భారతదేశ పిల్లలు కూడా సేవలో తక్కువైన వారు కాదు. ఇద్దరి సేవలను చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. దాంతోపాటు మనస్సు యొక్క స్థితిలో నెంబరువారీ. ఇప్పుడు బాప్‌దాదా కోరుకునేది ఇదే – స్వ స్థితి మరియు సేవా స్థితి రెండింటిలో తీవ్రంగా ఉండాలి. బాప్‌దాదా ఇదే కోరుకుంటున్నారు - ప్రతీ బిడ్డ సదా అచంచలంగా, స్థిరంగా ముున్ముందుకి వెళ్తూ ఉండాలని. ప్రపంచం యొక్క వాయుమండలం అనుసారంగా ఇప్పుడు ఎక్కువగా పిల్లలు శక్తిశాలి తరంగాలతో వాయుమండలాన్ని పరివర్తన చేసే మనసా శక్తి ఈ సమయంలో అవసరం. మనసాశక్తిని మరింత శక్తివంతంగా చేసుకుని మనసా శక్తి ద్వారా ఈనాటి ప్రభావాన్ని పరివర్తన చేయటంలో మరింత ఎక్కువ ధ్యాస ఇవ్వటం అవసరం. ఈరోజులను బట్టి వినటం వినిపించటం అనే శక్తికి బదులు వృత్తి ద్వారా వృత్తులను పరివర్తన చేయటం అవసరం. బాప్‌దాదా చూశారు, వృత్తులను మార్చే శక్తిని మరింత ఎక్కువగా కార్యంలో ఉపయోగించండి.

ఈరోజు డబల్ విదేశీయులకు విశేషమైన రోజు. బాప్‌దాదా విశేషంగా డబల్ విదేశీయులను కోటానుకోట్ల రెట్లు శభాష్ అంటున్నారు. ఎందుకు? దేశీయులు కూడా తక్కువైన వారు కాదు కానీ విదేశ వాతావరణం అనుసారంగా సేవను బాగా వృద్ధి చేస్తున్నారు అందువలన ఈరోజు విశేషంగా వారి రోజు. బాప్‌దాదా విదేశాలన్నీ తిరిగి చూశారు, ఎక్కువమందికి సేవపై సంలగ్నత బావుంది. భారతదేశం కూడా తక్కువ కాదు, భారతదేశం వారు కూడా రకరకాల కార్యక్రమాలు, రకరకాల ఉత్సాహ ఉల్లాసాల సాధనాలను తయారుచేస్తున్నారు. బాప్‌దాదా రెండు వైపుల సేవలను చూసి సంతోషిస్తున్నారు కానీ ఇప్పటి వాతావరణాన్ని బట్టి మనసా శక్తి ద్వారా వాయుమండలాన్ని పరివర్తన చేయటం అవసరం. ఇక పిల్లల ఉల్లాసం చూసి బాప్‌దాదా సంతోషం.

మీరందరు కూడా భారతదేశమైనా, విదేశమైనా రెండు ప్రాంతాల ప్రతీ బిడ్డ మీ స్వ ఉన్నతి మరియు సేవా ఉన్నతిని చూసి సంతోషంగా ఉన్నారా? ఇప్పుడు మనసాశక్తి ద్వారా తరంగాలను మార్చాలి,

Created by Universal Document Converter

వాతావరణాన్ని మార్చాలి, ఇప్పుడిది అవసరం. ఇది వినటం మరియు వినిపించటం ద్వారా జరగదు, మీ మనస్సు యొక్క శుభ కామన మనుష్యుల యొక్క వృత్తిని, దృష్టిని, కృతిని పరివర్తన చేయగలదు. కనుక ఈరోజు బాప్‌దాదా దేశంలోని, విదేశంలోని ప్రతీ ఒక్క బిడ్డకి సేవావృద్ధి యొక్క శుభాకాంక్షలు ఇస్తున్నారు. మంచిది.

విదేశాల వారు పరస్పరం మంచిగా సంఘటితమై సేవల గురించి చర్చించుకుని మంచిగా ముందుకి వెళ్తున్నారు. మధువనంలో మంచి అవకాశం లభిస్తుంది, పరస్పరం కలుసుకోవటానికి, ఆత్మికంగా సంభాషించుకోవటానికి, సేవా ప్లాన్‌లు తయారుచేసుకోవటానికి. బాప్‌దాదా ఇవన్నీ చూస్తూ ఉంటారు పిల్లలు పరస్పరం ఎలా సంఘటనలు తయారుచేసుకుని ముందుకి వెళ్తున్నారో! బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు. భారతదేశం కూడా తక్కువ కాదు. బాప్‌దాదా రెండు స్థానాలను చూస్తూ ఉంటారు. సేవ యొక్క ఉత్సాహ ఉల్లాసాలు రెండు వైపుల బావున్నాయి. ఫలితం కూడా బావుంది. బాప్‌దాదా సంతోష మయ్యారు. ఇప్పుడు స్వరాజ్యాధికారిగా అయ్యే విధిని ప్రత్యక్షంగా అనుభవం చేసుకోవాలి, దీనిపై కూడా ధ్యాస పెట్టుకోవాలి. మనసా శక్తి ద్వారా పరివర్తన చేయటం ఈనాడు అవసరం. మనసా వృత్తులను పరివర్తన చేయటం. ఇప్పుడు నలువైపుల భ్రష్టాచారం, భ్రష్టాచార విషయాలు జరుగుతున్నాయి ఇప్పుడు ఈ వాతావరణాన్ని మనసా శక్తి ద్వారా పరివర్తన చేసి అందరి మనస్సుల్లో పరమాత్మ స్మృతి యొక్క ఉత్సాహ ఉల్లాసాలను ఉత్పన్నం చేయండి. మంచిది.

దీపావళి సందర్భంగా బాప్‌దాదా అందరికీ శుభాకాంక్షలు చెప్పారు – విశ్వంలోని నలువైపుల ఉన్న మధురాతి మధురమైన గారాభమైన పిల్లలకు ప్రియస్మృతులు మరియు గుడ్‌నైట్. దీపావళి రాబోతుంది, మీరయితే చైతన్య దీపాలు, రానున్న దీపావళికి కూడా జాగృతి జ్యోతులు దీపాలైన మీకు చాలా చాలా చాలా శుభాకాంక్షలు. నలువైపుల ఉన్న పిల్లలందరికీ, దేశ విదేశాలలోని ప్రతీ బిడ్డకి బాబా దీపావళి శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఓ.కే ., సదా ఓ.కే. మీకు చింత ఏమిటి! చింత వస్తే బాబాకి ఇచ్చేయండి. మీరు సదా ఓ.కే. గా ఉండండి. అందరికీ లక్ష్యం ఉంది కదా మేము దీపావళి దీపాలం సదా వెలుగుతూ ఉండాలి మరియు వెలుగుతూనే ఉంటాము మరియు మా రాజ్యంలోకి వెళ్ళి అక్కడ కూడా దీపావళి జరుపుకుంటాం. మీ రాజ్యం గుర్తు ఉంది కదా. వచ్చేసినట్లే ఇక. (ఇక్కడి దీపావళి అక్కడి దీపావళికి తేడా ఏమిటి?) అక్కడి అలంకరణయే అతీతం మరియు అతి ప్రియంగా ఉంటుంది. అలంకరణ మరియు ప్రేమ, మనస్పూర్వక ప్రేమ. ఇక్కడైతే విసుక్కుంటూ కూడా దీపాలు వెలిగిస్తారు కానీ అక్కడ అందరు చాలా సంతోషంతో దీపాలు వెలిగిస్తారు, మజా జరుపుకుంటారు, మజాల రాజ్యం అది. ఇక్కడైతే కష్టంతో కూడా వెలిగిస్తారు. (అక్కడ దీపావళి జరుపుకునేటందుకు మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము) చూస్తాము. జరుపుకోము, చూస్తాము. మీరు వెలిగిస్తారు, బాబా చూస్తారు. (బాప్‌దాదా అక్కడ కూడా తోడుగా ఉండి దీపావళి జరుపుకుంటే బావుంటుంది) అక్కడ పిల్లలది పాత్ర. మంచిది.

నలువైపుల ఉన్న మధురాతి మధుర గారాభ పిల్లలందరికీ ఈరోజు యొక్క ప్రియస్మృతులు మరియు దీపావళి యొక్క ప్రియస్మృతులు కూడా.

**ఏ విషయం వచ్చినా కానీ ఆ విషయాన్ని బాబాకి**
**ఇచ్చేసి మీరు నవ్వుతూ ఉండండి .....15-11-13**

Created by Universal Document Converter

సంతోషవంతులైన పిల్లలందరినీ చూసి బాప్‌దాదా చాలా చాలా సంతోషిస్తున్నారు. ఓహో నా

అదృష్టవంతులైన, సంతోషవంతులైన పిల్లలూ ఓహో. అందరి మనస్సులో బాప్‌దాదా నిండి ఉన్నారు. ప్రతీ బిడ్డ యొక్క ముఖం ద్వారా స్నేహమనే సువాసన వస్తుంది. సదా ప్రతీ బిడ్డ సంతోషంగా అమరంగా ఉండేవారు. బాప్‌దాదా ప్రతీ బిడ్డ యొక్క నవ్వుతూ ఉండే ముఖాన్ని చూసి సంతోషిస్తున్నారు. సదా ఇలాగే నవ్వుతూ, సంతోషంతో నాట్యం చేస్తూ ముందుకి వెళ్ళండి, తీసుకువెళ్ళండి. ప్రతీ బిడ్డ యొక్క మస్తకంలో బాప్‌దాదా మెరిసే నక్షత్రాన్ని చూస్తున్నారు. మంచిది.

ఈరోజు పిల్లలందరి స్మృతి ఆకర్షణ బాప్‌దాదాకి చేరుతూ ఉంది. సదా సంతోషంగా ఉన్నారు మరియు సదా సంతోషంగా ఉంటారు. ఏ విషయం వచ్చినా కానీ, ఆ విషయాన్ని బాబాకి ఇచ్చేయండి మీరు నవ్వుతూ
ఉండండి. మంచిది.

ఈరోజు శరీరం కారణంగా పిల్లలందరి ఆహ్వానం మేరకు బాప్‌దాదా అందరితో మిలనం జరుపుకుంటున్నారు. మంచిది. ఈరోజు శరీరం కారణంగా చిన్న కలయిక జరుగుతుంది. నలువైపుల ఉన్న పిల్లలందరు వింటున్నారు మరియు నయనాలతో మిలనం కూడా చేసుకుంటున్నారు. బాప్‌దాదా పిల్లల యొక్క కలయికను చూసి ఎంత సంతోషిస్తున్నారో ప్రతీ బిడ్డకు తెలుసు. మంచిది.

ఈరోజు విశేషంగా ఏ గ్రూపు వారు వచ్చారో చేతులెత్తండి. (కర్ణాటక జోన్ నుండి సేవాధారులతో కలిపి మొత్తం 15 వేల అక్కయ్యలు, అన్నయ్యలు వచ్చారు) ఎవరైతే వచ్చారో వారందరికీ శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. మంచిది.

నలువైపుల ఉన్న పిల్లలు చాత్రకులై వింటున్నారు చూస్తున్నారు వారందరికీ కూడా చాలా చాలా ప్రియస్మృతులు ఇస్తున్నారు. మీ అందరికీ అయితే సన్ముఖంగా ప్రియస్మృతులు లభిస్తున్నాయి. కానీ నలువైపుల ఉన్న పిల్లలు చాలా స్నేహ పూర్వకంగా ఆశగా కూర్చున్నారు. అలా ఆశ పెట్టుకున్న పిల్లలందరికీ ఎలాగైతే పిల్లలు చూస్తున్నారో అలాగే బాప్‌దాదా కూడా చూస్తున్నారు. అందరితో బాప్‌దాదా నయనాలతో మిలనం చేసుకుంటున్నారు. మంచిది.

నిమిత్త పాండవులైనా కానీ, శక్తులైనా కానీ అందరు సహయోగి మరియు స్నేహి అయ్యి తమ తమ పనులు చేస్తున్నారు మరియు చేస్తూనే ఉంటారు.

(మోహినీ అక్కయ్య, మున్ని అక్కయ్య 7 రోజులు దుబాయ్ వెళ్తున్నారు) తయారై ఉంది కనుక వెళ్ళాల్సిందే. (మీ సహాయం కావాలి కదా) సహాయమందించడానికి బందీ అయ్యి ఉన్నారు. (దాదీ జానకీ గారు విదేశీ అక్కయ్యల స్మృతినిచ్చారు) ఎవరైతే ప్రియస్మృతులు పంపారో వారందరికీ బాప్‌దాదా దృష్టినిస్తూ ప్రియస్మృతులు ఇస్తున్నారు.

**పాత సంవత్సరం యొక్క వీడ్కోలుతో పాటు స్వప్నమాత్రంగానైనా ఏదైతే బలహీనత ఉందో దానిని వదిలే మరియు ఉత్సాహ**

**ఉల్లాసాలతో గుణాలను ధారణ చేసే ధృడతా సంపన్న**

**సంకల్పాన్ని చేసి సదా ఓహో ఓహో గా ఉండాలి. రోజూ**

**అమృతవేళ ఆ సంకల్పాన్ని గుర్తు చేసుకుంటూ ఉంటే**

**బాప్‌దాదా నుండి అదనపు సహాయం లభిస్తుంది....31-12-13**

Created by Universal Document Converter

బాప్‌దాదా పిల్లలందరినీ చూసి సంతోషిస్తున్నారు. ఎక్కువమంది పిల్లలందరు సంతోషవంతమైన ముఖంతో కనిపిస్తున్నారు. ప్రతీ ఒక్కరి మనస్సులో బాప్‌దాదా నిండి ఉన్నారు. పిల్లలు ఎలాగైతే స్నేహమనే విమానంలో వచ్చారో అలాగే బాప్‌దాదా కూడా పిల్లల యొక్క స్నేహమూర్తిని చూసి సంతోషిస్తున్నారు. ఓహో స్నేహి పిల్లలూ ఓహో!! ప్రతీ బిడ్డ యొక్క మస్తకంలో సంతోషం యొక్క మెరుపు కనిపిస్తుంది. ప్రతీ ఒక్క సంతోషవంతమైన బిడ్డని చూసి బాబా కూడా మనస్సులో పాడుకుంటున్నారు – ఓహో పిల్లలూ ఓహో!! ప్రతీ ఒక్కరి మస్తకంలో మెరుస్తున్న బిందువైన ఆత్మ కనిపిస్తూ ఉంది. ప్రతీ ఒక్కరి మనస్సులో మనోభిరాముడు కనిపిస్తూ ఉన్నారు. బాప్‌దాదా కూడా ప్రతీ బిడ్డని చూసి సంతోషిస్తున్నారు మరియు మనస్సులో ఓహో పిల్లలూ ఓహో అనే పాట పాడుకుంటున్నారు. ప్రతీ ఒక్కరి మనస్సులో స్నేహం నిండి ఉంది.

ఈరోజు అందరు పాత సంవత్సరానికి వీడ్కోలు ఇచ్చేసి క్రొత్త సంవత్సరం కళ్ళల్లో నిండి ఉంది. బాప్‌దాదా అడుగుతున్నారు – అందరు ఈరోజు మీలో ఏదొక విశేషతను ధారణ చేశారా మరియు సాధారణతను వదిలేశారా? కొత్త సవత్సరంలో మీలో ఏదొక విశేషత, పురుషార్థ జీవితంలో అవసరమైనది, సంకల్పంలోకి, స్మృతిలోకి తీసుకువచ్చారా? పాతది వదిలేసి క్రొత్తది ధారణ చేశారా? ప్రతీ ఒక్కరు మీ సంస్కారంలో కొంచెం క్రొత్తదనం గురించి ఆలోచించారా? లేదా ధారణ చేశారా? వదలటం కూడా వస్తుంది, ధారణ చేయటం కూడా వస్తుంది కదా!

బాప్‌దాదాకి ప్రతీ ఒక్కరి ముఖంలో ఇప్పుడు ఈ సమయంలో స్నేహం యొక్క, మిలనం యొక్క మెరుపు కనిపిస్తుంది. మీరందరు కూడా ఈ రోజంతటిలో కొంచెం వదిలారు, కొంచెం ధారణ చేశారు కదా? బాప్‌దాదా ఎక్కువమంది పిల్లలను ఈ సమయంలో సంతోషవంతంగా ఉన్నట్లు చూస్తున్నారు మరియు ఏ పాట పాడుతున్నారు? ఓహో పిల్లలూ ఓహో!! ఈరోజు ప్రతీ బిడ్డ కొన్ని వదలాలి కూడా మరియు కొన్ని క్రొత్త గుణాలను ధారణ చేయాలి కూడా. ఏమి వదలాలి మరియు ఏమి తీసుకోవాలో ఆలోచించండి. బాప్‌దాదా పిల్లలందరి ముఖంలో సదా నిశ్చింతా చక్రవర్తి యొక్క మెరుపు చూడాలనుకుంటున్నారు. ధ్యాస ఉంది కానీ ఈ విశేష రోజున మనస్సులో కొన్ని వదలాలి కూడా మరియు కొన్ని ధారణ చేయాలి కూడా. చేయగలరా? చేయగలము కాదు, చేస్తాము అనేవారు చేతులెత్తండి. ఇప్పటి నుండే అందరి మస్తకంలో ఉల్లాసం యొక్క అలను చూస్తున్నారు. ఇప్పటి ఈ ఉల్లాసం సదా ఉండాలి, ఈ ధ్యాస విశేషంగా పెట్టుకోవాలి. మీ మనస్సులో ఏదొక ఉత్సాహ ఉల్లాసాలను తీసుకురండి. ఆ ఉల్లాసం సదా ఉందా లేక మారిపోతూ ఉందా అని పరిశీలించుకుంటూ ఉండాలి. బాప్‌దాదా కోరుకునేది ఇదే - ఎప్పుడూ కూడా ప్రతీ బిడ్డ యొక్క ముఖంలో ఉల్లాసం ఉండాలి, సదా ఏదొక గుణాన్ని ధారణ చేసే ఉల్లాసం ఉండాలి. గుణాలను ధారణ చేస్తే అవగుణాలు సమాప్తం అయిపోతాయి కదా! బాప్‌దాదా సంతోషిస్తున్నారు. పిల్లలందరిలో ఏదొక విశేష బలహీనత వద్దు అనుకుంటున్నా కానీ వచ్చేస్తుంది. ఆ సంకల్పాలను ఈరోజు నుండి మరియు ఇప్పటి నుండి ధృడ సంకల్పం చేసి వదలగలరా? వదలగలరా? వదలగలం అనేవారు చేతులెత్తండి. మంచిది, చేతులైతే ఎత్తుతున్నారు, ధైర్యం పెట్టుకున్నారు, బాబా సహాయం మీ వెంటే ఉంది. అందరు మనస్పూర్వకంగా వదలాలి అని అనుకుంటున్నారు కానీ సంకల్పంలో ఉండిపోతున్నాయి, దానిని ఈరోజు ధృడ సంకల్పంతో బాబాకి ఇవ్వగలరా? ఇవ్వగలరా? చేతులెత్తండి. ఇవ్వగలరు కానీ మరలా తిరిగి తీసుకోకూడదు. దీని కోసం బాప్‌దాదా విశేషంగా అమృతవేళ విశేష సహాయం ఇస్తారు ఎందుకంటే బాప్‌దాదాకి కనిపిస్తుంది, ప్రతీ బిడ్డ ఏదొక విషయాన్ని వదలాలి అనుకుంటున్నారు కానీ... కానీ అనే దానిలో చాలా విషయాలు ఉన్నాయి. కానీ ఎవరిలో ఏ

Created by Universal Document Converter

ఉన్నా కానీ, ఒకవేళ లేకపోతే శుభాకాంక్షలు. ఒకవేళ కొంచెమైనా స్వప్నమాత్రంగానైనా ఉంటే ఈరోజు ధృడ సంకల్పంతో బాబాకి ఇచ్చేయండి. ఇవ్వటం వస్తుంది కదా. సంకల్పం చేయండి, ఒకవేళ ఈరోజు ఈ ధృడ సంకల్పం చేస్తే మీ అందరికీ అదనపు సహాయం లభిస్తుంది. ఉదయం అమృతవేళ, అమృతవేళ అయిపోయిన తర్వాత మీ సంకల్పాన్ని పరిశీలించుకోండి. మనస్పూర్వకంగా ధృడ సంకల్పం చేస్తే బాప్‌దాదా యొక్క అదనపు సహాయం లభిస్తుంది. అవుతుందో లేదో చూస్తాను అని అనకండి. సత్యమైన మనస్సుతో సంకల్పం చేస్తే తప్పకుండా సహాయం లభిస్తుంది. క్రొత్త సంవత్సరం ప్రారంభమవుతూనే ప్రొద్దునే లేచి మనస్పూర్వకంగా, కేవలం చెప్పటం కాదు, మనస్సుతో పురుషార్థం చేస్తే సహాయం కూడా లభిస్తుంది. రేపు ఉదయం ధృడ సంకల్పం చేయండి, వదలాలి అని ధృడతా సంపన్న సంకల్పం చేయండి. ఎందుకంటే బాప్‌దాదా చూస్తున్నారు, సంకల్పం అయితే అందరు చేస్తున్నారు కానీ సంకల్పంతో పాటు రోజూ ఆ బలహీనతను బాబాకి ఇచ్చేసినట్లు ధృడ సంకల్పం చేయండి. ఉత్సాహ ఉల్లాసాలనే గుణాన్ని ధారణ చేసి ఇది చేయాల్సిందే అని ధృడ సంకల్పం చేసి, చేసి చూపించాల్సిందే, చేయాల్సిందే. దీంట్లో ఒకవేళ ఎవరి సహాయం అయినా కావాలంటే మహారథీల యొక్క సహాయం అయితే తీసుకోగలరు.

ఈరోజుని ధృడత యొక్క రోజుగా జరుపుకోండి. జరగవలసిందే, చేయవలసిందే. చేస్తాం అని కాదు, చేయాల్సిందే దీంట్లో బాప్‌దాదా మీకు సహాయకారిగా ఉంటారు. ఉల్లాసాన్ని ఢీలా చేసుకోకూడదు, రోజూ పునరావృత్తం చేసుకుంటూ ఉండాలి. బలహీనత బాబాకి ఇచ్చేయండి. ఇచ్చేసిన వస్తువుని తిరిగి తీసుకోరు. బాప్‌దాదా చూస్తున్నారు, ఎక్కువమంది పిల్లలు అనుకుంటున్నారు కానీ మీ బలహీనతను బాబాకి ఇచ్చేయండి, ఇచ్చేసిన వస్తువుని ఎప్పుడూ తిరిగి తీసుకోరు. బాప్‌దాదా సంతోషిస్తున్నారు ఎందుకంటే ఎక్కువమంది పిల్లలు చేయాలనుకుంటున్నారు కానీ అనుకోవటంతో పాటు ఏదైతే శక్తి కావాలో ఆ శక్తి గురించి ధ్యాస పెట్టటం లేదు. అయిపోతుందిలే.... ఇదే మధ్యలో విఘ్నం వేస్తుంది. సంకల్పంతో పాటు ధృడతను పెట్టుకోండి. ఈరోజుతో పాత సంవత్సరం వెళ్ళిపోతుంది, క్రొత్తది వస్తుంది కనుక ప్రతీ ఒక్కరు మీ మనస్సులో ఏదొక ధృడ సంకల్పం చేయండి. వదలాలి, మనస్సుతో ఆలోచించండి, రోజూ అమృతవేళ తర్వాత ఏదైతే సంకల్పం చేశానో అది ధృడంగా
ఉందా అని పరిశీలించుకోండి. ఎందుకంటే సోమరితనం వచ్చేస్తుంది. కనుక ఈరోజు ఏదొక శ్రేష్ఠ ధారణను మీ మనస్సులో చేసుకోండి మరియు రోజూ అమృతవేళ గుర్తు చేస్కోండి. ఇచ్చేసింది తిరిగి తీసుకోకూడదు ఎందుకంటే ఒక ముందు రాబోయే సమయంలో ఆ సమయాన్ని బట్టి మీ ప్రతి ఒక్కరి సంకల్పంలో ప్రతీ రోజూ ధృడత కావాలి. ఏదైతే సంకల్పం చేశానో అది ఎంత వరకు పూర్తి చేశాను అని ఫలితం చూస్కోండి. ఒక్క శాతమైనా తక్కువైతే ఎందుకంటే మొదట ఉల్లాసం ఎక్కువగా ఉంటుంది తర్వాత కొంచెం కొంచెం తక్కువ అయిపోతుంది అలా తక్కువ కానివ్వకూడదు. చేసే చూపించాలి, ఈ ధృడ సంకల్పం చేయాలి. మాస్టర్ సర్వశక్తివంతులు, సాధారణమైనవారు కాదు. రేపు ఏదొక ధృడ సంకల్పం ఎదురుగా తెచ్చుకోండి మరియు రోజూ అమృతవేళ గుర్తు చేస్కోండి, పరిశీలించుకోండి. బాప్‌దాదా సహాయం తీస్కోండి.

అయితే అందరు ఇప్పుడైతే సంతోషవంతంగా కనిపిస్తున్నారు. ఇప్పుడు అందరు సంతోషవంతమైన ముఖంతో ఉఉన్నారు, చేతులెత్తండి. ఇప్పుడు ఎలా ఉన్నారో అలాగే మీ స్థితిని గుర్తు చేసుకుంటూ ఉండండి.

Created by Universal Document Converter

ఇప్పుడు బాప్‌దాదాతో పాటు ఉన్నారు అలాగే మనస్సులో బాబాని ఎప్పుడూ తోడు పెట్టుకోండి. మనస్సు యొక్క మనోభిరాముడు. కనుక అందరు ఈరోజు స్వ ఉన్నతి అయ్యేలా ఏదొకటి పరిశీలించుకుని సంకల్పం చేయండి . రోజూ దానిని అమృతవేళ గుర్తు చేసుకోండి మంచిది.

అందరి మనసు సంతోషంగా ఉంది కదా! ఎలా అయితే ఇప్పుడు సంతోషంగా ఉన్నారో, ఇప్పుడు సంతోషంగానే ఉన్నారు కదా? సంతోషమేనా? చేతులెత్తండి. ఈ సమయాన్ని గుర్తు చేసుకోండి. ఎలాగైతే ఇప్పుడు సంతోషంగా ఉన్నారో ఈ సమయాన్ని గుర్తు చేసుకుంటూ ఉండండి. బాప్‌దాదా పిల్లలందరికీ ఫోటో తీయిస్తారు. ఆ ఫోటో సాధారణమైనది కాదు. సదా సంతోషం. సదా సంతోషంగా ఉండేవారు. పక్కాయేనా.. ఎంత పక్కా? సంతోషాన్ని అస్సలు పోగొట్టుకోకూడదు. సంతోషంగా ఉండాలి. సంతోషాన్ని పంచాలి. బ్రహ్మకుమార్, బ్రహ్మకుమారీలు కదా. మీ టైటిల్ ఏమిటి. బ్రహ్మకుమారుడ్ని లేదా బ్రహ్మకుమారిని అని గుర్తుంచుకోవాలి. సాధారణమైన వారు కాదు మీరు. బ్రహ్మబాబాను తెలుసుకున్నారు. చూడలేదు. కానీ తెలుసుకున్నారు కదా. నా బాబా అన్నారు. ఎంతెంతగా బాబాని నావారు అనుకుంటారో అంతంతగా నా బాబా నా బాబా అని స్మృతి సహజం అవుతుంది ఎందుకంటే నాది అనేది ఎప్పుడు మరిచిపోరు. కనుక బాబాని మీవారిగా చేసుకోండి. నాది అనేది మరచిపోరు. బాప్‌దాదా కోరుకునేది ఇదే. ఉదయం లేచి మీ ముఖాన్ని చూసుకోండి. మనస్సు యొక్క ముఖం శరీరం యొక్క ముఖం కాదు. మనస్సు యొక్క ముఖాన్ని చూసుకోండి. ఆ ముఖం బాబాకి ఇష్టమైనదిగా ఉందా అని చూసుకోండి. మంచిది.

పిల్లలందరినీ చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు. ఓహెూ పిల్లలు ఓహెూ.. అందరూ ఓహో. ఓహో కదా. అవునా ? ఓహో ఓహో యేనా? రెండు చేతులు ఎత్తండి. ఇలా సదా ఉంటారా? లేక ఇప్పుడేనా? సదా ఓహో.. ఓహో. బాబా సదా ఓహో.. ఓహో అనిపిస్తారు కదా. అందుకే మీరు స్మృతి చేస్తారు. తండ్రి ఓహో.. ఓహో అయితే పిల్లలు కూడా ఓహో ఓహో కదా. ఉదయం లేచి గుర్తు చేసుకోవాలి. నేను ఎటువంటి పిల్లవాడిని. ఓహో ఓహో పిల్లవాడినని. మంచిది. సదా ఓహో ఓహోగా ఉంటారు కదా. దీనిపై ధ్యాస పెట్టాలి. దీనికోసం చేతులెత్తండి. ఉదయ లేస్తూనే ఈ ఓహో ఓహో అనే మాటను గుర్తు చేసుకోవాలి. బాబా చూస్తే ఓహో ఓహో అనాలి. మంచిది.

ఇప్పుడు వచ్చిన పిల్లలందరికీ బాప్‌దాదా విశేష దృష్టిని ఇస్తున్నారు. ఏ విషయం కోసం. ఓహో ఓహోగా ఉండేటందుకు. ఉంటారా? ఉంటారా? చేయెత్తండి. ఉంటారు. ఓహో ఓహో అనే మాట మరచి పోకూడదు. ఈ సభలో చేయి ఎత్తారు ఇది కూడా మరిచిపోకూడదు. నేను ఎవరు ఓహో! ఓహో!! సహజమే కదా. ఉన్నదే ఓహో ఓహోగా. కనుక ఎలా ఉంటారు. సంతోషంగా. ఏ విషయం వచ్చినా గాని, వచ్చింది మరియు వెళ్ళిపోయింది అంతే. ఇంకా ఆ విషయాన్నే పట్టుకుని కూర్చుంటారు ఎందుకు? ఏ విషయము వచ్చినా ఉండిపోదు వెళ్ళిపోతుంది. మీరెందుకు ఆ విషయాన్ని పట్టుకుంటున్నారు? బాప్‌దాదా ఓహో ఓహో అయితే పిల్లలెలా ఉంటారు? ఓహో ఓహోగా కదా! కేవలం ఓహో ఓహో అనే మాటను గుర్తుంచుకోండి. ఒకవేళ ఎప్పుడైనా మూడ్ ఆఫ్ అయితే ఓహో ఓహో అనే మాట గుర్తుంచుకోండి. మంచిది

బాప్‌దాదా కలుసుకున్నారు కదా. బాబాకి కూడా పిల్లలు లేకుండా శాంతి ఉండదు. బాప్‌దాదా పరివారం అందరికీ అమృతవేళ దృష్టినిస్తారు. బాప్‌దాదాకి చుట్టుతిరిగి రావడానికి ఎంత సమయం కావాలి? ఎందుకంటే పిల్లలతో ప్రేమ ఉంది. కనుక రోజూ అమృతవేళ బాప్‌దాదా చుట్టూ తిరుగుతూ

Created by Universal Document Converter

ఉంటారు. అందరినీ చూస్తూ ఉంటారు. అప్పుడు మీరు ఎలా కనిపించాలి? ఓహో! ఓహో!! ఈ ఓహో! ఓహో!! అనే మాట మరచిపోకూడదు. ఓహో.. ఓహో.. మంచిది. ఏ పిల్లవాడు ఎక్కడ ఉన్నా కానీ బాప్‌దాదా అందరినీ ఓహో... ఓహో పిల్లవాడు అంటూ చుట్టూ తిరిగి చూస్తున్నారు. కనుక అమృతవేళ లేచి సదా గుర్తు చేసుకోవాలి నేను ఎవరు? ఓహో! ఓహో!! పిల్లవాడిని. ఏ విషయం ఉన్నా కాని దానిని ఓహో.. ఓహో అనేదానిలో కలిపేయాలి. విషయాన్ని పెట్టుకోకూడదు. బాబా మరియు మీరు అంతే. మంచిది. గుడ్‌నైట్.

బాప్‌దాదా ఈ రోజు గుడ్‌నైట్ చెప్పారు. మీలో మీరు గుడ్‌నైట్ చెప్పి నిద్రించండి. ఎవరు ఎక్కడ కూర్చున్నా ఎక్కడ నడుస్తున్నా పిల్లలందరినీ బాప్‌దాదా చూస్తున్నారు. చుట్టూ తిరగడం ఎంత? నలువైపులా ఉన్న పిల్లలందరికీ బాప్‌దాదా గుడ్‌నైట్ చెబుతున్నారు.

Created by Universal Document Converter